


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 12 ఆగస్టు 2024 | విజయవాడ




సంపుటి 17 | సంచిక 252
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, శ్రావణ మాసం శుద్ధ అష్టమి తె.4.56, విశాఖ పూర్తి, వర్జ్యం ఉ.11.43 నుంచి 1.25 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం మ.12.29 నుంచి 1.19 వరకు తిరిగి మ.3.00 నుంచి 3.50 వరకు



## హరితవిప్లవానికి
# మరో నాంది

- రైతన్నల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యం
- వాతావరణాల పరిస్థితిని తట్టుకునేలా బయోఫోర్టిఫైడ్ విత్తనాలు
- సేంద్రియ వ్యవసాయానికి పెరుగుతున్న డిమాండ్
- రైతులను జాగృకత చేయాల్సిన బాధ్యత కృషి విజ్ఞాన కేంద్రాలదే
- 109 రకాల పంటల వంగడాలను విడుదల చేసిన ప్రధాని

## దేశవ్యాప్తంగా వైద్య సేవల నిలిపివేత



6లో

- ప్రకటించిన ది ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్
- నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పోలీస్ విభాగంలో విపత్తుల నిర్వహణ బృందంలో వాలంటీర్‌గా గుర్తింపు

## భారత్‌ని అస్థిరపరిచే
# కుట్ర

- ఇదే హిండెన్‌బర్గ్ నివేదికలో భాగం
- కాంగ్రెస్‌కి హిండెన్‌బర్గ్‌తో సంబంధం
- బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ సంచలన ఆరోపణలు
- పార్లమెంట్ సమావేశాల ముందే రిపోర్టు ఎందుకు వస్తుందన్న సుధాన్షు త్రివేది

6లో

## కొట్టుకుపోయిన తుంగభద్ర
# డ్యామ్ గేటు

- ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా
- వెంటనే డిజైన్ టీమ్‌ను పంపాలని సీఎం ఆదేశం
- కర్నూల్ జిల్లాకు వరద ముప్పుకు అవకాశం
- సిఎం ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం
- జిల్లాలోని ఆర్డీఓలు, తహసిల్దార్లతో కలెక్టర్ టెలీకన్ఫరెన్స్
- తుంగభద్ర డ్యామ్‌ని పరిశీలించిన కర్నాటక మంత్రి శివకుమార్

*కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ లో 19వ గేటు చైన్ తెగిపోయి కొట్టుకుపోవడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ లను అడిగి అందుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. డ్యామ్ గేటు కొట్టుకుపోయి భారీగా నీరు వస్తుండటంతో.. ఉమ్మడి కర్నూల్ జిల్లాకు వరదముప్పు పొంచి ఉంది.*



2లో

## కేంద్ర మాజీ మంత్రి నట్వర్ సింగ్ కన్నుమూత



- హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన కాంగ్రెస్ నేత
- చాలా కాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడ్డారన్న కుటుంబ సభ్యులు
- ముగిసిన అంత్యక్రియలు

వివరాలు-6లో

### ఎయిర్ పోర్టు నిర్మాణం పనులు
## సంతృప్తికరంగా జరుగుతున్నాయి

- భోగాపురం ఎయిర్ పోర్టు పనులు 36.6 శాతం పూర్తి
- నెలరోజుల్లో 4.8 శాతం పనులు
- అనుకున్న సమయం కంటే ముందే పూర్తి చేసేందుకు అధికంగా అవకాశాలు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



7లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హోమ్ మంత్రి అనితకు
# తృటిలో తప్పిన ప్రమాదం



2లో

హోం మంత్రి వంగలపుడి అనితకు తృాఎటిలో పెను ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న ఎస్కార్ట్‌లో ఆమె ఉన్న కారుకు ప్రమాదం జరిగింది. ఆమె క్షేమంగా ఉన్నారు.ఎవరికీ ఏమీ కాలేదు. వాహనాలకు స్వల్ప నష్టం జరిగిందని అధికారులు చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే సెక్యూరిటీ అలెర్ట్ అయి.. అనితను సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లారు. ఆమెకు ఏమీ కాలేదని నిర్ధారించుకున్న తర్వాత ఊపిరి పీల్చుకున్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కైకవరం సమీపంలో ఈ ప్రాదం జరిగింది. ఆమె విజవాడ నుంచి పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం అలంపురం వెళ్తుండగా మార్గమద్యలో ఈ ప్రమాదం జరిగింది.

## కృష్ణా, గోదావరి సంగం వద్ద
# హారతులు పునఃప్రారంభం

- అంతరాలయంలో శ్రీదుర్గమ్మ తల్లి వీడియోగ్రఫీ చేసిన వారిపై కఠిన చర్యలు
- రూ.113 కోట్ల సి.జి.ఎఫ్.నిధులతో 160 దేవాలయాల ఆధునీకరణ పనులు
- ధూప దీప నైవేద్యాలకై ప్రస్తుతం ఇచ్చే రూ.5 వేలను రూ.10 వేలకు పెంపు
- రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ భూములపై కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారు
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



2లో

*గతంలో కృాఎష్ణా, గోదావరి పవిత్ర సంగం వద్ద జరిగే జల హారతులను పున: ప్రారంబించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దుర్గమ్మ తల్లి అంతరాలయంలో వీడియోగ్రఫీ చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రూ.113 కోట్ల సి.జి.ఎఫ్.నిధులతో 160 దేవాలయాల ఆధునీకరణ పనులను చేపడుతున్నామన్నారు. ధూప దీప నైవేద్యాలకై ప్రస్తుతం ఇచ్చే రూ.5 వేలను రూ.10 వేలకు పెంపు చేస్తున్నామన్నారు.*

## అంతే ఇంతే!




ఇలా ప్రచారం చేస్తే ట్రంప్‌కు ఓట్లు పడవేమో ?

## విశాఖ తీరంలో
# ఎవరి ధీమా వారిదే

- ఎగిసిపడుతున్న పొలిటికల్ కెరటాలు
- ఎమ్మెల్సీ ఎన్నికపై పాలక ప్రతిపక్షాల ఎత్తుగడలు
- నానాటికి పెరుగుతున్న పొలిటికల్ క్యూరియాసిటీ
- విశాఖపట్నం కేంద్రంగా జరుగుతున్న రసవత్తర రాజకీయ క్రీడ



2లో

*స్థానిక సంస్థల కోటలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సమయం దగ్గర పడేకొద్దీ.. అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలకు పదునుపెడుతుండటం తో పొలిటికల్ అట్మాస్ఫియర్ రోజుకోవిధంగా మారుతోంది.*

## ఏపీలో భారీ వర్షాలు



2లో

- నైరుతి రుతుపవనాలతో వర్షాలు
- దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి కొమోరిన్ ప్రాంతం వరకు కొనసాగుతున్న ద్రోణి ప్రభావం

రుతుపవనాలకు తోడు నిన్నటి ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి కొమోరిన్ ప్రాంతం వరకు కొనసాగుతున్నది. దీని ప్రభావంతో ఆదివారం నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## బంగ్లా అల్లర్ల వెనుక
# అగ్ర రాజ్యం

### తొలిసారి మాజీ ప్రధాని హసీనా ఆరోపణలు

- సెయింటు మార్టిన్ ద్వీపంపై పట్టుసాధించాలన్న లక్ష్యం
- అమెరికాది
- విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకొన్న అగ్రరాజ్యం
- దేశ సార్వభౌమత్వాన్ని ఆ దేశానికి అప్పగించలేను
- అతివాదుల మాయలో పడొద్దని ప్రజలకు హసీనా వినతి



6లో





## విశాఖ తీరంలో..ఎవరి ధీమా వారిదే..

విశాఖపట్నం.. స్థానిక సంస్థల కోటలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సమయం దగ్గర పడేకొద్దీ.. అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలకు పదునుపెడుతు ఒడటంతో పొలిటికల్ అట్మాస్పియర్ రోజుకో విధంగా మారుతోంది. ఎవరి వ్యూహం వారిదే.. ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా ఉంది వ్యవహారం. ఇప్పటికే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను అభ్యర్థిగా ప్రకటించిన వైసీపీ గెలువు వ్యూహాలు రచించడంలో బిజీగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ సిట్టింగ్ సీటు చేజారనివ్వొద్దని భావిస్తున్నారు జగన్. అందుకే, విశాఖ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో.. వరుస భేటీలు నిర్వహి స్తున్నారు. ప్రలోభా లకు లొంగొద్దనీ.. బెదిరింపులకు భయపడొద్దనీ నేతలకు ధైర్యం చెప్పారు. వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ సైతం.. ప్రచారంలో బిజీగా గడువుతున్నారు. అనకాపల్లి, నర్సీపట్నం , పాయకరావుపేట ప్రాంతాల్లో పర్యటించి పార్టీ కేడర్‌తో వరుస సమావేశాలు, సమీక్షలు నిర్వహించారు. ఆత్మీయసమ్మేళనాలు ఏర్పాటు చేసి.. కేడర్ నుంచి ఓట్లను అభ్యర్థించారు. స్థానిక సంస్థల కోటలో ఈ ఎన్నిక జరుగుతుంది. , మున్సిపాలిటీల్లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉండే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు అధికారులు. వైసీపీ రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు, ఎమ్మెల్సీలు రవి బాబు, వరుదు కళ్యాణి ఓటర్లుగా దరఖాస్తు చేసుకున్నారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు చెప్పేందుకు గడువు ముగిసింది. ఎల్లుండి ఓటర్ల తుది జాబితా ప్రకటించనున్నారు అధికారులు. కాగా.. రేపు వైసీపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ నామినేషన్ వేయనున్నారు. అయితే ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. త్వరలోనే కూటమి అభ్యర్థిని వెల్లడించనున్నట్లు తెలుస్తోంది.. సోమవారం నామినేషన్ వేస్తానని వైసీపీ అభ్యర్థి బొత్స ప్రకటించగా.. కూటమి తరవున బరిలో నిలిచే అభ్యర్థి ఎవరు? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. బలం లేనిచోట పోటీకి దూరంగా ఉండే అంశాన్ని కూడా కూటమి పరిశీలిస్తోందన్న ముచ్చటా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరి, కూటమి ఏ వ్యూహంతో ముందుకొస్తుందో చూడాలి.

# కృష్ణా, గోదావరి సంగం వద్ద
# హారతులు పున: ప్రారంభం

● అంతరాలయంలో శ్రీదుర్గమ్మ తల్లి వీడియోగ్రఫీ చేసిన వారిపై కఠిన చర్యలు ● రూ.113 కోట్ల సి.జి.ఎఫ్.నిధులతో 160 దేవాలయాల ఆధునీకరణ పనులు ● ధూప దీప నైవేద్యాలకై ప్రస్తుతం ఇచ్చే రూ.5 వేలను రూ.10 వేలకు పెంపు ● రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ భూములపై కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారు ● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



*అంతరాలయంలో శ్రీదుర్గమ్మ తల్లి వీడియోగ్రఫీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.*

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గతంలో కృాఎష్ణా, గోదావరి పవిత్ర సంగం వద్ద జరిగే జల హారతులను వున: ప్రారంబించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దుర్గమ్మ తల్లి అంతరాలయంలో వీడియోగ్రఫీ చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రూ.113 కోట్ల సి.జి.ఎఫ్.నిధులతో 160 దేవాలయాల ఆధునీకరణ పనులను చేపడుతున్నామన్నారు. ధూప దీప నైవేద్యాలకై ప్రస్తుతం ఇచ్చే రూ.5 వేలను రూ.10 వేలకు పెంపు చేస్తున్నామన్నారు. రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ భూములపై కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారని, రాష్ట్ర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేవాదాయ భూముల పరిరక్షణకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో వారికి కేటాయించిన ఛాంబరు ఆధునీకరణ అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణ మధ్య కుటుంబ సభ్యులతో ఆదివారం ఉదయం ఛాంబరులోకి ప్రవేశించారు. రాష్ట్ర సచివాలయం రెండో బ్లాక్ లో ఆధునీకరించబడిన తమ ఛాంబరులో ప్రవేసించడానికి వచ్చిన ఆయనకు ఆ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మద్య ఛాంబరులో పూజ అనంతరం తమ సీటులో ఆసీనులై తదుపరి రెండు ముఖ్యమైన ఫైళ్లపై మంత్రి తొలి సంతకం చేశారు. ఇందులో ఒకటి రూ.113 కోట్ల సి.జి.ఎఫ్. నిధులతో రాష్ట్రంలోని 160 దేవాలయాల ఆధునీకరణ పనులకు సంబందించినది కాగా, మరొకటి తూర్పుగోదావరి జిల్లా మండపేటలో నున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయాన్ని రూ 1.00 కోటి సి.జి.ఎఫ్. నిధులతో ఆధునీకరించే పనులకు సంబందించినది. ఈ 160 దేవాలయాల్లో 147 ప్రాధాన్యత దేవాలయాలు మైదాన ప్రాంతాల్లోవి కాగా మిగిలిన 13 దేవాలయాలు వెనుకబడిన మరియు గిరిజన ప్రాంతాలోనివిగా మంత్రి తెలిపారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృాఎత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగుల వేస్తున్నదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా, భక్తులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండే విధంగా, భగవంతుని ఆస్తులను పరిరక్షించే విధంగా ఎల్లప్పుడు సంసిద్దులుగా ఉండటమే తమ ప్రథమ బాధ్యత, కర్తవ్యం అన్నారు. గత ప్రభుత్వ పాలనలలో తిరుమల నుండి ఉత్తరాంధ్రలోని అరసవిల్లి వరకూ దేముని ఆస్తులను కూడా వదలని పరిస్థితులు అనేకం మీడియా ముఖంగా వెలువడిన పరిస్థితి అందరికీ తెలుసన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని చర్యలు చేపట్టాల్సిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కానీ తామ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎటు వంటి ఆరోపణవచ్చినా సరే వెంటనే నివేదికలు తెప్పించుకుని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటూ పాలనను ముందుకు తీసుకుపోవడం జరుగుచున్నదన్నారు.

ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాలో రెండు ఆలయాలకు సంబందించి విచారణ జరిపించి, వచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా తప్పు జరిగినట్లు నిర్ధారించుకుని, అందుకు బాధ్యులైన ఐదుగురు అధికారుల నుండి వివరణ తీసుకుని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. సమగ్ర విచారణలో ఎటు వంటి తప్పులు జరుగలేదని రూఢీ అయితే వారిపైనున్న సస్పెన్షన్ను ఎత్తి వేసి తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాదాయ శాఖలో తప్పుచేసిన చిన్న అధికారులనే కాదు పెద్ద అధికారులను కూడా ఏ మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. ఇందుకు తార్కాణం ఈ మద్య మీడియాలో ప్రతి నిత్యం వచ్చిన వార్తలను అనుసరించి దేవాదాయ శాఖలోని ఒక అధికారిణి సహాయంతో ప్రతి పక్షంలోని కొందరు ఎంప్పీలు, ప్రతి పక్షపార్టీ నాయకులు చేసి దురాగతాలపై విజిలెన్సు ఎంక్వరీ జరిపించడమే అన్నారు. విజిలెన్సు విచారణ సమయంలో ఆ అధికారిణిని సస్పెండ్ కూడా చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టబోయేముందు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న తదుపరి ఈ తిరుమల నుండే ప్రక్షాళన మొదలు పెడతాం అని చెప్పిన విధంగా దేవాదాయ శాఖ ప్రక్షాళనను కూడా తిరుమలే నుండే ప్రారంభించడం జరిగిందన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ తెలుసుకున్న అంశాలు మరియు ప్రజాగళం, యువగళం కార్యక్రమంలో వచ్చిన వినతులకు అనుగుణంగా దేవాదాయ శాఖ తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన కారణంగా భద్రాచలం తెలంగాణా రాష్ట్రంలోని వెళ్లిన నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణకై కడప జిల్లాలోని ఒంటిమిట్టను ఎంపికచేసి, తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ఆలయాలతో పాటే ఈ దేవాలయాన్ని కూడా అభివృాఎద్ధి పర్చడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రంలో ఇంకా ఉన్నటు వంటి పుణ్యక్షేత్రాలను అన్నింటినీ పరిశీలించి, వాటి పవిత్రతకు ఎటు వంటి భంగం కలుగకుండా వారి అభివృాఎద్ధి చర్యలను దేవాదాయ శాఖ చేపడుతున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అదీనంలో మొత్తం 27,105 దేవాలయాలు ఉన్నాయని, వీటిలో 6(ఎ) ఆలయాలు 236 ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా ఈ శాఖ పరిధిలో మొత్తం 4,65,000 ఎకరాల భూమి ఉందని, ఆ భూమి ఏ మాత్రం అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో మొత్తం 20,839 మంది సిబ్బంది ఉన్నారని, వారిలో మత పరంగా 11,142 మంది, పాలనా పరంగా 9,697 మంది పనిచేస్తున్నారన్నారు. మొత్తం 1,234 ట్రస్టు బోర్డులు ఉన్నాయని, వీటిలో పలు కారణాల వల్ల కొన్ని ఖాళీగా ఉన్నాయని, మరో 462 నూత బోర్డులను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

***కృాఎష్ణా, గోదావరి జలాల పవిత్ర సంగం వద్ద హారతులు వున: ప్రారంభం.***

గతంలో తమ ప్రభుత్వ హయాంలో పట్టిసీమ ప్రాజక్టును పూర్తిచేసి కృాఎష్ణా, గోదావరి జలాల పవిత్ర సంగం ఫెర్రీ ఘాట్ వద్ద హారతులు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించండ జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం హారతులు ఇచ్చే పవిత్ర కార్యక్రమాన్ని నిలిపివేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మళ్లీ ఆ హారతుల కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం వున:ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకై సోమవారం రాష్ట్ర సచివాలయంలో వురపాలక, పట్టణాభివృాఎద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తదితరులతో కూడిన మంత్రుల బృాఎందం సమావేశమై హారతులు ఇచ్చే కార్యక్రమంపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

ఈ నెల 7 వ తేదీన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ దుర్గమ్మతల్లి మూల విరాట్ ను ఒక వ్యక్తి వీడియోగ్రఫీ చేసినట్లు, సోషల్ మీడియాలో షేర్ చేసినట్లు ఒక మీడియా చానల్లో ప్రసారం చేయడం జరిగిందన్నారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా అంతరాలయంలోని మూల విరాట్ ను అర్చకులు తప్ప మరెవ్వరూ తాకకూడదు, అంతరాలయంలోని వెళ్ల కూడదు అన్నారు. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ తీవ్రంగా పరిగణిస్తూ విచారణ జరిపించి నివేదికతో పాటు సీసీ పుటేజీలను విజయవాడలోని పోలీస్ కమిషనర్ కు తగు చర్యకై అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు ఈ విషయంలో విచారణ చేస్తున్నారని, అందుకు బాధ్యుడై వ్యక్తిని కూడా గుర్తించడం జరిగిందన్నారు. మీడియాలో చెప్పినట్లుగా వీడియోగ్రఫీతీసిన వ్యక్తి మహిళ కాదని, పురుషుడే అని నిర్ధారించడం జరిగిందన్నారు. ఇటు వంటివి మరోసారి వునరావృాఎతం కాకుండా పోలీస్ నివేదిక అందగానే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 27,105 దేవాలయాలు ఉన్నాయని, ఆ దేవాలయాల అంతరాలయంల్లోని మూల విరాట్ ను పిక్చరైజ్ చేయవద్దని, ఎవరూ తాకవద్దని విజ్ఞప్తి చేస్తూ అందుకు విరుద్దంగా ప్రవర్తించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది మంత్రి హెచ్చరించారు.

***ధూప దీప నైవేద్యాలకై ప్రస్తుతం ఇచ్చే రూ. 5 వేలను రూ. 10 వేలకు పెంవు.***

దేవాదాయ శాఖ పరిధిలో 50 వేల లోవు ఆదాయం ఉన్న ఆలయాలకు గతంలో ప్రతి నెలా రూ.5 వేలు ఇస్తుంటే, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దాన్ని రూ.10 వేలకు పెంచుతూ ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపడం జరిగిందని, త్వరలోనే జి.ఓ. కూడా జారీచేయడం జరుగుతుందన్నారు. ఫలితంగా ప్రతి ఏడాది దాదావు రూ.32 కోట్లు అదనవు భారం దేవాదాయ శాఖ మీద పడుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు.

***రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ భూములపై కూడా ఫిర్యాదులు స్వీకరిస్తాం.***

రెవిన్యూ శాఖ పరంగా ప్రజలకు ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే లక్ష్యంతో రెవిన్యూ సదస్సులను ఆగస్టు 15 న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అన్ని రెవిన్యూ గ్రామాల్లో ఈ సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో డివిజనల్, మండల, గ్రామ స్థాయి అధికారులతో నిర్వహించే ఈ రెవిన్యూ సదస్సులను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి నుండి ఒక ప్రత్యేక అధికారిని కూడా ప్రతి జిల్లాకు పంపడం జరుగుచున్నదన్నారు. ఈ రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ శాఖకు సంబందించిన భూములపై కూడా నివేదికలు, ఫిర్యాదులు అందితే వాటిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి పరిరక్షణకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ రతన్ రాజు తదితర అధికారులతో పాటు పలువురు అనధికారులు, మంత్రి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉప రాష్ట్ర పతి పర్యటన



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈనెల 17వ తేదీన నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8:35 కు శంషాబాద్ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి 9:40 కు రేణిగుంట విమానాశ్రయం కు చేరుకుంటారని, అక్కడి నుండి 9:50 కు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 10:30 కు నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకుంటారన్నారు. అక్కడనుండి రోడ్డు మార్గం ద్వారా 10:50 కు వెంకటాచలంలోని అక్షర విద్యాలయంనకు చేరుకుని అక్షర విద్యాలయం, స్వర్ణ భారత్ ట్రస్ట్ లలో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2.55 కు తిరిగి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం వెళ్తారని వివరించారు.

## రాజమహేంద్రవరంలో ఎన్‌టిఆర్ పేరిట
# తెలుగు విశ్వవిద్యాలయం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రూ.50 కోట్లు మంజూరు చేయాలని నిర్ణయించటం అభినందనీయమని పద్మభూషణ్ అచార్య లక్ష్మి ప్రసాద్ పేర్కొన్నారు. విశ్వ హిందీ పరిషత్తు అధ్యక్షుని హోదాలో అమెరికా పర్యటనలో ఉన్న యార్లగడ్డ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో చంద్రబాబు నాయిడు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేస్తూ రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి, దానికి మూర్తిభవించిన తెలుగుదనంగా నిలిచే దివంగత నందమూరి తారక రామారావు పేరు పెట్టాలని విన్నవించారు. సమైఖ్య రాష్ట్రంలో ఎన్టిఆర్ మానసవుత్రికగా తెలుగు విశ్వవిద్యాలయం ఆవిర్భహించిందని, దానికి కులపతిగా కూడా ఆయనే వ్యవహరించారని గుర్తు చేసుకున్నారు. తెలుగు, అంబేద్కర్ యూనివర్సిటీలు రాష్ట్రంలో ఏర్పటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవటం శుభపరిణామమని అచార్య యార్లగడ్డ తెలిపారు. ఈ విశ్వవిద్యాలయాలను రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకో లేకపోవడం వల్ల ఇక్కడి విద్యార్ధులు చాలా నష్టపోయారని, చంద్రబాబు నాయిడు దానిని సరిదిద్దుతూ తీసుకున్న తాజా నిర్ణయం తెలుగు భాసాభిమానులకు ఆనందదాయకమన్నారు. నాటి గోదావరి వుష్కరాల చివరి రోజున రాజమండ్రిలో జరిగిన ఉత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజమండ్రి పేరును రాజమహేంద్రవరంగా మారుస్తామని, తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేస్తామని చెప్పారని గుర్తు చేసారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాయానికి 35 ఎకరాలు భూమి, తగిన భవనాలు కూడా అందుబాటులో ఉన్నాయని అచార్య యార్లగడ్డ వివరించారు.

## సాగరమాల కోసం ప్రయత్నం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సాగరమాల పేరుతో సముద్ర తీర ప్రాంతానికి సమీపంలో జాతీయ రహదారి నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి వినతిపత్రం అందజేస్తానని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. అలాగే కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి మచిలీపట్నం రేపల్లె – రైలు మార్గం కలిపేలా సహకరించాలని కోరుతామని అన్నారు. జగన్ ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ అంచనాలు పెంచి లబ్ధి పొందింది తప్పా నిర్మాణాలు ముందుకు సాగనీవ్వలేదని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు మచిలీపట్నంలో కేంద్ర పర్యావరణ, మత్స్యశాఖ అధికారుల బృాఎందం పర్యటించింది. ఈ సందర్భంగా వారితో మంత్రి హార్బర్ కు సంబంధించిన విషయాలను చర్చించారు. ప్రధానంగా సముద్ర తీర ప్రాంతంలో ఆక్వా, మత్స్య పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర బృాఎందానికి మంత్రి రవీంద్ర వివరించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో దాదావు 970 కిలో మీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం ఉందని వెల్లడించారు. ఇంకా పాత పద్ధతిలోనే కొంతమంది మత్స్యకారులు సముద్రంలో వేట సాగిస్తున్నారని అన్నారు. వేటలో సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమని చెప్పారు. మత్స్యకారులు, ఆక్వా రంగ అభివృాఎద్ధి కోసం మచిలీపట్నంలో ఆక్వా, మెరైన్ ఫిషింగ్ యూనివర్సిటీని స్థాపించాలని కేంద్ర బృాఎందాన్ని కోరామని అన్నారు. చాలా అరుదైన చేప జాతులు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన చేప జాతులను ఆవిష్కరించాలని చెప్పుకొచ్చారు. మడ అడవుల ప్రాధాన్యత తెలియక వాటిని నరికి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మడ అడవుల పెంపకానికి సహరించాలని కేంద్ర బృాఎందానికి మంత్రి కొల్లు రవీంద్ర విజ్ఞప్తి చేశారు. చిన్న షిఫ్‌లకు తోడుగా, మత్స్యకారులకు సౌకర్యంగా మదర్ షిప్‌ను ఏర్పాటు అంశాన్ని బృాఎందం దృాఎష్టికి తీసుకెళ్లామని వివరించారు. రేవు(సోమవారం) ఢిల్లీ వెళ్తున్నానని సమస్యలను కేంద్ర పెద్దల దృాఎష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

## అమరావతిలో అంబేద్కర్ విగ్రహం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : తన హ్యాంలో జగన్ మోహన్ రెడ్డి రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ.. రాజారెడ్డి రాజ్యాంగాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేశారని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కడమే కాకుండా దళితుల దమనకాండ కు జగనే ఆజ్యం పోశారని అన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి వారిని రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించి రాక్షసానందం అందడం ఒక్క జగన్ కే సాధ్యమన్నారు. అసలు అంబేద్కర్ పేరు ఉచ్చరించే అర్హత జగన్ మోహన్ రెడ్డికి లేదన్న ఆయన అతి త్వరలోనే అమరావతిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రజల డబ్బుతో జగన్ విలాసవంతమైన జీవితం గడిపాడన్నారు.

# హోమ్ మంత్రి అనితకు తృటిలో తప్పిన ప్రమాదం

ఉంగుటూరు ..హోం మంత్రి వంగలవుడి అనితకు తృాఎటిలో పెను ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న ఎస్కార్ట్‌లో ఆమె ఉన్న కారుకు ప్రమాదం జరిగింది. ఆమె క్షేమంగా ఉన్నారు.ఎవరికీ ఏమీ కాలేదు. వాహనాలకు స్వల్ప నష్టం జరిగిందని అధికారులు చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే సెక్యూరిటీ అలెర్ట్ అయి.. అనితను సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లారు. ఆమెకు ఏమీ కాలేదని నిర్ధారించుకున్న తర్వాత ఊపిరి పీల్చుకున్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కైకవరం సమీపంలో ఈ ప్రాదం జరిగింది. ఆమె విజవాడ నుంచి పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం అలంవురం వెళ్తుండగా మార్గమద్యలో ఈ ప్రమాదం జరిగింది.

**అసలేం జరిగిందంటే :** వంగలవూడి అనిత తన ఎస్కార్ట్ వాహనంలో విజయవాడ నుంచి పశ్చిమగోదావరి అలంవురంకు బయలుదెరారు. ప్రయాణం అంతా సాఫీగానే సాగుతోంది. ఇంతలో ఆమె ఎస్కార్ట్‌కు ఒక్కసారిగా బైక్ అడ్డువచ్చింది. దీంతో బైక్‌ను తప్పించబోయే క్రమంలో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశారు. దానిని గమనించి ఎస్కార్ట్ వాహనంలోని డ్రైవర్ కూడా ఒక్కసారిగా బ్రేక్ వేశారు. దీంతో రెండు కార్లు ఒకదానినొకటి ఢీకొట్టుకున్నాయి. కాగా ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాలేదు. ఎస్కార్ట్ వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. వెంటనే బయటకు దిగి అందరి పరిస్థితులు తెలుసుకున్న వెంటనే అనిత.. వేరే వాహనంలో పశ్చిమగోదావరికి వెళ్లారు.

**ప్రమాదానికి కారణం ఏంటి :** హోం మంత్రికి వంగలవుడి అనిత కాన్వాయ్‌కి జరిగిన ప్రమాదంపై పోలీసులు దృాఎష్టి పెట్టారు. ఈ ప్రమాదానికి కారణం ఏంటన్న విషయం తెలుసుకోవడానికి దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు. కాగా ఈ ప్రమాదానికి హోం మంత్రి వాహన డ్రైవర్ ఏమరపాటు కారణమా లేకుంటే బైక్‌పై వస్తున్న వ్యక్తి నిర్లక్ష్యం కారణమా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు చెప్పాయి. అయితే ఈ ప్రమాదంపై అనిత ఏమీ మాట్లాడలేదు. తన డ్రైవర్లకు మాత్రం ఎప్పుడైనా ప్రయాణాలు చేసే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, మన నిర్లక్ష్యం వేరే వాళ్లకు బాధ కలిగించే ప్రమాదం ఉంటుందని



సున్నిత వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం.

# కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్ గేటు

● ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా ● వెంటనే డిజైన్ టీమ్ ను పంపాలని సీఎం ఆదేశం ● కర్నూల్ జిల్లాకు వరద ముప్పుకు అవకాశం ● సిఎం ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం ● జిల్లాలలోని ఆర్డీఓలు, తహసిల్దార్లతో కలెక్టర్‌టెలీకన్ఫరెన్స్ ● తుంగభద్ర డ్యామ్‌ని పరిశీలించిన కర్నాటక మంత్రి శివకుమార్



అమరావతి : కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ లో 19వ గేటు చైన్ తెగిపోయి కొట్టుకుపోవడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ లను అడిగి అందుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. డ్యామ్ గేటు కొట్టుకుపోయి భారీగా నీరు వస్తుండటంతో.. ఉమ్మడి కర్నూల్ జిల్లాకు వరదముప్పు పొంచి ఉంది. ఈ క్రమంలో జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే ప్రాజెక్టు వద్దకు వెంటనే డిజైన్ టీమ్ ను పంపాలని సీఎం సూచించారు. డ్యామ్ అధికారులతో మాట్లాడాలని మంత్రి పయ్యావుల కేశవ్ ను ఆదేశించారు. ప్రస్తుతం తుంగభద్రలో 6 మీటర్ల ఎత్తు వరకూ నీరు ఉందని, అధికారులు స్టాప్ లాక్ అరేంజ్ చేయడం ద్వారా నీరు వృాఎథా కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంకు వివరించారు సాయిప్రసాద్. డ్యామ్ వద్ద తాత్కాలికంగా స్టాప్ లాక్ ఏర్పాటు చేసేందుకు ఇబ్బందులున్నట్లు మంత్రి పయ్యావుల సీఎంకు తెలిపారు. డ్యామ్ డిజైన్ పాతది కావడం, గేట్లు వర్టికల్ గా ఉండటం వల్ల స్టాప్ లాక్ గేట్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని, దీనిపై ప్రభుత్వం దృాఎష్టి సారించిందని తెలిపారాయన. ఇదిలా ఉండగా డ్యామ్ గేట్లన్నింటినీ ఎత్తి లక్షక్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కౌతాలం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డ్యామ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. అవసరమైనవారు హెల్ప్ లైన్ నంబర్లు 1070, 112 సంప్రదించాలని సూచించారు. తుంగభద్ర నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్, వులిచింతల ప్రాజెక్టుల అధికారులు అప్రమత్తమయ్యారు. సుంకేశుల, శ్రీశైలం రిజర్వాయర్ గేట్ల సామర్థ్యం, నిర్వహణపై అధికారులు చర్చించారు. తుంగభద్ర నుంచీ వరద నీరు వస్తుండటంతో.. సుంకేశుల డ్యామ్ గేట్లను ముందుగానే ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శ్రీశైలం నుంచి కూడా ఔట్ ఫ్లో ను పెంచే యోచనలో ఉన్నారు.

***భారీగా నీటి విడుదల :*** నీటి ప్రవాహం అధికం కావడం, టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల తుంగభద్ర డ్యామ్ 19 వ గేటు కొట్టుకుపోయింది. దానివల్ల 90 వేల క్యూసెక్కుల నుంచి లక్ష క్యూసెక్కుల నీళ్లు విడుదలయ్యాయి. ఈ మేరకు దిగువకు భారీగా నీళ్లు విడుదల కావడంతో మంత్రాలయం, కౌతాళం, సి. బెళగల్, కోసిగి, నందవరం, తహసీల్దార్లు జాగ్రత్తగా ఉండాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. ఎస్పీ, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, జలవనరుల శాఖ, డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులు, తహసీల్దార్లతో కలెక్టర్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ.. శనివారం రాత్ర తుంగభద్ర డ్యాం 19 వ గేటు కొట్టుకుపోయింది. దాంతో డ్యాం నుంచి నీళ్లు విడుదల కావడంతో మంత్రాలయం, కౌతాళం, కోసిగి, నందవరం తహసీల్దార్లను నేటి ఉదయమే అప్రమత్తం చేసినట్లు చెప్పారు. దండోరా వేయడం, మైక్ ద్వారా ప్రకటన చేయడం ద్వారా ప్రజలకు నీటి విడుదల విషయాన్ని ప్రజలకు చెప్పి, నది కాలువలోకి దిగనివ్వకుండా, చేపలు పట్టడానికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఉదయం మరో 90 వేల క్యూసెక్కుల నీటి విడుదలతో మంత్రాలయం, నందవరం, కౌతాళం, కోసిగి తహసీల్దార్లు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ వారిని అప్రమత్తం చేశారు. అలాగే సి.బెళగల్ తహసీల్దార్ కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రాత్రికి ఏపీ బార్డర్లోకి నీళ్లు వస్తాయని, సోమవారం ఉదయం మంత్రాలయం, సాయంత్రానికి సుంకేసుల చేరుతుందన్నారు. రాత్ర వదలిన 40 వేల క్యూసెక్కుల నీరు మేలిగనూరు క్రాస్ అయిందని, దాంతో వీఆర్వో, వీఆర్ఏలు, పంచాయతీ సెక్రెటరీ లను ఉంచి ప్రజలు నదిలోకి, కాలువల్లోకి దిగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్నిచోట్ల నీటి ప్రవాహం చూసి చేపలు పట్టడానికి వెళ్తారని, వారికి సైతం సూచనలు చేయాలన్నారు. ఎప్పటికప్పుడూ నీటి ప్రవాహ పరిస్థితిపై పర్యవేక్షణ చేయాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

ఎమ్మార్వోలు ఎస్డీఆర్ఎఫ్ టీంలను సిద్ధంగా ఉంచుకోవాలని, టీమ్స్ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్పీ జి.బింధు మాధవ్ ను ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆధోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మను అలర్ట్ చేశారు. లైసెన్స్ ఫిషర్ మెన్ ను లైఫ్ జాకెట్లు, పుట్టీలతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఫిషరీస్ అధికారిని ఆదేశించారు. ఆధోని సబ్ కలెక్టర్, మంత్రాలయం, కౌతాళం, నందవరం, కోసిగి తహశీల్దార్లతో కలెక్టర్ మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని, తగినంత సిబ్బందితో పర్యవేక్షణ చేస్తున్నామని సబ్ కలెక్టర్, తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు. ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

***కొనసాగుతున్న మరామత్తులు :*** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు తాగు, సాగు నీటి వరప్రదాయనిగా ఉన్న తుంగభద్ర జలాశయానికి కొట్టుకుపోయిన గేటుపై మరామత్తులు చేస్తున్నారు. జలాశయంపై భారం పడకుండా మరో 7 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. కొట్టుకుపోయిన గేటు సహా 8 గేట్ల నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృాఎథాగా పోతోంది. మరో వైవు నివుణుల బృాఎందం డ్యామ్ వద్దకు చేరుకుంది. ఐరన్ షీట్ల ద్వారా నీటి వృాఎథాను అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రాజెక్టులో 60 టీఎంసీలు ఖాళీ చేశాకే కొత్తగేటు ఏర్పాటు చేయడానికి వీలుపడుతుందని భావిస్తున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణకు ఏపీ వాటా 35శాతం ఉండగా.. డ్యామ్ నిర్వహణకు గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. తుంగభద్ర నుంచి సుంకేసుల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. దీంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేశారు. గేటు మరమ్మతులు చేసే వరకు సుంకేసులకు వరద ప్రవాహం కొనసాగనుంది. తుంగభద్ర జలాశయం గేటు కొట్టుకుపోయిన ప్రదేశాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని తుంగభద్ర బోర్డు అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఘటన జరిగిందా? లేక మానవ తప్పిదమా?అని కాలువ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు.

# చట్ట సభల్లో నేతల భాష మారాలి



● కుటుంబ సభ్యుల వ్యక్తిగత విషయాలపై చర్చలేంటి?
● వ్యక్తి దూషణలు, అసభ్యకర పదజాలం పెరిగి పోతోంది
● హుందాతనంగా మంచిగా మన భాషలో మాట్లాడాలి
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు షాకింగ్ కామెంట్స్

విజయవాడ: విజయవాడలోనే స్టూడెంట్ లీడర్గా తన రాజకీయ జీవితం ప్రారంభమైందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఈ మధ్య చట్ట సభల్లో కూడా అసభ్యకర పదజాలం లేదా వ్యక్తి దూషణలు, కుటుంబ సభ్యుల వ్యక్తిగత విషయాలపై అసభ్యకరంగా మాట్లాడుతున్నారని.. అది మారాలని హితవు పలికారు.

చట్ట సభల్లో హుందాతనంగా మంచిగా మన భాషలో మాట్లాడాలని సూచించారు. ప్రజాసమస్యలపైనే ఎక్కువగా మాట్లాడాలని వెంకయ్యనాయుడు వెల్లడించారు.

**మహానేత పుస్తకం..** ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైనది ఓటు అని.. దాని అందరూ సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. విజయవాడలో ఆదివారం నాడు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మహానేత పుస్తకాన్ని పలువురు ప్రజాప్రతినిధులకు వెంకయ్యనాయుడు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... ప్రజా జీవితంలో ఈ మధ్య కాలంలో గౌరవం కన్నా అవసరాల కోసం మర్యాదలు చేస్తున్నారని వెంకయ్యనాయుడు చమత్కరించారు.

# కృష్ణా, గోదావరి సంగం వద్ద హారతులు పున: ప్రారంభం

● అంతరాలయంలో శ్రీదుర్గమ్మ తల్లి వీడియోగ్రఫీ చేసిన వారిపై కఠిన చర్యలు ● రూ.113 కోట్ల సి.జి.ఎఫ్.నిధులతో 160 దేవాలయాల ఆధునీకరణ పనులు ● ధూప దీప నైవేద్యాలకై ప్రస్తుతం ఇచ్చే రూ.5 వేలను రూ.10 వేలకు పెంపు ● రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ భూములపై కూడా ఫిర్యాదులు స్వీకరణ ● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



అంతరాలయంలో శ్రీదుర్గమ్మ తల్లి వీడియోగ్రఫీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం..

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గతంలో కృష్ణా, గోదావరి పవిత్ర సంగం వద్ద జరిగే జల హారతులను పున: ప్రారంభించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దుర్గమ్మ తల్లి అంతరాలయంలో వీడియోగ్రఫీ చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రూ.113 కోట్ల సి.జి.ఎఫ్.నిధులతో 160 దేవాలయాల ఆధునీకరణ పనులను చేపడుతున్నామన్నారు. ధూప దీప నైవేద్యాలకై ప్రస్తుతం ఇచ్చే రూ.5 వేలను రూ.10 వేలకు పెంపు చేస్తున్నామన్నారు. రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ భూములపై కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారని, రాష్ట్ర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేవాదాయ భూముల పరిరక్షణకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో వారికి కేటాయించిన ఛాంబరు ఆధునీకరణ అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య కుటుంబ సభ్యులతో ఆదివారం ఉదయం ఛాంబరులోకి ప్రవేశించారు. రాష్ట్ర సచివాలయం రెండో బ్లాక్ లో ఆధునీకరించబడిన తమ ఛాంబరులో ప్రవేశించడానికి వచ్చిన ఆయనకు ఆ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు అందజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య ఛాంబరులో పూజ అనంతరం తమ సీటులో ఆసీనులై తదుపరి రెండు ముఖ్యమైన ఫైళ్లపై మంత్రి తొలి సంతకం చేశారు. ఇందులో ఒకటి రూ.113 కోట్ల సి.జి.ఎఫ్. నిధులతో రాష్ట్రంలోని 160 దేవాలయాల ఆధునీకరణ పనులకు సంబంధించినది కాగా, మరొకటి తూర్పుగోదావరి జిల్లా మండపేటలో నున్న శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయాన్ని రూ 1.00 కోటి సి.జి.ఎఫ్. నిధులతో ఆధునీకరించే పనులకు సంబంధించినది. ఈ 160 దేవాలయాల్లో 147 ప్రాధాన్యత దేవాలయాలు మైదాన ప్రాంతాల్లోవి కాగా మిగిలిన 13 దేవాలయాలు వెనుకబడిన మరియు గిరిజన ప్రాంతాలోనివిగా మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా, భక్తులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండే విధంగా, భగవంతుని ఆస్తులను పరిరక్షించే విధంగా ఎల్లప్పుడు సంసిద్దులుగా ఉండటమే తమ ప్రథమ బాధ్యత, కర్తవ్యం అన్నారు. గత ప్రభుత్వ పాలనలలో తిరుమల నుండి ఉత్తరాంధ్రలోని అరసవిల్లి వరకూ దేముని ఆస్తులను కూడా వదలని పరిస్థితులు అనేకం మీడియా ముఖంగా వెలువడిన పరిస్థితి అందరికీ తెలుసన్నారు.

ఈ విషయంలో ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని చర్యలు చేపట్టాల్సిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కానీ తామ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎటు వంటి ఆరోపణవచ్చినా సరే వెంటనే నివేదికలు తెప్పించుకుని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటూ పాలనను ముందుకు తీసుకుపోవడం జరుగుచున్నదన్నారు. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాలో రెండు ఆలయాలకు సంబంధించి విచారణ జరిపించి, వచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా తప్పు జరిగినట్లు నిర్థారించుకుని, అందుకు బాధ్యులైన ఐదుగురు అధికారుల నుండి వివరణ తీసుకుని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. సమగ్ర విచారణలో ఎటు వంటి తప్పులు జరుగలేదని రూఢీ అయితే వారిపైనున్న సస్పెన్షన్ను ఎత్తి వేసి తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాదాయ శాఖలో తప్పుచేసిన చిన్న అధికారులనే కాదు పెద్ద అధికారులను కూడా ఏ మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. ఇందుకు తార్కాణం ఈ మధ్య మీడియాలో ప్రతి నిత్యం వచ్చిన వార్తలను అనుసరించి దేవాదాయ శాఖలోని ఒక అధికారిణి సహాయంతో ప్రతి పక్షంలోని కొందరు ఎంపీలు, ప్రతి పక్షపార్టీ నాయకులు చేసి దురాగతాలపై విజిలెన్సు ఎంక్వరీ జరిపించడమే అన్నారు. విజిలెన్సు విచారణ సమయంలో ఆ అధికారిణిని సస్పెండ్ కూడా చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టబోయేముందు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న తదుపరి ఈ తిరుమల నుండే ప్రక్షాళన మొదలు పెడతాం అని చెప్పిన విధంగా దేవాదాయ శాఖ ప్రక్షాళనను కూడా తిరుమలే నుండే ప్రారంభించడం జరిగిందన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ తెలుసుకున్న అంశాలు మరియు ప్రజాగళం, యువగళం కార్యక్రమంలో వచ్చిన వినతులకు అనుగుణంగా దేవాదాయ శాఖ తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన కారణంగా భద్రాచలం తెలంగాణా రాష్ట్రంలోని వెళ్లిన నేపథ్యంలో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీరామనవమి ఉత్స వాల నిర్వహణకై కడప జిల్లాలోని ఒంటిమిట్టను ఎంపికచేసి, తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ఆలయాలతో పాటే ఈ దేవాలయాన్ని కూడా అభివృద్ధి పర్చడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రంలో ఇంకా ఉన్నటు వంటి పుణ్యక్షేత్రాలను అన్నింటినీ పరిశీలించి, వాటి పవిత్రతకు ఎటు వంటి భంగం కలుగకుండా వారి అభివృద్ధి చర్యలను దేవాదాయ శాఖ చేపడుతున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అదీనంలో మొత్తం 27,105 దేవాలయాలు ఉన్నాయని, వీటిలో 6(ఎ) ఆలయాలు 236 ఉన్నట్లు మంత్రి తెలిపారు.



అదే విధంగా ఈ శాఖ పరిధిలో మొత్తం 4,65,000 ఎకరాల భూమి ఉందని, ఆ భూమి ఏ మాత్రం అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో మొత్తం 20,839 మంది సిబ్బంది ఉన్నారని, వారిలో మత పరంగా 11,142 మంది, పాలనా పరంగా 9,697 మంది పనిచేస్తున్నారన్నారు. మొత్తం 1,234 ట్రస్టు బోర్డులు ఉన్నాయని, వీటిలో పలు కారణాల వల్ల కొన్ని ఖాళీగా ఉన్నాయని, మరో 462 నూత బోర్డులను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

**కృష్ణా, గోదావరి జలాల పవిత్ర సంగం వద్ద హారతులు పున: ప్రారంభం..** గతంలో తమ ప్రభుత్వ హయాంలో పట్టిసీమ ప్రాజక్టును పూర్తిచేసి కృష్ణా, గోదావరి జలాల పవిత్ర సంగం ఫెర్రీ ఘాట్ వద్ద హారతులు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించండ జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం హారతులు ఇచ్చే పవిత్ర కార్యక్రమాన్ని నిలిపివేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మళ్లీ ఆ హారతుల కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం పున:ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకై సోమవారం రాష్ట్ర సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తదితరులతో కూడిన మంత్రుల బృందం సమావేశమై హారతులు ఇచ్చే కార్యక్రమంపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

నెల 7 వ తేదీన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ దుర్గమ్మతల్లి మూల విరాట్ ను ఒక వ్యక్తి వీడియోగ్రఫీ చేసినట్లు, సోషల్ మీడియాలో షేర్ చేసినట్లు ఒక మీడియా చానల్లో ప్రసారం చేయడం జరిగిందన్నారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా అంతరాలయంలోని మూల విరాట్ ను అర్చకులు తప్ప మరెవ్వరూ తాకకూడదు, అంతరాలయంలోని వెళ్ల కూడదు అన్నారు. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ తీవ్రంగా పరిగణిస్తూ విచారణ జరిపించి నివేదికతో పాటు సీసీ పుటేజీలను విజయవాడలోని పోలీస్ కమిషనర్ కు తగు చర్యకై అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు ఈ విషయంలో విచారణ చేస్తున్నారని, అందుకు బాధ్యుడై వ్యక్తిని కూడా గుర్తించడం జరిగిందన్నారు. మీడియాలో చెప్పినట్లుగా వీడియోగ్రఫీతీసిన వ్యక్తి మహిళ కాదని, పురుషుడే అని నిర్ధారించడం జరిగిందన్నారు. ఇటు వంటివి మరోసారి పునరావృతం కాకుండా పోలీస్ నివేదిక అందగానే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 27,105 దేవాలయాలు ఉన్నాయని, ఆ దేవాలయాల అంతరాలయంల్లోని మూల విరాట్ ను పిక్చరైజ్ చేయవద్దని, ఎవరూ తాకవద్దని విజ్ఞప్తి చేస్తూ అందుకు విరుద్దంగా ప్రవర్తించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది మంత్రి హెచ్చరించారు.

**ధూప దీప నైవేద్యాలకై ప్రస్తుతం ఇచ్చే రూ.5 వేలను రూ.10 వేలకు పెంపు..** దేవాదాయ శాఖ పరిధిలో 50 వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాలకు గతంలో ప్రతి నెలా రూ.5 వేలు ఇస్తుంటే, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దాన్ని రూ.10 వేలకు పెంచుతూ ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపడం జరిగిందని, త్వరలోనే జి.ఓ. కూడా జారీచేయడం జరుగుతుందన్నారు. ఫలితంగా ప్రతి ఏడాది దాదాపు రూ.32 కోట్లు అదనపు భారం దేవాదాయ శాఖ మీద పడుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు.

**రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ భూములపై కూడా ఫిర్యాదులు స్వీకరిస్తాం..** రెవిన్యూ శాఖ పరంగా ప్రజలకు ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే లక్ష్యంతో రెవిన్యూ సదస్సులను ఆగస్టు 15 న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అన్ని రెవిన్యూ గ్రామాల్లో ఈ సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డివిజనల్, మండల, గ్రామ స్థాయి అధికారులతో నిర్వహించే ఈ రెవిన్యూ సదస్సులను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి నుండి ఒక ప్రత్యేక అధికారిని కూడా ప్రతి జిల్లాకు పంపడం జరుగుచున్నదన్నారు. ఈ రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ శాఖకు సంబంధించిన భూములపై కూడా నివేదికలు, ఫిర్యాదులు అందితే వాటిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి పరిరక్షణకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ ఆజాద్, డిప్యుటీ కమిషనర్ రతన్ రాజుపాటు పలువురు అనధికారులు, మంత్రి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

● రోడ్డు సేఫ్టీ అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి
● రాష్టరవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడ, క్యాంప్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ స్వచ్ఛంద సంస్థ వారి రోడ్డు భద్రతా పోస్టర్లను రవాణా శాఖ మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అనేవి అత్యంత విషాదమైన సంఘటనలని, దీని నివారించుటకు ప్రజలలో విస్తృత స్థాయిలో ప్రచారం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. రోడ్డు భద్రత పోస్టర్ల ద్వారా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి జాతీయ రహదారుల్లో లైన్ డిస్పిప్లిన్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్కే దుర్గ పద్మజ, సభ్యులు వెంకటేశ్వరరావు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా కేపిటల్‌గా ఏపీని మారుస్తాం

● మత్స్యకారుల ఆదాయం పెంచేలా మథర్ షిప్ వ్యవస్థకు శ్రీకారం
● బందరులో మెరైన్ యూనివర్శిటీ ఏర్పాటుకు కృషి చేస్తా
● ఫిషింగ్ హార్బర్‌లో వాతావరణ పరిస్థితుల్ని అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మచిలీపట్నాన్ని రాష్ట్రానికి ఆక్వా కేపిటల్గా మార్చి తీరుతానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు గిలకల దిండిలో ఫిషింగ్ హార్బర్లో వాతావరణ పరిస్థితులు, ఫిషింగ్ కోసం మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని గ్లోబల్ ఎన్విరాన్ మెంటల్కు చెందిన ఏడుగురు సభ్యుల బృందంతో పరిశీలించారు. మచిలీపట్నాన్ని ఆక్వాహబ్ గా మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మత్స్య ఉత్పత్తులకు మచిలీపట్నం పెట్టింది పేరు అన్నారు. అప్పట్లో నడకుదిటి నరసింహారావు మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన భవనంలోనే నేడు సమీక్ష ఏర్పాటు చేసుకున్నాం. వారి స్ఫూర్తికి నా మనస్ఫూర్తి ధన్యవాదాలు అన్నారు. మత్స్యకారుల ఆదాయం పెంపునకు ఉండే అవకాశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామన్నారు. తీర ప్రాంతానికి రక్షణగా నిలిచే మడ అడవుల్ని గత ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు దారుణంగా నాశనం చేశాడన్నారు. వారు చేసిన విధ్వంసం కారణంగా మత్స్యకారులు ఎక్కువగా నష్టపోతున్నారన్నారు. మత్స్య సంపద ఎదుగుదలకు మడ అడవులు ఎంతో కీలకమని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సంప్రదాయ వనరుల స్థానంలో పునరుత్పాదక ఇందన వినియోగానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఇప్పటికే చాలా దేశాల్లో సోలార్ పవర్డ్ బోట్స్ అందుబాటులోకి వచ్చాయని, మనం కూడా ఆ సాంకేతికతను వినియోగించుకోవడానికి ప్రయత్నించాలన్నారు. అదే సమయంలో రవాణా, ఎగుమతుల సమయంలో జరుగుతున్న ప్రమాదాల్లో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, అందులోనూ నూతన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీడ్కు వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక చర్యలు అవసరం అన్నారు. చిన్న చిన్న పడవల్లో వేటకు వెళ్లే వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు మథర్ షిప్ వ్యవస్థను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఒకసారి వేటకు వెళితే ఎన్ని రోజులున్నా.. వారికి అవసరమైన ఇంధనం, ఐస్ లాంటివన్నీ ఆ మథర్ షిప్ నుండి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

సీడ్ విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలని భావిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మత్స్యరంగంలో అగ్రస్థానంలో నిలిపే అవకాశం ఉన్నదన్నారు. కేంద్ర మంత్రుల్ని కలిసి రాష్ట్ర అభివృద్ధి, మచిలీపట్నం అభివృద్ధికి నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. విజయవాడ – మచిలీపట్నం హైవే నిర్మాణానికి గతంలో గడ్కరీ సహకరించారు. ఇప్పుడు సాగరమాల పథకంలో భాగంగా సముద్ర తీరానికి 500 మీటర్ల దూరంలో హైవే ఏర్పాటు, మచిలీపట్నం–రేపల్లె రైల్ మార్గం ఏర్పాటు, మచిలీపట్నంలో టూరిజం అభివృద్ధి, బ్యాక్ వాటర్స్ ద్వారా పర్యాటకాభివృద్ధికి కేంద్ర సహకారం కోరతామన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఫిషింగ్ హార్బర్ అంచనాలు పెంచడం తప్ప చేసిందేమీ లేదన్నారు. బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ల పరిశీలనకు త్వరలో రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు రాబోతున్నారని, వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్ర కొల్లు రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్య శాఖ కమిషర్ తమ్ముడోలా శంకర్, అదనపు డైరెక్టర్ డా.అంజలి, మత్య శాఖ జేడీ ఏ.చంద్రశేఖర్, జిల్లా అటవీ అధికారి కే.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె ఫైల్స్‌ను మించిన ఘోరాలు



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో రాష్ట్ర ప్రజలు మరో స్వాతంత్ర్యం వచ్చిందన్న సంతోషంలో ఉన్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

ప్యాలెస్ నుంచి పాలన ప్రజల ముందుకు చేరుతోందన్నారు. చేతులు మారిన భూముల మీద విచారణ సాగుతోందని, ఫ్రీహోల్డ్ రిజిస్ట్రేషన్ల బంద్తో పాటు ల్యాండ్ మాఫియాకు పెద్ద షాక్ తగిలిందని తెలిపారు. మదనపల్లె ఫైల్ను మించిన సర్వేపల్లి కోర్టు చోరీ ఫైల్స్ వంటి ఘోరాలున్నాయని చెప్పారు. ఇలాంటివన్నీ ఈ నెల 15వ తేదీ నుంచి మొదలయ్యే ప్రజల వద్దకు పాలన సదస్సులతో వెలుగులోకి రానున్నాయని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నిర్ణయాలతో పాప ప్రక్షాళన జరగబోతుందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# నాది సెల్ఫ్ ఆక్సిడెంట్

● మనస్తాపంతో స్వీయ ప్రమాదం చేసుకుని చనిపోవాలనుకున్నాను ● దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న దివ్వెల మాధురి
● మాధురిని పలాస ఆసుపత్రి నుంచి విశాఖ తరలింపు



టెక్కలి... ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న దివ్వెల మాధురికి రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. లక్ష్మీపురం టోల్ గేట్ వద్ద ఆగిఉన్న కారును మాధురి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మాధురికి గాయాలు కాగా.. పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మాధురిని విశాఖ ఆస్పత్రికి తరలించారు. కాగా.. పలాస ఆసుపత్రిలో చికిత్స తీసుకునేందుకు ఆమె నిరాకరించారు. చాలా సేపు బలవంతం చేసిన తర్వాత వైద్యులు చికిత్స అందించారు. ఈ సమయంలో మాధురి మీడియాతో మాట్లాడారు. అయితే తాను చనిపోవాలనే ఉద్దేశంతో మరో కారును ఢీకొట్టానని తెలిపింది. దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి చేస్తున్న ఆరోపణలు భరించలేక చనిపోవాలనుకున్నానని పేర్కొంది. సూసైడ్ చేసుకునేందుకు పలాస బయల్దేరానని చెప్పింది. తనది సెల్ఫ్ ఆక్సిడెంట్ అని అన్నారు. పిల్లలు తనను జరుగుతున్న పరిణామాలపై ప్రశ్నించటంతో బాధ అనిపించిందని.. తనపై ఆరోపణలు చేస్తే భరిస్తాను కానీ, పిల్లల గురించి మాట్లాడితే భరించలేనని చెబుతోంది. అందుకే మనస్తాపంతో స్వీయ ప్రమాదం చేసుకుని చనిపోవాలనుకున్నానని మాధురి తెలిపింది. మరోవైపు.. తనను పోలీసులు ఇబ్బంది పెట్టారని.. బ్లడ్ శాంపిల్స్ పేరుతో ఇబ్బందులు గురి చేశారంది. కాగా.. పలాస ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాధురి స్టేట్ మెంట్ ను పోలీసులు రికార్డు చేశారు. ఈ అంశంపై పలాస డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మాధురి కారు యాక్సిడెంట్ పై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇన్విస్టిగేషన్ జరుగుతుందని తెలిపారు. తాము తనను మేనప్లేట్ చేస్తున్నామని మాధురి చెప్పటం కరెక్ట్ కాదన్నారు. యాక్సిడెంట్ కేసుల్లో కామన్ గా బ్రీత్ అనలైజ్ టెస్ట్ చేస్తాం.. కేసు తీవ్రత దృష్ట్యా తమ నిబంధనలకు అనుగుణంగా తాము నడుచుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు.

# మ్యారేజ్ సర్టిఫికేట్ ఉంటే చాలు

● జంటలకు వెంటనే రేషన్ కార్డు ● జగన్ బొమ్మ, ఆ పార్టీ రంగుల కార్డుల తొలగింపు ● వాటి స్థానంలో కొత్తవి ఇవ్వాలని డిసైడ్
● ఏపీ సర్కారు సరికొత్త నిర్ణయం




అమరావతి ... ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ సంక్షేమ పథకాల అమలుకు వేగంగా అడుగులు వేస్తోంది. దాంతో.. రేషన్కార్డుల జారీపై ఫోకస్ పెట్టింది. దానిలో భాగంగా.. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను త్వరలో ప్రారంభించబోతున్న ఏపీ ప్రభుత్వం.. మ్యారేజ్ సర్టిఫికేట్ ఆధారంగా రేషన్కార్డులు జారీ చేసేందుకు ప్రయత్నిస్తోంది. అలాగే.. 2019–24 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వం రేషన్ కార్డులపై జగన్ బొమ్మ ముద్రించడంతోపాటు.. ఆ పార్టీ రంగులతో కార్డులు ఇవ్వగా.. ఇప్పుడు వాటిని కూడా మార్చి కొత్తవి ఇవ్వాలని డిసైడ్ అయింది. దీనికి సంబంధించి పలు రకాల డిజైన్లను పరిశీలిస్తున్నారు ప్రభుత్వ పెద్దలు. ఇక.. ఏపీలో ప్రస్తుతం 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉండగా.. వాటిలో 89 లక్షల రేషన్ కార్డులకు ఆహారభద్రత చట్టం కింద కేంద్రం నిత్యావసరాలు అందిస్తోంది. మిగిలిన కార్డులకు రేషన్ ఖర్చు ఏపీ సర్కారే భరిస్తోంది. వీటిని కూడా కేంద్ర ఆహార భద్రతా చట్టం పరిధిలోకి తీసుకోవాలని ఏపీ డిమాండ్ చేస్తున్నప్పటికీ రూల్సు తెరపైకి తెస్తోంది కేంద్రం. మరోవైపు.. దరఖాస్తు చేసుకుంటే ఐదు రోజుల్లోనే అర్హులందరికీ రేషన్కార్డులు ఇస్తామని 2020లో అప్పటి వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. కానీ.. కార్డుల సంఖ్య పెరిగితే ఏపీ ప్రభుత్వంపై భారం పడుతుందనే ఉద్దేశంతో గత ఐదేళ్లలో కొత్త రేషన్కార్డులకు జగన్ ప్రభుత్వం కోతపెట్టిందని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. గత ఐదేళ్లలో ఇచ్చిన లక్షా పదివేల కొత్త కార్డులే అందుకు నిదర్శనం అంటున్నారు. నిజానికి.. పెళ్లైనవారికి కొత్తగా కార్డులు ఇవ్వాలంటే.. అప్పటికే ఉన్న కుటుంబ రేషన్కార్డుల నుంచి వారి పేర్లు తొలగించాల్సి ఉంటుంది. కానీ.. దానికి అనుమతి ఇవ్వకపోవడంతో కొత్తగా పెళ్లైనవారికి కార్డులు అందలేదు. దాంతో.. ఈ సమస్యను పరిష్కరించేందుకు మ్యారేజ్ సర్టిఫికేట్ ఆధారంగా కొత్త జంటలకు రేషన్ కార్డు జారీ చేయాలని ఎన్డీయే ప్రభుత్వం ఫిక్స్ అయింది.

## రైల్వే కోడూరు జనసేనలో
# ఆ నలుగురు చిచ్చు

● అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పలువురు నాయకులు
● పట్టించుకోలేదంటూ ఆవేదన ● ప్రత్యేక సమావేశం ఏర్పాటు ● జనసేన అధినేత దృష్టికి తీసుకు వెళ్తాం అంటున్న కేడర్
● నలుగురు తోనే గెలిచారా అంటూ ఆగ్రహం

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్; కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా కాలేదు. అప్పుడే అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అసంతృప్తి బయటపడుతుంది. ఈ అసంతృప్తి కూటమి పార్టీల మధ్య కాదండోయ్, మరి ఏ పార్టీ అనుకుంటున్నారా ఈసారి ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని నియోజకవర్గాల్లో గెలిచి రికార్డ్ విజయాన్ని సాధించిన జనసేన పార్టీలో. కూటమిలో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి పోటీ చేయడం వైకాపా అభ్యర్థి పై రికార్డు విజయం సాధించడం అందరికీ తెలిసిన విషయమే. అయితే ప్రస్తుతం ఆ విజయం లో టిడిపి, జనసేన, బిజెపి నాయకుల పాత్ర ఎంతో ఉంది. పొత్తు ధర్మం పాటించి టిడిపి నాయకులు తమ బలాన్ని అంతా కూడగట్టుకుని జనసేన పార్టీని గెలిపించారు. అలాగే జనసేనకు టికెట్ లభించడంతో ప్రతి ఒక్క జన సైనికుడు కష్టపడి పనిచేసి విజయానికి కృషి చేశారు. కానీ జనసేన అభ్యర్థి గెలిచిన నియోజకవర్గం లో తమకు న్యాయం జరగడంలేదని, తమ పట్ల వివక్ష చూపుతూ, తమకు ఎటువంటి విలువ లేకుండా తమకు ఏ పని జరగకుండా చూస్తున్నారని జనసేన ఆవిర్భావం నుంచి ఉన్న కొందరు నాయకులు కార్యకర్తలు ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తమ అసంతృప్తిని వెళ్లగక్కడం, ఆ నలుగురే పని చేస్తే జనసేన విజయం సాధించిందా అంటూ ప్రశ్నించడం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నాయకులను కార్యకర్తలను అడ్డుకుంటున్న ఆ నలుగురు ఎవరో అని నియోజకవర్గంలో భారీగా చర్చ జరుగుతుంది. మరి రెండు నెలల్లోనే జనసేనలో జరుగుతున్న ఆ నలుగురు చిచ్చు పై అధిష్టానం జోక్యం చేసుకొని చిచ్చు ఆర్పి వేస్తుందో లేక చలికాచుకుంటుందో అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**జనసేన విజయం వెనక మా అందరి కృషి...**
జనసేన పార్టీ అభ్యర్థి విజయం వెనక మా అందరి కృషి ఉందని జనసేన సీనియర్ నాయకులు సాదు శివరామయ్య, ముద్దపోలు సభాపతి, ముత్యాల కిషోర్, ముద్దపోలు రామసుబ్బయ్యలు తెలిపారు. ఆదివారం రైల్వేకోడూరు సిద్దేశ్వర కళ్యాణ మండపంలో జనసేన సామాన్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా జనసేనా పార్టీలో ఉంటూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ఎన్నో కష్టాలు, నష్టాలు, కేసులు, బెదిరింపులు తదితర వాటిని ఎదుర్కొంటూ వచ్చామని తెలిపారు. గత ఎన్నికలలో రైల్వేకోడూరు లో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించడంలో కీలకంగా వ్యవహరించామనీ, పార్టీలో కొందరు 5 మండలాలలో సామాన్య జనసేన కార్యకర్తలను పార్టీలో కొందరు నాయకులు విస్మరిస్తున్నారని ఆరోపించారు. చాలామంది సీనియర్లను పక్కన పెట్టారని విమర్శించారు. రైల్వే కోడూరు లో జరుగుతున్న రాజకీయ తథంగాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోవడం తథ్యమనీ ,పార్టీ కోసం జెండాలు మోసి అహర్నిశలు కృషి చేసిన వారిని పట్టించుకోవడంలేదని, పార్టీలో ఉన్న ఆ నలుగురు తోనే జనసేన అభ్యర్థి విజయం సాధించాడా అని ప్రశ్నించారు. జనసేన పార్టీలో ఎన్ని అవమానాలైనా ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరంగా పనిచేస్తామనీ ,అభ్యర్థి విజయం కోసం ఎన్నికల సమయంలో వ్యాపారాలను పక్కనపెట్టి ప్రచారం చేశామని, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకుపోయి అభ్యర్థి విజయం కోసం పాటుపడ్డామని గుర్తు చేశారు. జనసేన పార్టీలో ఆ నలుగురిని ప్రామాణికంగా తీసుకొని రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. పార్టీ నిర్మాణానికి కార్యకర్తలే కీలకంగా ఉంటారని, నాయకులు వస్తుంటారు పోతుంటారని, సామాన్య కార్యకర్తలపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆ నలుగురు నాయకులు తప్పుడు సంకేతాలు పార్టీకి పంపిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు.






**రైల్వే కోడూరు ఎమ్మెల్యే కిం కర్తవ్యం:** గడిచిన ఎన్నికల్లో రైల్వే కోడూరు ఎమ్మెల్యేగా మొదటిసారి విజయం సాధించిన అరవ శ్రీధర్ ప్రస్తుతం జనసేన పార్టీలో నెలకొన్న అసంతృప్తిని ఏ విధంగా హ్యాండిల్ చేస్తారో అని పలువురు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన అరవ శ్రీధర్ రాజకీయాలకు కొత్త. అయితే ప్రస్తుతం జనసేనలో తమను పట్టించుకోవడంలేదని, కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టారని, అవసరం తీరాక అవతల పారేయడం ఏమిటని కొందరు నాయకులు కార్యకర్తలు ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆవేదన వెళ్ళగక్కడం తో జనసేన ఎమ్మెల్యే గా ఉన్న అరవ శ్రీధర్ ఈ విషయాన్ని ఎలా సర్దుబాటు చేస్తారో వేచి చూడాలి. ఎన్నికలు జరిగి కేవలం రెండు నెలల కాలం ముగియకుండానే జనసేనలో అసంతృప్తి చెలరేగడం పట్ల పలువురు జనసైనికులు తీవ్రంగా మదన పడుతున్నారు. మరి జనసేన అధిష్టానం ఈ అసంతృప్తిని చల్లార్చి, పనిచేసిన ప్రతి నాయకునికి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మొత్తానికి రైల్వే కోడూరు కూటమిలో టిడిపి బిజెపి పార్టీలకు ఎటువంటి ఇబ్బంది లేకపోయినా జనసేన ఎమ్మెల్యే ఉండడంతో తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని మాటలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి చూడాలి జనసైకనికులకు, జనసేన అధినేత ఎలా మార్గదర్శకం చూపుతారో. ఇంతకీ ఆ నలుగురుఎవరో కానీ జనసేనలో మాత్రం ఆ నలుగురు చిచ్చు రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎక్కువ అయ్యేలా కనిపిస్తుంది.

# అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయం

● 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభం
● విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం : రాష్ట్రంలో ఆగస్టు 15 అన్నా క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణ బాధ్యత చేపట్టనున్న అక్షయ పాత్ర సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల చైర్మన్ ఎస్జీ చంద్రదాస్ను హైదరాబాదులోని హరికృష్ణ గోల్డెన్ టెంపుల్లో గల ఆశ్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కలిశారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. ఇదే సందర్భంలో ఎస్జీ చంద్రదాస్ నుంచి అప్పలనాయుడు ఆశీర్వాదం తీసుకున్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అక్షయ పాత్ర సంస్థకు అప్పజెప్పడం అభినందనీయమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. 2014 నుంచి 2019 వరకు అప్పటి నారా చంద్రబాబు నాయుడు సూచనలపై రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. మంచి పేరు తెచ్చుకున్న అక్షయపాత్ర సంస్థ, ఈసారి కూడా పేదవారికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించాలని కోరారు. మంచి పేరు తెచ్చుకోవాలని అక్షయపాత్ర సంస్థ ఎంపీ అభ్యర్థించారు. యావత్ దేశంలోనే మంచి పేరు ఉన్న పేదవారికి అన్నం పెట్టే బృహత్తర కార్యక్రమం అన్నా క్యాంటీన్ల నిర్వహణను చంద్రబాబు నాయుడుఆలోచనలకు తగ్గట్టుగా ఊహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4
సోమవారం 12 ఆగస్టు 2024
editpage@suryaa.com

# అడుగడుగునా దేశభక్తి!



గాంధీ నెహ్రూలే కాదోయ్!
అడుగడుగునా బిగిసిన పిడికెళ్ళలోంచి
మన తూరుపు తెల్లారింది!
తలరాతలు తలక్రిందులైన తరతరాల
ఘోష
పరదాస్య పరిచ్ఛేదనకు జన ఉప్పెనై
పొంగింది
సొతంత్ర సమరాగ్ని గుండంలో
జ్వలించిన
సమిధలెన్నోజి
అఖండ భారతావని ప్రకాశంలో
అసువులు
బాసిన భానులెందరో
ఎవరికి కావాలి అనామకుల నెత్తుటి
చారికలు!
వాటి వెనుక ఒళ్ళు జలదరించే
కథలెన్నో
వ్యధలెన్నోజి
ఉరికొయ్యలకు వేళ్ళాడిన శవాలు
ఏ భుజకీర్తులు లేని నిష్కళంక దేశభక్తికి
ఆనవాళ్ళు
నాడు నాయకుల పిలుపుతో భారత్
మాతాకీ జై!
మృత్యువుకి ఎదురెళ్లిన స్వేచ్ఛా పిపాస
మానభంగాలు చేయబడి ఆత్మహత్య
చేసుకొన్న
తల్లులు...
అండమాన్, బర్మాల్లో మగ్గిపోయిన
బతుకులు...
లాఠీలకు విరిగిన ఎముకలు...
తుపాకీ గుళ్ళకు తూట్లు పడ్డ దేహాలు...
మానాలు, ప్రాణాలు త్యజించి తెచ్చిన
స్వరాజ్యాన్ని ఎంత నిర్లజ్జగా
అనుభవిస్తున్నామో తెల్సా!
ఎందరో ఎందరెందరో ముక్కూమొహం
తెలీని
మరుగున పడ్డ మహా వీరులు...
శోధించి నివాళులర్పించడం మన
కర్తవ్యం కాదా!?

**భీమవరపు పురుషోత్తమ్ 9949800253**

# బాపు నువు మళ్లీ రావాలి



అతి సాధారణ రూపం
అసామాన్యమైన వ్యక్తిత్వం
ఖద్దరు పంచె
చేతి కర్ర
చరఖా తిప్పుతూ
మనమధ్య నివసించిన నిరాడంబరం
దేశం ఆయనను పిలిపించి జాతిపిత
అని
ప్రేమతో గౌరవించింది బాపూజీ అని
ఆయనే మనకు తెచ్చింది స్వాతంత్ర్యం
అయన ఉపయోగించలేదు ఆయుధం
ఆయన భోధించింది అహింస సత్యం
దేశం కోసం వదిలిపెట్టాడు
విలాసవంతమైన జీవితం
విదేశీ దుస్తులను బహిష్కరించాడు
ఖాధీ వస్త్రాలు ప్రవేశపెట్టాడు
మనుషుల మధ్య అంతరాలు
తుడిచివేసాడు
సత్యాగ్రహం అనే ఆయుధం తెల్లవాడిపై
ఎక్కుపెట్టాడు
అన్ని మతాలవారు ఒకే జాతి అని
హితవు పలికాడు
ఇపుడు ఏది ఆశయం?
ఇపుడు ఏది ఆదర్శం?
ఇపుడేది శాంతి సహనం?
మానవుడు దానవుడు గా
మారిపోయాడు
స్వార్థం తలకెక్కుంచుకున్నాడు
నాది నేను అనే గర్వంతో
విర్రవీగుతున్నాడు
రాజకీయం అనే విషం చిమ్ముతున్నాడు
కులాల కుతంత్రాలు చేస్తున్నాడు
మతాల విద్వేషాలు రెచ్చగొడుతంన్నాడు
ఉన్నవాడు లేనివాడిని దోచేస్తున్నాడు
చట్టాన్ని న్యాయాన్ని డబ్బుతో
కొనేస్తున్నాడు
పేదవాడు ఖరీదైన వైద్యం
చేయించుకోలేక
వల్లకాటికి ఊరేగుతున్నాడు
స్త్రీల ప్రాణాలు మానాలు హరిస్తుంటే
పోలీసుశాఖ కళ్లప్పగించి చూస్తోంది
అహింస ఒక మిధ్యగా మిగిలిపోయింది
బాపు నీవు కలలగన్న రాజ్యం ఇదికాదు
నీ త్యాగానికి విలువ లేదు
బాపు నీవు మళ్లీరావాలి
మళ్లీ మానవాళికి మార్గదర్శకం
చెయ్యాలి

**అరుణ డేనియల్**
**9000606889**

# హర్ ఘర్ తిరంగా



ఇంటింటా ఎగరాలి మన జెండా
భారతీయ జాతీయ జెండా మూడు
రంగుల జెండా ముచ్చటైన జెండా
మూడు లోకాలలో మురిసి విరిసే
జెండా మన జెండా భరతమాత
చేతిలో భారతీయ జెండా స్వచ్ఛభారత్
సందేశ%శీ%మనదేశం భారత దేశం
భావి తరాలకు ఆదర్శం వాడ వాడలా
పరిశుభ్రతకు స్వీకారం శుభ సంకల్పం
స్వాతంత్ర్య జెండా శుభోదయం
భారతీయులు అందరికీ శుభదాయకం
భారత స్వాతంత్ర్య దినోత్సవం ఎందరో
స్వాతంత్ర్య సమర యోధులు ఎందరో
స్వాతంత్ర్య అమర వీరులు అందరికీ
అభివందనాలుస్వాతంత్ర్య శుభోదయం
భారతావని కి మహోదయం

**ఎల్. ప్రఫుల్ల చంద్ర 6300546700.**

# అడవి



అడవి రెక్కలు
విప్పినప్పుడుజి
నెమలుల నాట్యం
నాట్టానికి ఆది అంతం
అడవిగొంతేత్తిపిలిచినప్పుడు
పావురాలు పాడాయి.
రాగానికి ఆది. అంతం...
అడవి ఆవులించినప్పుడు
రాత్రి చీకటీలో నిద్ర
అడవి అలిగి చలికి
ములనకూర్చున్న డు
లేళ్లు నెగళ్ళు దుప్పట్లు కప్పాయి
వాటికి తెలిసి
అడవి మళ్ళీ మొలుస్తాయి
మోదుగుపూల పచ్చదనంలో
ఎప్పుడూ అడవి
చిగురిస్తునే వుంటుంది
గిరిల్లా ఉద్యమంలో
అలససటలే ఎదురవుతాయి
అడవి ఎంతమందిని ముద్దాడి !
ముంగిళ్ళలో చేర్చి
పోత్తిలిలో పట్టి పాలిచ్చి పెంచి..
కళ్ళేదుటే ఆకురాలిపోతుంటే
అడవి ఎంతవుప్పొంగి
ఆక్రోశించిందో !
రేపటి విప్లవ మార్గానికి
బావితరాలకు విప్లవ సందర్శన
స్థలం అడవి
చైతననగ్ని మళ్ళీ
విచ్చుకుంటుంది

**బి. ప్రవీణ్**

**8142460664**

# ధర్మభూమి, కర్మభూమి మన అఖండ భారతావని



**వనం జ్వాలా నరసింహారావు**
**8008137012**

## భారతీయ, హైందవ, వైదిక సంస్కృతి 'సజీవ వ్యాహిని సన్నాతన ధర్మం' -1

సమస్త ప్రపంచంలో ప్రత్యేకత సంతరించుకున్న ఒక జీవన విధానమైన భారతీయ, హైందవ, వైదిక సంస్కృతిని మించిన ఉత్తమోత్తమమైన సనాతన ధర్మబద్ధమైన సంస్కృతి మరొకటి లేనే లేదు. ప్రపంచ సామాజిక వ్యవస్థలలో హిందూ వైదిక వ్యవస్థ ఒక ఉదాత్తమైన వ్యవస్థ. సార్వకాలికమై, శాశ్వతమై, స్థిరమై, యుగ, యుగాలుగా వర్ధిల్లుతూ, ఎన్ని సాంఘిక విప్లవాలొచ్చినా చెక్కు చెదరకుండా, నిశ్చలంగా, సజీవంగా వుంది. వేదకాలంనాటి నాస్తికుల నుండి, ఆధునిక కాలంనాటి అజ్ఞానుల వరకూ ఎందరు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని విధాలుగా సనాతన ధర్మాన్ని కించపరిచినా ఫలితం శూన్యమే, తాత్కాలికమే! మన వేదాలు, భారత, భాగవత, భారత, శ్రీరామాయణం సనాతన భారత సంస్కృతీ రూపాలు. క్లుప్త సుందర వివరంగా ఈ విషయాలను తెలుసుకునే ముందు, ఇటీవల నేను రాసిన 'సజీవ వాహిని సనాతన ధర్మం' అనే పుస్తకానికి నలుగురు మహనీయులు, సనాతన ధర్మ పరిరక్షకులు, సనాతన ధర్మ వ్యాప్తికి అవిశ్రాంత కృషి సల్పుతున్న ఋషితుల్యులు కంచి కామకోటి పీఠాదిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, ధార్మిక తపస్వి బ్రహ్మశ్రీ డాక్టర్ సామవేదం షణ్ముఖ శర్మ, భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయం ఆస్థాన పురోహితులు గుదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్తు పూర్వ కార్యదర్శి డాక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, పేరుకు 'పుస్తకానికి ముందుమాట' అని అన్నప్పటికీ, సనాతన ధర్మాన్ని గురించి సూటిగా, అద్భుతంగా మూడు-నాలుగు వాక్యాలలో రాశారు. వాటిని యధాతథంగా ప్రస్తుతించుకోవడం సమంజసం. ముందుగా, కంచి స్వామి తమ దివ్య సందేశంలో 'సజీవ వాహిని సనాతన ధర్మం' ఒక మహోన్నత వ్యాసాల సంకలనమని, తెలుగు భాష తెలిసిన ఆస్తికులు వీటిని చదవడం వల్ల విశేష ఉపయోగాన్ని పొందగలరని పేర్కొన్నారు. ఇది సనాతన ధర్మసర్వస్వాన్ని 'అరచేతిలో అద్భుతం'లా హస్తగతం చేసిందని వ్యాఖ్యానిస్తూ సామవేదం వారు, వేదాలనుండి ప్రబంధాలవరకు విస్తరించిన సంప్రదాయ సాహితీవీచికల వైభవాలు ఒక క్రమ పద్ధతిలో ఇందులో సాక్షాత్కరించాయని, అన్నీకలిపి ఒకే సూత్రంతో అల్లబడి, ఒకే హారంగా ఏర్పడి, ఈ పుస్తకంగా రూపొందిందని ప్రశంసించారు. 'మొత్తంగా సనాతన ధర్మం సృష్ట్యాదినుండి ఇప్పటివరకు, ఎప్పటివరకైనా 'శాశ్వత సజీవవాహిని' అని ప్రతి వ్యాసం ఋజువు చేస్తోంది. ఈ పుస్తకం ధర్మావగాహనని కలిగించడమేకాక, ధర్మాచరణకు ప్రేరేపిస్తూ, సంశయరహితమైన దృఢత్వంలోతరువాతి తరాలకు అందేలా నిలబెట్టగలది.' అని ముగించారు. గుదిమెళ్ళ వారు తమ అమూల్యమైన అభిప్రాయాన్ని తెలియచేస్తూ, 'అపౌరుషేయమైన వేదమే అఖిల ధర్మాలకు మూలం. సనాతన ధర్మానికి అదే ఆలవాలం. ఆ వేదోక్త ధార్మిక కర్మ విశేషాల జీవన విధానమే సనాతన ధర్మం. కాలం చెల్లిన ధర్మం కాకుండా సదాతనమై, సదాయతనమై, ఆచరించబడే కర్మవిశేషమే సనాతన ధర్మం. సర్వకాలాలలో అనుష్ఠానయోగ్యమైన శ్రుత్యుక్త ధర్మమే సనాతన ధర్మం. అందుకే ఇది సజీవవాహిని. సదాచార జీవన ప్రవాహిణి. సత్య, ధర్మాలు రెండూ ఈ వైదిక సంస్కృతికి జీవనాడులు. సత్యం వచనీయం, ధర్మం ఆచరణీయం. వర్ణధర్మాలు, ఆశ్రమధర్మాలు, వ్యక్తిధర్మాలు, విశేషధర్మాల నానారూపాత్మకం ఈ ధర్మం. ఈ ధర్మాలన్నీ సదాయతనాలు.





సదాత్మకమై, తదుపాసనాత్మకమైన పావన జీవన సంవిధానమే ఈ సనాతన ధర్మం. అందుకే ఇది సనాతనము, సదాయతనమూ. దేవస్థానం, వేదస్థానం, యజ్ఞస్థానం అనే మూడింటి వైభవాన్ని, ప్రాభవాన్ని సులభతరమైన శైలిలో అందిస్తున్న చక్కని ఈ కోశాన్ని సనాతన సంస్కృతికి చెందిన ప్రతి హిందువు తప్పకుండా చదవాలి' అని రాశారు. చిలకపాటి వారు 'సార్వజనికం, సార్వకాలికం, సార్వమూలికం సనాతన ధర్మం' అని అంటూ, 'భారతీయ తాత్త్విక ధారకు ఆధారం వేదవాఙ్మయం లేదా సనాతన ధార్మికసాహిత్యం. ఇందులో సిద్ధాంతమున్నదీ, వ్యాఖ్యానమున్నదీ, ఆచరణాత్మకమైన క్రియాపాదమూ ఉన్నది. దాని వివరణ వ్యాఖ్యాన రూపంలో లేదా భాష్య రూపంలో బహు విస్తారమై ఉంటుంది. అవి జ్ఞానసాగరం కాబట్టి భాష్యకారులు తమతమ వివరణలతో సుసంపన్నం చేశారు. ఈ నేపథ్యంలో రాసిన సజీవ వాహిని సనాతన ధర్మం మహాగంభీరమైన తాత్త్వికధార, సంక్షిప్త సుందరమైన వ్యాఖ్య. సనాతన ధర్మం అంటేనే భారతీయ జీవన విధాన సంవిధానం. భారతదేశానికి 'విశ్వగురు' పీఠాధిపత్యాన్ని అనుగ్రహించిన మహాద్భుత శ్రీకోశసంహిత, ధర్మసింధువు, నిర్ణయసింధువు, మనుధర్మం, శ్రీరామాయణ, భారత, భాగవత, భగవద్గీతాది అసంఖ్యాక గ్రంథాలలో అక్షరబద్ధం చేయబడిన ధర్మాలను, అష్టాదశపురాణ ప్రబోధాలను సంక్షిప్తీకరించి సంకలించిన 'సజీవ వాహిని సనాతన ధర్మం' సామాన్యులనేగాక మాన్యులనూ, ధీమాన్యులనూ, ఆమోదప్రమోదాలతో అలరిస్తుంది.' ఇంతకూ వివరంగా ఏమిటీ సనాతన ధర్మం? వేదాలలో, ఉపనిషత్తులలో, అష్టాదశ పురాణాలలో, రామాయణ, భారత, భాగవత గ్రంథాలలో, సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ అర్జునిడికి, భీష్మాచార్యులు ధర్మరాజుకి, విశ్వామిత్రుడు శ్రీరాముడికి ప్రవచించిన ధర్మబోధనల్లో, మనుస్మృతిలో, ఇంకా అనేకానేక పౌరాణిక, ఇతిహాస గ్రంథాలలో, పలు సందర్భాలలో ప్రస్తావించిన సనాతన ధర్మాన్ని అర్థం చేసుకోవడం, సముద్రాల్లో అగాధాలు తెలుసుకోవడం కన్నా ఎన్నో రెట్లు ఎక్కువ కష్టం. ధర్మం సనాతమైనా, అదునాతనమైనా, అర్థమైతే అది ధర్మమే! సనాతన ధర్మానికి, వేల, లక్షల సంవత్సరాలనాటి హైందవ ధర్మానికి, మనుధర్మానికి వ్యతిరేకం అని మాట్లాడుతున్న అవివివేకులకు, ఇది అనాదిగా పరిమళిస్తున్న ఆధ్యాత్మిక సౌరభం అనే విషయం తెలియదు. సదాచారం అంటే ఏమిటి? సమాజ శ్రేయస్సంటే ఏమిటి? ఉత్తమోత్తమైన ధర్మమంటే ఏమిటి? ఎవరెవరు ఏవిధంగా తమ విద్యుక్త ధర్మాలను త్రికరణ శుద్ధిగా ఆచరించాలి? క్షమాగుణం అంటే ఏమిటి? మనో నిగ్రహం ఎలాంటిది? శాస్త్ర విజ్ఞానం అంటే ఏమిటి? ఆత్మజ్ఞానం ఎలాంటిది? కాలానుగుణంగా స్త్రీ పురుష ధర్మాలు ఎలా మారుతాయి? వైవాహిక ధర్మం అంటే ఏమిటి? దాంపత్య ధర్మం ఎలా వుండాలి? తల్లితండ్రులను, పెద్దవారిని, గురువులను ఎలా గౌరవించాలి? ఇలాంటివన్నీ సనాతన ధర్మంలో భాగాలే. ఇందులో విమర్శకులకు ఏ విధంగా తప్పు కనిపిస్తుందో తెలియదు. వేదకాలం నాటి నుండీ ప్రత్యేకత సంతరించుకున్న జీవన విధానమైన భారతీయ, హైందవ, వైదిక సంస్కృతిని మించిన ఉత్తమోత్తమమైన సనాతన ధర్మబద్ధమైన సంస్కృతి మరొకటి లేనే లేదు. ప్రపంచ సామాజిక వ్యవస్థలలో హిందూ వైదిక వ్యవస్థ ఒక ఉదాత్తమైన వ్యవస్థ. ఏది ఆర్య ధర్మమో, ఏది ఆర్ష ధర్మమో, ఏది సనాతన ధర్మమో, ఏదికాదో నిర్ణయించే అర్హత ఎంతవరకుందో వీటిని గుడ్డిగా వ్యతిరేకించేవారు విజ్ఞతతో ఆలోచించుకోవడం మంచిదేమో! అనాదిగా సంస్కృతీ సాంప్రదాయాలకు నిలయమైన భారతావనిలో ఎవరెవరు ఎటువంటి ధర్మాలను ఆచరించారనేదే ప్రధానం. వాటిని భావితరాలవారు ఎలా అర్థం చేసుకోవాలనేది ముఖ్యం. మన ఇతిహాసాలు, పురాణాలు, కావ్యాలు, వేదకాలంనాటి ధర్మశాస్త్రాలు చెప్పిందంతా బూటకం అని వాదించే కన్న అందులోని ధర్మాలను, అధర్మాలను అవగాహన చేసుకోవడం కూడా ముఖ్యం. అయోధ్య వివాదంపై సెప్టెంబర్ 30, 2010 న వెలువడిన అలహాబాద్ హైకోర్ట్ సెక్యులర్ తీర్పులో న్యాయమూర్తులు ఋగ్వేదం, కార్ల మార్క్స్, ఖురాన్, ఇక్బాల్, ప్రొఫెట్ మహమ్మద్, డార్విన్ లాంటి అనేక సనాతన, అధునాతన పుస్తకాల్లోని మహనీయుల మాటలను ఉటంకించారు. జస్టిస్ సుధీర్ అగర్వాల్ తీర్పు పాఠాన్ని ఋగ్వేదంలోని సంస్కృత శ్లోకాలతో ఆరంభించారు ఇలా: 'ప్రళయావస్థలో శూన్యం తప్ప ఏమీ లేదు. కేవలం పంచ భూతాలు మాత్రమే వుండేవి. ఏ లోకమూ లేదు. భూమ్యాకాశాలూ లేవు. అలాంటప్పుడు ఎవరు ఎవరిని కదిలించారు? ఎలా కదిలించారు? అంతా అనిశ్చిత స్థితే!' అని మొదలవుతుందా శ్లోకం. చావు పుట్టుకలు అప్పుడు తెలియదని, సూర్యచంద్రులు వున్నారో, లేరో తెలియనందున రాత్రి, పగలు తేడా లేదని అంటూ, అప్పుడు ఎవరికీ అంతుచిక్కని ఒక పర బ్రహ్మ స్వరూపం, తన శక్తితో సృష్టి ప్రక్రియను ప్రారంభించాడని, ఆ శక్తికి అతీతమైంది మరేదీ లేదని పేర్కొన్నారు. 'సృష్టికి పూర్వం అంతా శూన్యమే. అంతా చీకటిమయం. అంతటా జలమయం. సృష్టి ఎలా, ఎప్పుడు ప్రారంభమైందో ఎవరికీ తెలియదు. పండితులకు, మేధావులకు కూడా తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే వారంతా సృష్టి తర్వాతే పుట్టారు కనుక. సృష్టికి కారకుడైన ఆ శక్తే సృష్టిని కొనసాగిస్తున్నదా, లేక, మరెవరన్నా చేస్తున్నారా? అనేదీ అంతుచిక్కని విషయమే. అసలా శక్తికి కూడా తెలుసో, లేదో?' అని ఆరంభించి, వివాదం విషయం ప్రస్తావిస్తారు న్యాయమూర్తి అగర్వాల్. అద్వితీయ గీర్వాణ భాషా గ్రంథాలుగా, సనాతన ధార్మిక 'ధర్మ త్రివేణి' స్థావరాలుగా, భారతీయ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని నినదించే ఋషి ప్రసాదాలుగా ప్రసిద్ధికెక్కిన శ్రీరామాయణ, భారత, భాగవతాలకు ఆలవాలమైన ధర్మభూమి, కర్మభూమి మన అఖండ భారతావని. అర్థం, అవగాహన చేసుకోగలిగితే, ఈ మూడింటిలో దర్శనమిచ్చే అనేక ధర్మాల సమాహారమే 'సనాతన ధర్మం.' మానవ విలువలను కాపాడేందుకు నిరంతరాన్వేషణ జరుగుతుందనడానికి వాల్మీకి రామాయణ గాథే చక్కటి ఉదాహరణ. రామాయణమే ఆదికావ్యం. వేదంలాగా స్వతఃప్రమాణం. వేదార్థం ఇందులో విస్తరించి చెప్పడం జరిగింది. సనాతన ధర్మం తెలుసుకోవాలంటే శ్రీరామాయణం చదవాల్సిందే!!! అర్థం చేసుకున్నప్పుడే సనాతన ధర్మాన్ని హేతుబద్ధంగా విమర్శించడానికి అర్హులు.

(వేదం, భారతం, భాగవతం, శ్రీరామాయణం భారతీయ సంస్కృతీ రూపాలు: 'సజీవ వాహిని సనాతన ధర్మం' పుస్తకం నుండి సంక్షిప్త సేకరణ)

# గాలివాటం పుస్తక సమీక్ష



శీర్షిక. నేటి సామాజిక అంశాల పరిశీలనాత్మక గ్రంథం. ప్రముఖ కవయిత్రి విభిన్నమైన ప్రక్రియల్లో రచనలు అందిస్తున్న మంజు యనమదల గారి రెక్కలు లఘు రూప కవితా సంపుటి గాలి వాటం. నేటి సామాజిక అంశాల పరిశీలనాత్మక గ్రంథం ఈ గాలి వాటం.కాలాన్ని కనుమరుగు చేస్తు, పాఠకులను తనతో ప్రయాణించేలా చేయగలిగేది సాహిత్యం. వర్ధమాన కవులు తమ సత్తాను చాటుకుంటున్న ప్రక్రియల్లో రెక్కలు లఘు కవితా ప్రక్రియ ఒకటి. కవిత్వం మానసిక సంఘర్షణ నుండి జనిస్తుందంటారు సాహితీ విశ్లేషకులు.సంఘర్షణకు అక్షర రూపం ఇవ్వాలంటే భాష పైన పట్టు ఉండాలి.పుస్తకాలు చదివిన పరిజ్ఞానం కావాలి. సామాన్య పాఠకులు సులువుగా అర్థం చేసుకునే రచనా శైలి కావాలి. విమర్శలను సద్విమర్శలుగా స్వీకరిస్తూ పాఠకులకు తన భావాన్ని నిర్భయంగా, నిష్పక్షపాతంగా వివరించగల నేర్పు కవి/కవయిత్రిలో తప్పకుండా ఉండాల్సిన లక్షణం.. సామాజిక స్థితిగతులను జీవితంలో ఎదురైనా సమస్యలను నేటి సమాజంలోని ఆర్థిక వ్యవస్థల్లో దాగివున్న లొసుగులను,మానవత్వం మరచిన మానవ సంబంధాలను, "రెక్కలు అనే ప్రక్రియతో పాఠకుల ముందుంచే ప్రయత్నంలో నుండి వెలువడిన కవితా సంపుటి గాలి వాటం. ఇది గాలివాటం కాదు సాహితీ ప్రభంజనం. సమాజాన్ని నిగ్గదీస్తూ సంధించిన శాస్త్రాలు ఈ రెక్కలు ప్రక్రియ నుండి పురుడు పోసుకున్న కవిత్వంలో మనం చూడవచ్చు. "వేల కొలది/పేజీలు, వందల కొద్దీ/అభియోగాలు తీర్పులకు సమయమెక్కడా .. !! చట్టం అందరికీ వర్తిస్తుంది. అనే మాట ఒక్కోసారి హాస్యాస్పదంగా అనిపిస్తుంటుంది. అభియోగాలతో ,అధికారంలో ఉన్న వ్యక్తిని చట్టం చుట్టంలా ఆదరిస్తుంటే!న్యాయం నిస్సహాయంగా చూస్తుంది.న్యాయ దేవత కళ్ళ తెరిచేది ఎప్పటికో?.అనేది ప్రశ్నార్థకమే!.సమాధానం చెప్పడానికి న్యాయవ్యవస్థ సిద్ధంగా లేదేమో!. "ధనం మూలం ఇదం జగత్ అనే మాటలకు వాస్తవ రూపం నేడు మనం చూస్తూనే ఉన్నాం. అనుబంధాలు ఆప్యాయతలు కనుమరుగై ధనంతో కలుపుకున్న బంధాలు నింగిలో ఇంద్రధనుస్సులా కనిపిస్తున్నాయ్. డబ్బుతో ఏదైనా దేన్నైనా సొంతం చేసుకోవచ్చును అనుకునే వాళ్లు సమాజంలో మనకు నిత్యం తారసపడుతునే ఉంటారు.ప్రపంచాన్ని శాసిస్తున్న వాటిల్లో ధనం ఒకటి. పెద్దలు భవిష్యత్తును ముందుగానే ఊహించి "ధనం మూలం ఇదం జగత్" ఉన్నారేమో!.అదే మాటను తన రెక్కలు ప్రక్రియలో కవయిత్రి ఎలా మలచారో చదవండి. అమ్మనీ / మర్చిపోతున్నాం / అనుబంధాలకు / దూరమౌతున్నాం .దగ్గరి చుట్టం / ధనమే . అంటారు కవయిత్రి.ఎవ్వరితోనూ పనిలేదు.నాకు ధనం ఉంటే చాలు అనుకునే మనిషి మనస్తత్వం. ధనం పై మక్కువ పతనం వైపు నడిపిస్తుందే కానీ,శాస్వత బంధాలకు దూరం చేస్తుందనేది కవయిత్రి సూటిగా చెప్పిన మాట. ఏ ఆటైనా /ఆడించేది వాడే ఫలితాన్ని /నిర్దేశించేది వాడే/ చతురుడు పైవాడు .. !!.అనే రెక్కలు పరిశీలించినట్లైతే నమ్మినా నమ్మక పోయినా మనిషిని నడిపించే శక్తి కంటికి కనిపించకుండా వెన్నంటే ఉంటుంది అంటుంటారు. ఆ శక్తినే దైవస్వరూపం అని మనం నామకరణం చేసుకున్నాం..మనం చేసే ప్రతి పనికి తగిన ఫలితం ఉంటుంది.ఇదే విషయాన్ని తాత్వికంగా చర్చిస్తే. "అంతిమ వాస్తవికతను గ్రహించడం" లేదా "అస్తిత్వం యొక్క నిజమైన స్వభావాన్ని అర్థం చేసుకోవడం". ఇది హిందూ తత్వశాస్త్రంలో, ముఖ్యంగా అద్వైత వేదాంత సంప్రదాయంలో ఉపయోగించే పదం. మనిషైనా /దైవమైనా /తప్పదు కర్మ ఫలితం/కాలానికి/కాదెవరూ అతీతం .. !!. ఇది ఎక్కువుగా పాలక వర్గానికి దగ్గరగా ఉంటుంది. అధికారంలో ఉన్నంత వరకు తమకు తిరుగులేదని తాము చేసినదే శాసనం అనుకునే మనస్తత్వంను గుర్తుచేస్తుంది. మనం చేసే కర్మలు భవిషత్తులో నలుగురు కీర్తించేలా ఉండాలి. కాని మనం పాపఫలం అనుభవించేలా ఉండకూడదనే నిగూఢమైన అర్థం ఈ కవితలో అంతరంగా దాగుంది. ఎప్పుడో చదివిన నాలుగైదు మాటలు ఈ సందర్భంగా మీతో పంచుకోవాలని ఇక్కడ ఉంచుతున్నాను. "విత్వం అనేది సందర్భాన్ని అవగాహన చేసుకుంటూ రాయాలి. మెత్తగా కొత్తగా రాయాలి. చమత్కారంగా రాయాలి. ప్రజలు జీవన విధానాన్ని ప్రతిభించాలి. మన చూట్టూ జరుగుతున్న సంఘటనలకు దర్పణంలా ఉండాలి. సమాజాన్ని ప్రశ్నిస్తూనే ప్రజల్ని ఆలోచింపచేయాలి. లేదా కవి రాసిన భావాల పైన చర్చ అయినా జరగాలి.అప్పుడే కవి/కవయిత్రి రాసిన కవిత్వానికి సార్థకత. అర్హత/అనర్హత/అక్షరమే/తేడా వ్యవస్థ/పు ( తి ) రోగతికి మూలం .. !! పైన కనిపిస్తున్న రెక్కలు చదివిన తర్వాత భావం ఇలా పంచుకోవాలనిపించింది. కవిత్వం అనేది భావోద్వేగాల సమ్మేళనం, ఆలోచనలు మరియు అనుభవాలనుండి జీవం నింపుకునే సౌందర్యం . పదాల అమరికతో ప్రత్యేకమైన శైలితో పాఠకులను మెస్మరై చేయగలగాలిగే పదాల కూర్పు. ఇది గుర్తెరిగి రచనలు చేస్తున్న మంజు యనమదల గారు అవినీతి అధికార దుర్వినియోగాన్ని నాయకుల కుటిల రాజకీయ చతురతను అధ్యయనం చేస్తూ ,ఈ సంపుటిలో రెక్కలు గా మలిచారనేది నా అభిప్రాయం. చివరగా నాకు బాగా నచ్చిన రెక్కలు ఇక్కడ ఉంచుతున్నాను. అర్హత/అనర్హత అక్షరమే/తేడా వ్యవస్థ/పు ( తి ) రోగతికి మూలం .. !! ఇది ప్రజలు గుర్తెరిగి తమ నాయకులను ఎన్నుకున్నప్పుడే సమగ్రాభివృద్ధి చూడగలం. ప్రజల కర్తవ్యాన్ని ఇలా గుర్తుచేసే రచనలు మరెన్నో మంజు యనమదల గారి నుండి రావాలని, హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను. పాఠకులు ఇటువంటి రచనలను ఆదరించవలసిన అవస్యకత ఎంతైనా ఉంది. అమూల్యమైన పుస్తకం కావలసిన వారు "92464 15150 " నెంబర్ నందు సంప్రదించగలరు.

**ర్యాము కోలా 9849001201**

# పుస్తకాలతోటలో (2)

**నిర్వహణ: డా: అమ్మినఏతెలుగుసేవకుడు,77298 83223**



బహుముఖ ప్రజ్ఞాశాలి పరిశోధక రచయిత బాల వికాసోద్యమకారుడు, డా: వి. ఆర్. శర్మ, గారి కలం నుంచి వెలువడిన కథా సంపుటి "మారుతున్న వేళ" తన యావత్తు ఉద్యోగ విశ్రాంత జీవితాలు మొత్తం అచ్చంగా పిల్లల కోసం కేటాయించిన నేటి తరం నిజమైన బాలసాహితీ మూర్తి ఆయన. వి ఆర్ శర్మగా తెలుగు బాలసాహితీ లోకానికి సుపరిచితుడైన విటాల రాజేశ్వర శర్మ రాసిన ఈ 13 కథల సంపుటిలోని ప్రతికథ శర్మ గారి అనుభవసార ప్రతిరూపమే తప్ప కల్పన కానే కాదు రచయిత తాను స్వయంగా అధ్యాపకుడు కావడం వల్ల పిల్లల జీవితాలను అత్యంత దగ్గరగా చూసిన అదృష్టవంతుడు, పల్లెల్లో విద్యార్థులు పడుతున్న అగచాట్లే వారి కథా వస్తువులు. "కొత్తచూపు" కథ మొదలు "మా నాన్న నాకు యాభై వేలు ఇచ్చాడు" వరకు గల ఈ పెద్ద పిల్లల కథలు వేటికవే వినూత్నంగా ఆధునిక బాల్యాన్ని నేటితరం పిల్లల అగచాట్లను కళ్లకు కట్టాయి, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద బాల్యం ఎలాంటి ఆకలి చదువులు చదివిందో చెబుతూ గ్రామీణ విద్యార్థుల బతుకులు చిత్రించిన "కొత్తచూపు" కథ కరుణరసాత్మకంగా ఉంది. నాటి నిజాం కాలంలోని సిర్నాపల్లి సంస్థానాన్ని పాలించిన "శీలం జానకి బాయి" యొక్క ధీరత్వం దానత్వం మహిళాలోకానికి ఎలా ఆదర్శం అవుతాయో చెప్పిన కథ ""చామంతి చెప్పిన కథ" స్థానిక ప్రాంతాల్లోని చారిత్రక జానపద కథనాలు అక్షరీకరించాల్సిన బాధ్యత తెలుగు బాలసాహిత్యానికి ఉంది అని మరో మారు గుర్తు చేసింది ఈ కథ. సాధారణంగా పిల్లల ఆలోచన సరళి సామాన్యంగా ఉంటుంది అన్న ఆలోచన సరైనది కాదు వారి ఆలోచనలకు స్వేచ్ఛను ఇస్తే అమోఘమైన ఫలితాలు వస్తాయి ముఖ్యంగా నేటితనం పిల్లల ఆలోచన సరళి జెనెటిక్ గా చాలా విస్తృతంగా అయింది, అనే నిజాన్ని చాటి చెప్పింది "ఒక్కటే" కథ , దీనిలో "ప్రకృతి" అనే పాప ఆలోచన ద్వారా వాళ్ళ కుటుంబానికి కలిగిన ప్రయోజనం ఏమిటో ఈ కథ భలే చెప్తుంది. ఇప్పుడు ఇంత విజ్ఞానం పెరిగి ఎన్నో ఆధునిక విధానాలు అందుబాటులోకి వచ్చిన, లేని ఆనందం, స్వేచ్ఛ, సంతోషం, పూర్వం ఇంత అభివృద్ధి వసతులు లేకపోయినా నాటి పిల్లలు ఎంతో ఆనందమైన జీవితాలు గడిపారు అన్న నిండు నిజాన్ని చెబుతూ పిల్లల వికాసానికి హద్దులతో" పాటున స్వేచ అత్యవసరం అని చాటి చెప్పిన గొప్ప కథ "రూపాంతరాల వేళ", సాధారణంగా పెద్దవారు పిల్లలకు కథలు చెబుతారు కానీ దానికి పూర్తి భిన్నంగా తాతయ్య అమ్మమ్మ లకు వారి మనవరాలు హర్షిత చెప్పిన "లేడీగొడైవ" కథ, కోవెంట్రీ నగరంను పాలించే కఠినాత్ముడైన రాజు బుద్ధి మార్చడం కోసం ప్రజల బాగు కోసం గొడైవ చేసిన సాహసవంతమైన త్యాగం గురించి, తద్వారా ఆమె ప్రజల పాలిట ఆరాధ్య దైవంగా కీర్తించిన వైనం చాటి చెప్పిన చక్కని పాశ్చాత్య జానపద కథ "మనవరాలు చెప్పిన కథ" ఎన్నో వైజ్ఞానిక విలువలు విషయాలు కలగలిపిన అద్భుత రస ప్రధాన విజ్ఞానాత్మక కథ "అద్భుత యాత్ర" ఇలా శర్మగారు రాసిన అన్ని కథలు ఆధునిక బాల్యం కు అవసరమైన బాల సాహిత్యపు కథలే కథల నిడివి కాస్త పొడవైన పెద్ద ఇబ్బంది లేకుండానే హాయిగా చదివించే సంభాషణలు, సరళ వాక్య నిర్మాణాలతో సరదాగా సాగిపోతాయి.

# రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్ కథాకమామిషు

విజ్ఞానరత్న పురస్కార తొలి గ్రహీత గోవిందరాజన్ పద్మనాభన్ జాతీయ స్థాయిలో ఈ ఏడాది నుండే కొత్తగా ప్రారంభించిన "రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్" అవార్డులను కేంద్ర ప్రభుత్వం 7 ఆగస్టు 2024 న ప్రకటించింది. శాంతి స్వరూప్ భట్నాగర్ ప్రైజ్తో సహా ఇప్పటికే ఉన్న అన్ని సైన్స్ అవార్డులను రద్దుచేసి ఈ కొత్త అవార్డులను ఈ సంవత్సరం నుండి ఇవ్వాలని గత యేడాది నిర్ణయించారు. వీటిని శాస్త్ర, సాంకేతిక రంగాలలో అత్యుత్తమ స్ఫూర్తి దాయకమైన ఆవిష్కరణల రూపకర్తలకు వ్యక్తిగతంగా లేదా జట్టుకు( టీమ్ ) అందిస్తారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో సుమారు మూడువందల అవార్డులను ఏకీకృతం చేయడం ద్వారా వివిధ విభాగాల్లో శాస్త్రీయ నైపుణ్యాన్ని గుర్తించడానికి ఈ కొత్త అవార్డులు ఒక వేదిక కాబోతుంది. ఇవి శాస్త్ర సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలలో తదుపరి తరం శాస్త్రవేత్తలను ప్రోత్సహించి ఉత్తేజం ఉత్సాహాన్ని ఇనుమడింపజేస్తాయి. విజ్ఞాన్ యువ అవార్డులు ప్రత్యేకంగా యువ శాస్త్రవేత్తలపైనే దృష్టి సారిస్తాయి. వీటిలో జట్టు లేదా బృంద అవార్డును చేర్చడం ద్వారా ఆధునిక శాస్త్రీయ ప్రయత్నాలలో సహకార పరిశోధన యొక్క ప్రాముఖ్యతను గుర్తించవచ్చు. ఈ అవార్డులు శాస్త్రీయ విజయాల స్థితిని అంతర్జాతీయ స్థాయికి పెంచుతాయి. సైన్స్ అండ్ టెక్నాలజీలో కెరీర్లను కొనసాగించడానికి మరింత మంది శాస్త్రవేత్తలను ప్రేరేపిస్తాయి. ఏయే రంగాలలో ఇస్తారు: పదమూడు రంగాలకు చెందిన శాస్త్రవేత్త(లు)లను ఎంపిక చేస్తారు. అవి భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం , జీవశాస్త్రం, గణితం మరియు కంప్యూటర్ సైన్స్, భూగర్భ శాస్త్రం, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, పర్యావరణ శాస్త్రం , నూతన సాంకేతిక ఆవిష్కరణలు , అణుశక్తి, అంతరిక్షం, ఇతర శాస్త్రాలు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను అందజేస్తారు. నాలుగు విభాగాలలో ఈ పురస్కారాలు అందజేయబడతాయి. **విజ్ఞానరత్న (వ్రిఆర్ ):** ఈ అవార్డు జీవితకాలంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో విజయాలు సాధించిన విశిష్ట వ్యక్తులకు గరిష్టంగా మూడు అవార్డులు ఇవ్వబడతాయి.

**విజ్ఞాన్శ్రీ (వియస్):** శాస్త్ర సాంకేతిక రంగాలలో విశేషంగా కృషి చేసిన వ్యక్తులకు గరిష్టంగా 25 అవార్డులు బహుకరిస్తారు.

**విజ్ఞాన్శ యువ బిశాంతి స్వరూప్ భట్నాగర్ అవ్వార్డు (వి వై యస్ యస్ బి):** శాస్త్ర సాంకేతిక రంగాలలో విశేష కృషి చేసిన యువ శాస్త్రవేత్తలకు గరిష్టంగా 25 అవార్డులు ఇవ్వబడతాయి.

**విజ్ఞాన్శ టీమ్శ (విటి) అవ్వార్డు:** శాస్త్ర సాంకేతిక రంగాలలో అసాధారణమైన కృషి చేసిన ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది శాస్త్రవేత్తలు, పరిశోధకుల బృందానికి ఈ గౌరవం ఇవ్వబడుతుంది. ఈ విభాగంలో మూడు అవార్డులు ఇస్తారు.

**తొలి అవ్వార్డులు వీరివే :** ఈ ఏడాది ప్రభుత్వం వివిధ రంగాలలో మొత్తం 33 రాష్ట్రీయ విజ్ఞాన పురస్కారాలను ప్రకటించింది.



**విజ్ఞాన రత్న మొదటి గ్రహీత:** ప్రముఖ జీవరసాయన శాస్త్రవేత్త గోవిందరాజన్ పద్మనాభన్ తొలి విజ్ఞానరత్న పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈయన మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలలో రసాయనశాస్త్రంలో డిగ్రీని పూర్తి చేసి న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో సాయిల్ కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేశారు. 1966లో బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీలో డాక్టరేట్ పొందారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐయస్సి) మాజీ డైరెక్టర్. మలేరియా పరాన్నజీవిపై చేసిన పరిశోధనలకు అంతర్జాతీయంగా ఎంతో ప్రశంసలు అందుకున్నారు. ఇంతకు ముందే పద్మభూషణ్, పద్మశ్రీ, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులు కూడా లభించాయి. అతను ప్రస్తుతం ఐఐయస్సిలో బయోకెమిస్ట్రీ విభాగంలో గౌరవ ప్రొఫెసర్గా, తమిళనాడు సెంట్రల్ యూనివర్శిటీ ఛాన్సలర్గా పనిచేస్తున్నారు.

**విజ్ఞాన్శ్రీ గ్రహీతలు:** అన్నపురిణి సుబ్రమణియన్ (ఆస్ట్రోఫిజిక్స్), ఆనందరామకృష్ణన్ (వ్యవసాయ శాస్త్రం), అవేష్ కుమార్ త్యాగి (అటామిక్ ఎనర్జీ), ఉమేష్ వర్ష్నే, జయంత్ భాలచంద్ర ఉద్గాంకర్ (జీవ శాస్త్రాలు), సయ్యద్ వాజిహ్ అహ్మద్ నఖ్వీ (ఎర్త్ సైన్సెస్), భీమ్సింగ్( ఇంజనీరింగ్ సైన్సెస్), ఆదిమూర్తి ఆది, ప్రొఫెసర్ రాహుల్ ముఖర్జీ( గణితం మరియు కంప్యూటర్ సైన్స్), సంజయ్ బిహారీ (మెడిసిన్), లక్ష్మణన్ ముత్తుసామి, నాబా కుమార్ మోండల్ (భౌతిక శాస్త్రం), రోహిత్ శ్రీవాస్తవ (టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్)లు విజ్ఞాన్ శ్రీ పురస్కారాన్ని పొందిన వారిలో ఉన్నారు.

**విజ్ఞాన యువ:** కృష్ణ మూర్తి , స్వరూప్ కుమార్ పరిదా (వ్యవసాయ శాస్త్రం), రాధాకృష్ణన్ మహాలక్ష్మి, అరవింద్ పెన్మత్స (జీవ శాస్త్రాలు), వివేక్ పోల్శెట్టివార్, విశాల్ రాయ్ (రసాయన శాస్త్రం), రాక్సీ మాథ్యూ కోల్ (ఎర్త్ సైన్సెస్), అభిలాష్, రాధాకృష్ణ గంటి (ఇంజనీరింగ్ సైన్సెస్), పురాబి సైకియా, బప్పిపాల్ (పర్యావరణ శాస్త్రం), మహేష్ రమేష్ కక్డే (గణితం మరియు కంప్యూటర్ సైన్స్), జితేంద్ర కుమార్ సాహు, ప్రగ్యా ధ్రువ్ యాదవ్( మెడిసిన్ ), ఉర్బాసి సిన్హా (భౌతిక శాస్త్రం), దిగేంద్రనాథ్ స్వైన్, ప్రశాంత్ కుమార్( స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ), ప్రభు రాజగోపాల్ ( టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్) విజ్ఞాన యువ పురస్కార గ్రజీతలుగా నిలిచారు.

**విజ్ఞాన టీమ్శ:** చంద్రయాన్-3 లో పాలు పంచుకున్న శాస్త్రవేత్తలకు విజ్ఞాన యువ పురస్కారాన్ని అందుకోనున్నారు.

**జనక మోహన ర్యావు దుంగ 8247045230**

# మొక్కల మొక్కులు తీర్చవా

కలిసి మెలిసి ఉన్నాయి ఐక్యంగా
ఉన్నాయి
హాయిగా మాట్లాడుకుంటున్నాయి
గ్రీటింగ్స్ చెప్పుకుంటున్నాయి
తోట సంతోషంతో పండగ
వాతావరణంలా ఉంది
కొన్ని మొక్కలు మౌనంగా
కొన్ని మొక్కలు పరధ్యానంగా
శూన్యంలోకి చూస్తున్నాయి
నిస్సత్తువలో నిలబడ్డాయి
వనమాలి తప్పులేదు
రక్షకుడుగా నీళ్ళు పెడ్తున్నాడు
పురుగుల మందు చల్లున్నాడు
అటూ ఇటూ వెలసిన
బిలాల్ని కంతల్ని బాధ్యతగా
పూడుస్తున్నాడు
పశువుల నుండి కాపాడుతున్నాడు
కుట్ర ప్రకృతిది
ఆ మొక్కల పరిధిలో ఆ మొక్కల
పునాధిలో రాళ్ళ ఉనికి
సమాజమేమోజి
అవి బేషరం తీగలని గొడ్రాళ్ళ తెగలని
కాతల్ని పూతల్ని ఇవ్వవని నిందిస్తూ
ప్రభూ! జీవన ప్రమాణంలో
సుఖదుఃఖాలు సరే
ఆ మొక్కల ముక్కులు తీర్చవా
లోకం
సన్నాయి నొక్కులు ఆపవా

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

# డొనాల్డ్ ట్రంప్ అంతర్గత సందేశాలు హ్యాక్

వాషింగ్టన్ ... తమ ఈ-మెయిళ్లు హ్యాకయ్యాయని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ప్రచార బృందం పేర్కొంది. ఆ పని చేసింది ఇరాన్ మద్దతున్న బృందాలేనని ఆరోపించింది. అమెరికా ఎన్నికలు, ముఖ్యంగా ట్రంప్ను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ సైబర్ దాడులకు పాల్పడుతోందని మైక్రోసాఫ్ట్ ఆరోపించిన ఒక్క రోజు వ్యవధిలోనే, ట్రంప్ ప్రచార బృాఎందం ఈ ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది నవంబర్లో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పూర్తి స్థాయిలో ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఇంతలో ఆయన అంతర్గత సందేశాలు హ్యాక్ చేయబడి ఇరాన్పై ఈ ఆరోపణ చేసినట్లు వార్తలు వచ్చాయి. ట్రంప్కు చెందిన కొన్ని అంతర్గత సమాచార ప్రసారాలు హ్యాక్కు గురయ్యాయని, ఇరాన్ హ్యాకర్లు ఈ పని చేశారని ట్రంప్ ప్రచార బృందం పేర్కొంది. అయితే దీనికి సంబంధించిన ఎలాంటి రుజువును ఆయన అందించలేదు. ఒహియో సెనేటర్ జేడీ వాన్స్పై నిర్వహించిన అంతర్గత పరిశోధనతో సహా ప్రచార పత్రాలను ఇమెయిల్ పంపినట్లు అమెరికన్ న్యూస్ వెబ్సైట్ పొలిటికో శనివారం నివేదించింది. ఇందులో వాన్స్ గత రికార్డులు.. అతని స్టేట్మెంట్ల గురించి అన్నీ ఉన్నాయి. వాన్స్ ఫైల్ 271 పేజీల పొడవు ఉంది. ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా వాన్సు ప్రకటించారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకోవడమే ఈ పత్రం ఉద్దేశమని ప్రచార బృాఎందం ప్రతినిధి తెలిపారు.

జూలై చివరలో ఆమెకు ఇమెయిల్లు రావడం ప్రారంభించినట్లు వార్తా సంస్థ నివేదించింది. ఫ్లోరిడా సెనేటర్ మార్కో రూబియోపై చేసిన పరిశోధనకు సంబంధించిన పత్రం తనకు మెయిల్ ద్వారా అందిందని కూడా ఆయన తెలిపారు. మార్కో కూడా వైస్ ప్రెసిడెంట్ పదవికి పోటీదారు. అయితే, ట్రంప్ ప్రచార బృందం లీక్ అయిన పత్రాన్ని ఇరాన్ హ్యాకర్లు లీక్ చేశారనీ లేదా ఇరాన్ ప్రభుత్వంతో ఏదైనా సంబంధం కలిగి ఉన్నారని ఎటువంటి ఆధారాలు అందించలేదు.



# హరితవిప్లవానికి మరో నాంది

● రైతన్నల ఆదాయాన్ని పొంపొందించడమే లక్ష్యం
● 109 రకాల పంటల వంగడాలను విడుదల చేసిన ప్రధాని
● వాతావరణ పరిస్థితిని తట్టుకునేలా బయోఫోర్టిఫైడ్ విత్తనాలు
● సేంద్రియ వ్యవసాయానికి పెరుగుతున్న డిమాండ్
● రైతులను జాగృకత చేయాల్సిన బాధ్యత కృషి విజ్ఞాన కేంద్రాలదే
● రైతులతో పాటు శాస్త్రవేత్తలతో ప్రధాని మోడీ మాట మంతి



న్యూఢిల్లీ దేశంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతన్నల ఆదాయాన్ని పొంపొందించడమే లక్ష్యంగా 109 రకాల పంటల వంగడాలను విడుదల చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఢిల్లీలో వీటిని విడుదల చేశారు. ఇంతకీ ఈ వంగడాల ఉపయోగం ఏంటి.? వీటివల్ల రైతులకు ఎలాంటి లాభం జరగనుంది.? లాంటి వివరాలు వెల్లడించారు.వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సరికొత్త విత్తనాలను విడుదల చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల్లో అధిక దిగుబడినిచ్చే, రకరకాల వాతావరణల పరిస్థితిని తట్టుకునేలా ఈ బయోఫోర్డిఫైడ్ విత్తనాలను తయారు చేశారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రైతులతో పాటు శాస్త్రవేత్తలతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో పలు అంశాలపై చర్చించారు. ఇక షకాహార లోపం లేని భారతదేశాన్ని రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా బయో ఫోర్టిఫైడ్ రకాల పంటలను ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం దృాఎష్టిసారించింది. దీంతో రైతులకు మంచి ఆదాయం రావడంతోపాటు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచానవేస్తోంది. చిరుధాన్యాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా మోదీ వివరించారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రస్తుతం డిమాండ్ పెరిగిందని, ప్రజలు అటువంటి ఆహారాన్ని ఇష్టపడుతున్నారని వెల్లడించారు. అదేవిధంగా కృాఎషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే) కొత్త రకాల పంటల గురించి, వాటి ప్రయోజనాల గురించి రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కొత్త వంగడాలను అభివృాఎద్ధి చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలను అభినందించారు.

# తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు

● వరదపై తలలు పట్టుకున్న కర్ణాటక అధికారులు
● తుంగభద్ర డ్యామ్ లో 60 టీఎంసీలు ఖాళీ చేస్తేనే మరమ్మతులకు అవకాశం
● ఇప్పటికే 29 గేట్ల ద్వారా లక్ష 8 వేలు క్యూసెక్కులు విడుదల
● తుంగభద్ర డ్యామ్ 19వ గేటు ధ్వంసం కావడం బాధకరం- డీకే శివకుమార్
● వీలైనంత త్వరగా గేటు పునరుద్ధరణ చేస్తామని హామీ
● తెలుగు రాష్ట్రాలకు భారీ నష్టం జరిగే అవకాశం



బెంగళూరు... కర్ణాటకలోని హొస్పేట్‌లో గల తుంగభద్ర జలాశయం ఉన్న 33 గేట్లలో 19వ గేటు వరద నీటి దాటికి కొట్టుకుపోయింది. దీంతో ఆ గేటు నుంచి ఇప్పటివరకు లక్ష క్యూసెక్కుల నీరు వృాఎథాగా దిగువకు వెళుతుంది. వాస్తవంగా తుంగభద్ర జలాశయానికి వరద తగ్గడంతో శనివారం రాత్ర 11 గంటల సమయంలో గేట్లను మూసివేస్తున్న క్రమంలో 19వ గేటు చైన్ లింక్ తెగి కొట్టుకుపోయింది. దీంతో.. కర్ణాటక అధికారుల్లో టెన్షన్ మొదలైంది. ఈ ప్రమాదం వల్ల తెలుగు రాష్ట్రాలకు భారీ నష్టం ఏర్పడనుంది.కాగా.. తుంగభద్ర డ్యామ్ లో 60 టీఎంసీలు ఖాళీ చేస్తేనే మరమ్మతులకు అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే 29 గేట్ల ద్వారా లక్ష 8 వేలు క్యూసెక్కులు విడుదల చేశారు. ఐదారు రోజుల్లో 60 టీఎంసీలు దిగువకు విడుదల చేయనున్నారు. దీంతో.. తెలుగు రాష్ట్రాల్లోని ఉమ్మడి మహబూబ్ నగర్, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలపై ప్రభావం పడనుంది. సాగునీటికి, తాగునీటికి ఇబ్బంది పడే అవకాశం ఉంది. అయితే.. సీడబ్ల్యూసీ చైర్మన్ రవీంద్ర, డిప్యూటీ సీఎం శివకుమార్, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, విరుపాక్షి తుంగభద్ర డ్యామ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా.. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్ మాట్లాడుతూ, తుంగభద్ర డ్యామ్ 19వ గేటు ధ్వంసం కావడం బాధకరం అని అన్నారు. తుంగభద్ర డ్యామ్ కర్నాటక, ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు వర ప్రదాయిని అని తెలిపారు. తుంగభద్ర డ్యామ్ లో 40 టీఎంసీల నీరు నిల్వ ఉంచి.. మిగతా నీటిని నదికి విడుదల చేస్తే గేటు మరమ్మతులకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా గేటు పునరుద్ధరణ చేస్తాం.. ఈ ఏడాది ఖరీఫ్ పంటకు మాత్రమే నీళ్లు అందేలా చూస్తామని తెలిపారు. రబీ పంటకు నీరు అందించడం కొంచెం కష్టమే.. రైతులు సహకరించాలని డీకే శివకుమార్ చెప్పారు.

# కేంద్ర మాజీ మంత్రి నట్వర్ సింగ్ కన్నుమూత

● దౌత్యం, రాజకీయం, రచనా వ్యాసంగంలో దిట్ట ● వివిధ రంగాల్లో తనదైనఅరుదైన ముద్ర ● రాజవంశంలో జన్మించినా అంతా ప్రజాస్వామ్య యుత జీవితం ● అనేక అంశాల్లో విస్తృతమైన అవగాహన కల్గిన వ్యక్తిత్వం



డిల్లీ: దౌత్యం, రాజకీయం, రచన.. ఇలా నట్వర్ సింగ్ వివిధ రంగాల్లో తనదైన ముద్రవేశారు. ఏ రంగంలో అడుగుపెట్టినా.. తన తెలివితేటలు, మృాఎదువుగా మాట్లాడే తత్వంతో అందరినీ ఆకర్షించేవారు. కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉన్న ఆయన శనివారం రాత్ర తుదిశ్వాస విడిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ ప్రముఖులు ఆయన మృాఎతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

**రాజ కుటుంబీకుడు..**

నట్వర్ సింగ్ 1931లో అప్పటి భరత్పూర్ స్వతంత్ర రాజ్యంలో జన్మించారు. జాట్ హిందువులైన వీరు భరత్పూర్ రాజవంశ కుటుంబీకులు. అజ్మీర్లోని మయో కాలేజ్, గ్వాలియర్లోని సింధియా స్కూల్లో విద్యనభ్యసించారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజ్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనేక అంశాల్లో విస్తృాఎతమైన అవగాహన ఉన్న వ్యక్తిగా ఆయన్ని సన్నిహితులు కొనియాడుతుంటారు. గొప్ప చతురత కలిగిన దౌత్యవేత్తగా అభివర్ణిస్తుంటారు.

**దౌత్యంలో అపార అనుభవం..**

1953లో నట్వర్సింగ్ ( ) ఇండియన్ ఫారిన్ సర్వీసెస్కు ఎంపికయ్యారు. దౌత్యరంగంలో ఉన్నత శిఖరాలకు చేరిన అనేక మందికి ఆయన్ని మెంటార్గా చెబుతుంటారు. చైనా, అమెరికా, పాకిస్థాన్, యూకేలో భారత్ తరఫున కీలక పదవుల్లో పనిచేశారు. 1983లో దిల్లీలో జరిగిన నాన్-అలైన్డ్ ఏడో శిఖరాగ్ర సదస్సుకు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. అదే ఏడాది జరిగిన కామన్వెల్త్ దేశాల ప్రభుత్వాధినేతల సమావేశానికి ప్రధాన స్వమన్వయకర్తగా ఉన్నారు. విదేశాంగ శాఖలో 1982-1984 మధ్య కార్యదర్శిగా పనిచేశారు. 1984లో ఆయన్ని ప్రభుత్వం పద్మ భూషణ్తో సత్కరించింది. దౌత్యరంగంలో ఉన్న అపార అనుభవమే రాజకీయాల్లో ఆయనకు ఎంతగానో ఉపయోగపడిందని అంటుంటారు.

**రాజకీయ జీవితం..**

నట్వర్ సింగ్ 1984లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి భరత్పూర్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. 1985లో ఉక్కు, బొగ్గు, గనులు, వ్యవసాయ శాఖల్లో సహాయమంత్రిగా పనిచేశారు. 1986లో విదేశాంగ శాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. కొంత కాలం పాటు పార్టీకి దూరంగా ఉన్నారు. సోనియా గాంధీ రాజకీయ రంగ ప్రవేశం తర్వాత మళ్లీ పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా మారారు. 2004లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృాఎత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విదేశాంగ శాఖ బాధ్యతలు స్వీకరించారు. ఇరాకీ ఆయిల్ ఫర్ ఫుడ్ ప్రోగ్రాం ఒప్పందంలో వ్యక్తిగత లబ్ధి పొందారన్న ఆరోపణలతో 18 నెలల్లోనే పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. తర్వాత నట్వర్ సింగ్ కాంగ్రెస్ పార్టీకీ రాజీనామా చేశారు. సోనియా గాంధీ తనకు మద్దతుగా నిలవలేదని ఆరోపించారు. భాజపాలో చేరనున్నారని జోరుగా ప్రచారం సాగినప్పటికీ.. 2008లో ఆయన కుమారుడు జగత్తో కలిసి బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు. క్రమశిక్షణ చర్యల కింద ఆ పార్టీ నుంచి నాలుగు నెలల్లోనే బహిష్కరణకు గురికావాల్సి వచ్చింది. అనంతరం ఆయన కుమారుడు భాజపాలో చేరారు. అప్పటి నుంచి నట్వర్సింగ్ పలు సందర్భాల్లో సోనియా గాంధీ విధానాలపై విమర్శలు గుప్పించారు.

**రచనలు..**

ది లెగసీ ఆఫ్ నెహ్రూ: ఏ మెమోరియల్ ట్రిబ్యూట్, మై చైనా డైరీ 1956-88 పేరిట నట్వర్ సింగ్ ప్రముఖ రచనలు చేశారు. వన్ లైఫ్ ఈజ్ నాట్ ఎనఫ్ పేరిట ఆత్మకథ రశారు.

# బంగ్లా అల్లర్ల వెనుక అమెరికా

● తొలిసారి మాజీ ప్రధాని హసీనా ఆరోపణలు ● సెయింటు మార్టిన్ ద్వీపంపై పట్టుసాధించాలన్న లక్ష్యం అమెరికాది ● విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకొన్న అగ్రరాజ్యం ● దేశ సార్వభౌమత్వాన్ని ఆ దేశానికి అప్పగించలేను ● అందుకే పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది ● అతివాదుల మాయలోపడొద్దని దేశ ప్రజలకు హసీనా వినతి



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్లో ఇటీవల జరిగిన తిరుగుబాటు, అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉందని ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా ఆరోపించారు. ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ ఆమె ఈ ఆరోపణలు చేశారు. నేను మృతదేహాల ఊరేగింవును చూడాలనుకోలేదు. వారు విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకొన్నారు. దానిని అంగీకరించలేదు. ప్రధాని పదవికి రాజీనామా చేశాను. ఒక వేళ నేను సెయింటు మార్టిన్ ద్వీపంపై సార్వభౌమత్వాన్ని అప్పగించి.. అమెరికాకు బంగాళాఖాతంలో పట్టు కల్పిస్తే పదవిలో కొనసాగేదాన్ని. దయ చేసి అతివాదుల మాయలోపడొద్దని నేను నా దేశ ప్రజలను కోరుతున్నాను అని ఓ ఆంగ్ల పత్రికకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.చాలా మంది నాయకులు, కార్యకర్తలు హత్యకు గురైన విషయం తెలిసి ఆవేదన చెందినట్లు హసీనా తెలిపారు. పలువురు పార్టీ సభ్యుల ఇళ్లను ధ్వంసం చేశారన్నారు. భగవంతుని దయవల్ల త్వరలోనే తిరిగి వెళతానన్నారు. అవామీ లీగ్ మరోసారి నిలబడుతుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ క్షేమం కోసం ఎప్పుడూ భగవంతుడిని ప్రార్థిస్తానని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ నుంచి బంగ్లాదేశ్లో తీవ్ర స్థాయిలో అల్లర్లు జరుగుతున్నాయి. గత వారం తీవ్రం కావడంతో ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్కు వచ్చేశారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఉంటున్నారు. యూకేలో ఆశ్రయం కోసం చేసుకొన్న దరఖాస్తును ఆదేశం తిరస్కరించింది.

ఈ ఏడాది మే నెలలో హసీనా ఓ కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్లో వైమానిక స్థావరం ఏర్పాటుచేసుకోవడానికి ఒక దేశానికి అనుమతిస్తే.. తన ఎన్నిక సాఫీగా జరిగేటట్లు చేస్తానని ఆఫరిచ్చిందన్నది దాని సారాంశం. ఈ ప్రకటన ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. ఒక దేశానికి బంగ్లాదేశ్లో వైమానిక స్థావరం ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తే నాకు ఏ సమస్యా ఉండేది కాదు. ఇది చూడటానికి ఒక దేశాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తుంది. కానీ, వారి లక్ష్యం అదికాదు.. అది ఎక్కడికి వెళుతుందో నాకు తెలుసు. మరిన్ని సమస్యలు ఎదురుకావచ్చు. ఆందోళన చెందకండి. నేను జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తెనని వారికి చాలా స్పష్టంగా చెప్పాను. మా స్వాతంత్ర్య పోరాటాన్ని మేము గెలిచామని స్పష్టంగా చెప్పాను. నా దేశాన్ని ఎవరికో అద్దెకు ఇచ్చో.. అప్పగించో అధికారంలోకి రావాలని నేను కోరుకోవడం లేదన్నాను. ఈస్టుమూర్ వలే వారు ఇక్కడ కూడా బంగ్లాదేశ్లోని చోటోగ్రామ్, మయన్మార్లోని కొంత భాగాన్ని విడగొట్టి కొత్త దేశం ఏర్పాటుచేస్తారు. బంగాళాఖాతంలో ఒక స్థావరాన్ని ఏర్పాటుచేసుకొంటారు అని నాడు హసీనా పేర్కొన్నారు. నాటి నుంచి హసీనా ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండదనే ప్రచారం మొదలైంది.

## కేఫ్ కాఫీ డే ఫౌండర్
# వీజీ సిద్ధార్ధ బలవన్మరణం

● డీకే శివకుమార్ మౌనం వీడాలి
● కేంద్ర మంత్రి, కర్నాటక మాజీ సీఎం కుమారస్వామి డిమాండ్

బెంగళూరు ... కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకులు వీజీ సిద్ధార్ధ ఆత్మహత్యకు సంబంధించి కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్కు అన్ని విషయాలూ తెలుసని కేంద్ర మంత్రి, కర్నాటక మాజీ సీఎం హెచ్డీ కుమారస్వామి అన్నారు. సిద్ధార్ధ ఎందుకు బలవన్మరణానికి పాల్పడ్డారో డీకే శివకుమార్ వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. డీకే శివకుమార్కు దివంగత పారిశ్రామికవేత్తకు సంబంధించిన అన్ని వివరాలు తెలుసునని అన్నారు. సిద్ధార్ధ ఆత్మహత్యకు దారితీసిన విషయాలన్నింటినీ బయటపెట్టాలని తాను ఆయనను కోరుతున్నానని చెప్పారు. కాగా కేంద్ర మంత్రి కుమారస్వామి ఆదివారం మాండ్యలో రైతులతో కలిసి నాట్లు వేశారు. రైతులతో కలిసి సాగు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు.ఇది తన కుటుంబ సభ్యుల కార్యక్రమమని అన్నారు. వారితో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం తనకు సంతృాఎప్తి ఇస్తుందని అన్నారు. రైతులతో కలిసి ఇవాళ కొన్ని మొక్కలు నాటామని చెప్పారు. హెచ్డీ దేవెగౌడ రైతు కుటుంబం నుంచి వచ్చారని, వ్యవసాయం తమ రక్తంలోనే ఉందని తెలిపారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు బాగా పడ్డాయని, దీంతో రైతులంతా సంతోషంగా పొలాల్లో పనిచేసుకుంటున్నారని అన్నారు.

# వ్యక్తిత్వ హనానికి పాల్పడుతున్న హిండెన్ బర్గ్

● ఆరోపణలపై అదానీ గ్రూప్ కీలక వ్యాఖ్యలు ● ఇప్పటికే మాధబి పురి, ఆమె భర్త సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల



అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్ బర్గ్ రీసెర్చ్.. అదానీ గ్రూప్ పై చేస్తోన్న ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువలు కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మరిషస్ ఫండ్స్ లో సెబీ ఛైర్ పర్సన్ మాధబి వురి, ఆమె భార్తకు వాటాలు ఉన్నాయంటూ సంచలన ఆరోపణలు చేసింది. ఇవి వైరల్గా మారాయి. ఈ ఆరోపణలపై ఇప్పటికే మాధబి వురి, ఆమె భర్త సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశారు. హిండెన్ బర్గ్ తమపై వ్యక్తిత్వ హనానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ జీవితం తెరిచిన పుస్తకం అని, ఏ శాఖ అధికారులు కోరినా ఏ ఆర్థిక కార్యకలాపాల వివరాలు అయిన వెల్లడించేందుకు తమకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఈ సమయంలో అదానీ గ్రూప్ స్పందించింది.

ఇందులో భాగంగా... హిండెన్ బర్గ్ ఆరోపణలపై ఇప్పటికే సమగ్ర దర్యాప్తు జరిగిందని.. అవన్నీ నిరాధారమైనవని తేలిందని అదానీ గ్రూప్ పేర్కొంది. ఈ ఆరోపణలపై గతంలోనే సెబీ, సుప్రీంకోర్టు క్లీన్ చీట్ ఇచ్చినట్లు తెలిపింది. అయినా కూడా హిండెన్ బర్గ్ పాత ఆరోపణలను పదే పదే చేస్తోందన్ని అదానీ గ్రూప్ ప్రతినిధి ఒకరు స్టాక్ ఎక్స్చేంజీలకు ఇచ్చిన సమాచారంలో తెలిపారు. ఇదే సమయంలో... తమ వ్యాపారాలన్నీ చట్టాలకు లోబడే జరుగుతున్నాయని, వాటికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తూనే ఉన్నామని, పారదర్శకంగానే ముందుకు వెళ్తున్నామని, తమ కంపెనీలకు ఏ వ్యక్తితోనూ వాణిజ్య పరమైన సంబంధాలు లేవని అదానీ గ్రూప్ తెలిపింది. దీంతో... పరోక్షంగా మాధబి వురి ని ఉద్దేశించి అదానీ గ్రూప్ ఈ వ్యాఖ్యలు చేసిందని అంటున్నారు.



# నేడు దేశవ్యాప్తంగా వైద్య సేవల నిలిపివేత

● ప్రకటించిన ది ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ● నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
● పోలీస్ విభాగంలో విపత్తుల నిర్వహణ బృందంలో వాలంటీర్‌గా గుర్తింపు

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలి దారుణ హత్యపై రెసిడెంట్ డాక్టర్లు తీవ్రంగా స్పందించారు. సోమవారం దేశవ్యాప్తంగా కొన్ని రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫోర్డా (ది ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్) తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం.. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు లేఖను పంపించింది. ఆర్జీ కార్ మెడికల్ కళాశాల వైద్యులకు మద్దతుగా ఈ చర్యను చేపట్టినట్లు ప్రకటించింది.జూనియర్ వైద్యురాలి దారుణ హత్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫోర్డా నిన్న కేంద్రాన్ని డిమాండ్ చేసింది. ఇందుకు 24 గంటల డెడ్లైన్ ఇచ్చింది. లేకపోతే ఆస్పత్రుల్లో సేవలను నిలిపివేస్తామని హెచ్చరించింది. దౌర్జన్యాలకు గురైన తమ వారికి న్యాయం జరగాలని పేర్కొంది. దీనికి రాజకీయ రంగు వులిమి ప్రతికూల కోణంలో చూడొద్దని అభ్యర్థించింది. అన్ని వర్గాలు వైద్యులకు మద్దతు ఇవ్వాలని కోరింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలో ఓ జూనియర్ వైద్యురాలు దారుణ హత్యకు గురయ్యారు. ఆమెపై లైంగిక దాడి చోటుచేసుకున్నట్లు ప్రాథమిక శవపరీక్షలో నిర్ధారణ అయింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం రాత్ర విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఆమె మర్మాంగాలు, నోరు, కళ్ల నుంచి రక్తస్రవం జరిగినట్లు శవపరీక్షలో తేలింది. శరీరంపై వివిధ చోట్ల గాయాలు కనిపించాయి. ఆమెపై హత్యాచారం జరిగినట్లు పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక తేల్చింది. మరోవైపు పోలీసులు ఈ కేసులో ఇప్పటికే ఓ పౌర వాలంటీర్ను అరెస్టు చేశారు. హత్యా స్థలంలో దొరికన ఓ బ్లూటూత్ ఆధారంగా అతడిని అదువులోకి తీసుకొని హంతకుడిగా నిర్ధరించారు. ఈ కేసులో సంజయ్ రాయ్ అనే వ్యక్తిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. అతడు పోలీసులకు అనుబంధ వాలంటీర్గా పనిచేస్తున్నాడని తేలింది. పోకిరి చేష్టలతో స్థానికులకు ఎప్పుడూ ఇబ్బంది కలిగించేవాడని తెలిసింది. అతడు వుట్టినప్పటి నుంచి తనకు కష్టాలు మొదలయ్యాయని నిందితుడి తల్లి చెప్పడం గమనార్హం.దక్షిణ కోల్కతాలోని శంభునాథ్ పండిట్ వీధిలో ఉండే సంజయ్.. స్థానిక పోలీస్ విభాగంలో విపత్తుల నిర్వహణ బృాఎందంలో వాలంటీర్గా చేరాడు. అప్పటి నుంచి ఓ పోలీసు ఉన్నతాధికారికి పీఏగా పనిచేస్తున్నానంటూ చెలామణి అయ్యేవాడు. కొందరికి మాత్రం హోంగార్డుగా పరిచయం చేసుకునేవాడు. నగరంలోని ఓ పోలీసు బెటాలియన్ వద్ద ఎక్కువగా కనిపించేవాడు. ఈ క్రమంలోనే ఆర్జీ కర్ ఆసుపత్రి చెక్పోస్టు వద్ద బాధ్యతలు అప్పగించారు. వాలంటీర్గా పనిచేస్తూనే మధ్యవర్తిగా పనిచేసేవాడని సమాచారం.

**అశ్లీలతకు బానిసై..:** పోలీసుల దర్యాప్తులో మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతడి మొబైల్లో అభ్యంతరకర ఫొటోలు, వీడియోలు గుర్తించిన అధికారులు.. అశ్లీలతకు బానిసై ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధరించారు. అంతేకాకుండా మహిళా సహోద్యోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తించినట్లు తేలింది. ఈ విషయాలన్నీ నిజమేనని దర్యాప్తు అధికారుల ముందు నిందితుడు అంగీకరించాడు. దర్యాప్తు సమయంలో ఎటువంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయకపోగా.. తనను ఉరితీయాలనుకుంటే.. తీయండి.. అంటూ ఎదురుచెప్పడం గమనార్హం.మరోవైపు స్థానికంగానూ పోకిరీ చేష్టలతో ఇబ్బంది కలిగించేవాడని తెలిసింది. ఇదే విషయంపై నిందితుడి తల్లి స్పందిస్తూ.. సంజయ్కు జన్మనిచ్చినప్పటి నుంచి కష్టాలు మొదలయ్యాయని వాపోయారు. కానీ, ఇటువంటి దుశ్చర్యకు పాల్పడతాడని మాత్రం అనుకోలేదని, ఇది నమ్మశక్యంగా లేదన్నారు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆస్పత్రిలో ఉద్యోగుల రక్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# రష్యా భూభాగంలో మా దళాల దాడి నిజమే

## అంగీకరించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి



మాస్కో : రష్యాలోని కస్క్ ప్రాంతంలో తమ దళాలు ముందుకు దూసుకెళుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తొలిసారి అంగీకరించారు. తన ప్రసంగంలో ఆక్రమణదారు భూభాగంలోకి తమ సైన్యం పోరాటాన్ని బదిలీ చేసిందని వ్యాఖ్యానించారు.

ఉక్రెయిన్ ఈ ఆపరేషన్ మొదలుపెట్టిన ఐదు రోజుల తర్వాత జెలెన్స్కీ నుంచి ధ్రువీకరణ రావడం గమనార్హం. ఈ ఎదురుదాడి మొదలైన నాటి నుంచి రష్యా సరిహద్దుల వద్ద తమ ప్రజల నివాసాలు ఖాళీ చేయించి.. సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ఇవాళ తెల్లవారుజామున ఉక్రెయిన్ రాజధాని కీవ్, సన్నీ ప్రాంతంపై రష్యా విమానాలు బాంబు దాడులు చేశాయి. వీటిల్లో 35 ఏళ్ల ఓ వ్యక్తి, నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. జెలెన్స్కీ ప్రసంగిస్తూ ఉక్రెయిన్ యోధులకు ధన్యవాదాలు తెలిపారు. తమ సీనియర్ మిలటరీ కమాండర్ ఒలక్సాండర్ సిరిస్కీతో చర్చించి రష్యాలో ఆపరేషన్కు తుదిరూపు తెచ్చినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్ న్యాయం సాధించగలదు, దురాక్రమణదారుకు సమాధానం చెప్పగలదు అని దీంతో తేలిందన్నారు. తాజాగా ఉక్రెయిన్ దళాలు సరిహద్దు పట్టణాన్ని స్వాధీనం చేసుకొనేంత దగ్గరగా వెళ్లాయి. ఇది రష్యా భూభాగంలో 6 మైళ్ల లోపల ఉంటుంది. ఇక్కడి నుంచి 76 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారని రష్యా ప్రభుత్వ మీడియా టాస్ పేర్కొంది. ఆ దేశ నేషనల్ కౌంటర్ టెర్రరిజం విభాగాన్ని ఇక్కడ రంగంలోకి దింపారు. కస్క్, బెల్గొరోడ్, బ్రియాన్స్క ప్రాంతాల్లో ప్రజల సంచారాన్ని, ఫోన్ల వినియోగాన్ని నిషేధించారు. దాదావు 1,000 ఉక్రెయిన్ సైనికులు, ట్యాంకులు, ఇతర సాయుధ దళాలు మంగళవారం ఈ ప్రాంతంలోకి ప్రవేశించాయని రష్యా ఆరోపిస్తోంది. ఉక్రెయిన్ సైనికుల దాడులతో నైరుతి రష్యాలోని కస్క్ ప్రాంతంలో పరిస్థితులు భీకరంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్రిక్తతల నేపథ్యంలో కస్కో ఆత్యయిక స్థితి విధిస్తున్నట్లు రష్యా నిన్న ప్రకటించింది. ఆ ప్రాంతంలో ఉక్రెయిన్ సైనికులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అదనపు బలగాలను తరలిస్తున్నట్లు తెలిపింది.

## గడువుకు ముందే భోగాపురం ఎయిర్‌పోర్ట్ పూర్తి



విశాఖ: భోగావురం విమానాశ్రయానికి ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే శక్తి ఉందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. భోగాపురం విమానాశ్రయ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. పనుల్లో పురోగతిని ప్రతి నెల ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. గత నెల నుంచి ఇప్పటి వరకు 4 శాతం పురోగతి ఉందని చెప్పారు. విమానాశ్రయ పనుల్లో ఇప్పటి వరకు 36 శాతం పూర్తయ్యాయని తెలిపారు. నిర్మాణాన్ని గడువు కంటే ముందే పూర్తి చేస్తామని చెప్పారు. పనులు అనుకున్న సమయం కంటే వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## విశాఖ సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం

### రోగులకు తప్పిన ముప్పు

విశాఖపట్నం విశాఖపట్నంలోని సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆస్పత్రి భవనంలోని ఐదో అంతస్తులో ఉన్న అడ్మిషన్ బ్లాక్ లో ఈ ప్రమాదం చెలరేగినట్లు తెలిసింది. హుటాహుటిన అగ్ని మాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం ఫలించింది. మంటలు చెలరేగగానే అప్రమత్తం అయిన ఆస్పత్రి సిబ్బంది ఓపీలో ఉన్న పేషంట్స్ అందరినీ బయటకు పంపేసినట్లు తెలిసింది. ఇన్ పేషెంట్లుగా ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లుగా చెబుతున్నారు. ఏసీ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ అడ్మిన్ బ్లాక్ పక్కనే పేషెంట్స్ ఉన్న బ్లాక్ ఉంది. అటువైపు మంటలు అంటకుండా అగ్నిమాపకశాఖ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. విశాఖపట్నంలో ఇటీవలే మెడికవర్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆ ఘటన మర్చి పోక ముందే మరో ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం జరిగటం ఆందోళన కలిగిస్తోంది.



# ఎయిర్ పోర్టు నిర్మాణం పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయి

- భోగాపురం ఎయిర్ పోర్టు పనులు 36.6 శాతం పూర్తి : నెలరోజుల్లో 4.8 శాతం పనులు
- అనుకున్న సమయం కంటే ముందే పూర్తి చేసేందుకు అధికంగా అవకాశాలు
- నిర్మాణం పనుల పురోగతిపై ప్రతి నెలా సమీక్షిస్తాం
- ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే శక్తి యీ ఎయిర్ పోర్టుకే వుంది : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణిలతో కలసి పనుల పరిశీలన
- జి.ఎం.ఆర్., ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిధులతో పనులపై కేంద్ర మంత్రి సమీక్ష
- రైల్వేజోన్ ఏర్పాటుకు కేంద్రం సానుకూలం - త్వరలో ఏర్పాటయ్యే అవకాశం: కేంద్ర మంత్రి వెల్లడి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జిల్లాలోని భోగావురం వద్ద నిర్మాణం జరుగుతున్న అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం పనులు జరుగుతున్న తీరును బట్టి అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తిచేయగలమనే నమ్మకం తమకుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు చెప్పారు. వాస్తవానికి డిశంబరు 2026 నాటికి యీ ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తికావలసి వున్నప్పటికీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ఇటీవల భోగావురం ఎయిర్ పోర్టు పర్యటనకు వచ్చినవుడు నిర్ణీత గడువుకంటే ఆరు నెలలు ముందుగా జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని గడువు విధించారని ఆ సమయానికే పూర్తిచేసే దిశగా వేగవంతంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవితో కలసి ఆదివారం భోగావురం ఎయిర్ పోర్టు నిర్మాణ



ప్రాంతాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. జి.ఎం.ఆర్. గ్రూపు డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ ఐ.ప్రభాకరరావు వారికి పనుల పురోగతిని వివరించారు. కేంద్ర రాష్ట్ర మంత్రులు ముందుగా ఎయిర్ పోర్టు టెర్మినల్ భవనం వద్దకు చేరుకొని పనులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం టెర్మినల్ భవనం మొదటి అంతస్థుపైకి వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను తెలుసుకున్నారు.

ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటిసి) టవర్ నిర్మాణం పనులను కూడా మంత్రులు పరిశీలించారు. అనంతరం రన్ వే నిర్మాణాన్ని పరిశీలిస్తూ ఎల్ అండ్ టి సంస్థ ప్రాజెక్టు స్థలానికి చేరకున్నారు. అక్కడ నిర్మాణం పనులపై జి.ఎం.ఆర్. సంస్థ ప్రతినిధులు ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నిర్మాణం పనుల పురోగతిని వివరించారు. ప్రతి నెలా పనుల ప్రగతిని సమీక్షించి ప్రజలకు వివరిస్తామని స్పష్టంచేశారు. ఎయిర్ పోర్టు పనులు ఆగష్టు 11 నాటికి 36.6 శాతం పూర్తయ్యాయని మంత్రి వెల్లడించారు. గత నెల జూలై 11 నాటికి 31.8 శాతం పనులు పూర్తికాగా గత నెల రోజుల్లో అదనంగా 4.8 శాతం పనులు జరిగాయని చెప్పారు. భారీవర్షాలు నిరంతరాయంగా కురుస్తున్న సమయంలోనూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనులు నిరాటంకంగా జరపడం వల్ల పనుల్లో యీ ప్రగతి సాధ్యమైందని పేర్కొంటూ జి.ఎం.ఆర్.సంస్థ ప్రతినిధులను, ఎల్ అండ్ టి ప్రతినిధులను మంత్రి అభినందించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యీ ఎయిర్ పోర్టు పనులు అనుకున్న సమయానికంటే ముందుగా పూర్తిచేసేందుకు ప్రత్యేక దృష్టి సారించి కృషిచేస్తున్నాయని చెప్పారు. వాస్తవానికి ముందు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం యీ సమయానికి 20శాతం పనులు పూర్తికావలసి వుండగా నేడు 36.6 శాతం పూర్తికావడం జరిగిందన్నారు.

ఎయిర్ పోర్టు నిర్మాణంలో ముఖ్యమైన ఎర్త్ వర్క్ పనులు గత నెలలో 97.1శాతం జరుగగా నేటికి 98శాతం పూర్తయినట్టు చెప్పారు. రన్ వే పనులు గత నెల ఇదే సమయానికి 32శాతం పూర్తికాగా ఈరోజు నాటికి 38.67శాతం పూర్తయినట్టు తెలిపారు. టాక్సీవే పనులు గత నెలలో 16.7 శాతం జరగగా, ఈరోజు నాటికి 20.78శాతం పూర్తయినట్టు పేర్కొన్నారు. టెర్మినల్ భవనం పనులు గత నెలలో 22.5 పూర్తికాగా ఈరోజుకు 27.2 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఏటిసి నిర్మాణం పనులు గత నెలలో 25.58శాతం పూర్తికాగా నేడు 30.69శాతం పూర్తయినట్లు చెప్పారు. సబ్ స్టేషన్లు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు వంటి నిర్మాణాలు 6 నుంచి 12 శాతం మేరకు పూర్తయినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చేశక్తి భోగావురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వుందని తాను బలంగా నమ్ముతున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు. అందుకే దీనికి అంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పనులు చేయించిన స్ఫూర్తితోనే యీ ఎయిర్ పోర్టు పనులను కూడా శరవేగంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతం తమకు ఆదరించి ఎంతో గొప్ప విజయాన్ని అందించిందని, యీ ప్రాంత ప్రజలు తమపై వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ఇక్కడి ప్రాజెక్టులకు అధికంగా ప్రాధాన్యత ఇస్తామని ఇటీవల భోగావురం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు చెప్పారని మంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశంలో యీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఆర్.సి.ఎస్. ఉడాన్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, యీ పథకం ద్వారా మనదేశ పౌరవిమానయాన రంగం ప్రపంచంలోనే ఉన్నతస్థాయికి వెళ్లే అవకాశం ఉందని కేంద్ర పౌరవిమానయాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఏ రంగంలోనూ లేనివిధంగా యీ రంగంలో 16శాతం వృద్ధిరేటు నమోదవుతోందన్నారు. నవీ ముంబాయి, నోయిడా వద్ద నిర్మిస్తున్న కొత్త ఎయిర్ పోర్టులను వచ్చే ఏప్రిల్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో పౌరవిమానయాన రంగంలో గణనీయమైన పురోగతి సాధిస్తామన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టుల వసతులను గణనీయంగా పెంచేందుకు తమ మంత్రిత్వశాఖ కృషి చేస్తుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. మన రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా మూలపేట, దగదర్తి, నాగార్జున సాగర్, కుప్పం ఎయిర్ పోర్టులతో పాటు అనంతపూర్, ఒంగోలులో కూడా కొత్త ఎయిర్పోర్టులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వున్నాయని, వీటిని పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా మరో ఎయిర్ పోర్టు లేదని, కొత్తగూడెం, అదిలాబాద్, వరంగల్ వంటి ప్రాంతాల్లో నిర్మాణానికి ప్రతిపాదనలు పరిశీస్తామన్నారు. విశాఖలో రైల్వే జోన్ అతి త్వరలో ఏర్పాటు కానుందని తాను భావిస్తున్నట్టు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు.

రైల్వే శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విశాఖ నగరంలో ఇచ్చేందుకు ప్రతిపాదించిన 52 ఎకరాల స్థలం ఎంతో అనువుగా వుందని, రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం సానుకూలంగా వుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర అధికారులు సంయుక్తంగా సమావేశమై రైల్వే జోన్ ఏర్పాటుకు ఇచ్చిన స్థలాన్ని పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టారని, త్వరలోనే విశాఖ రైల్వేజోన్ పనులు ప్రారంభమవుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు యీ విషయమై రైల్వే మంత్రితో చర్చలు జరిపామన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణ ప్రాంతం వద్ద కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిశారు. యీ పర్యటనలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జి.ఎం.ఆర్. గ్రూపు డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ ఐ.ప్రభాకరరావు, జిఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ సి.ఇ.ఓ. మన్మోయ్ రాయ్, ప్రాజెక్టు హెడ్ (కార్పొరేట్ రిలేషన్స్) బి.హెచ్.ఏ. రామరాజు, చీఫ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుంది

- మా హయాంలో ఉచిత పంటల బీమా అమలు
- చంద్రబాబుపై వైఎస్ జగన్ విమర్శల ట్వీట్లు



అమరావతి : ఏపీ రైతుల పట్ల చంద్రబాబు నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో రైతులకు నష్టం వాటిల్లుతుందని ఆరోపించారు. రైతు బాగుంటేనే .. రాష్ట్రం బాగుంటుందని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబుకు ఆదివారం ఎక్స్ వేదిక ద్వారా సూచించారు. 2023-24 ఖరీఫ్ సీజన్కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదు. దీనివల్ల రైతులకు ఉచిత పంటల బీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. మా ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా ఏప్రిల్-మే నెలలో చెల్లించి నష్టపోయిన రైతులను జూన్లో ఆదుకున్నాం. ఖరీఫ్ పంట వేసే సమయానికి రైతులపై పైసా భారంపడకుండా ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి సమర్థవంతంగా అమలు చేశామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన వెంటనే కేంద్రం కూడా వెంటనే తన వాటా కూడా విడుదలచేస్తుంది. ఇది జరిగిన సుమారు 30 రోజుల్లోగా బీమా కంపెనీ పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు గతంలో ఎన్నడూలేని విధంగా రూ.7,802 కోట్లు అందించి అండగా నిలిచి, దేశంలో పలు రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. ఈ సంవత్సరం కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరువు వల్ల పంటల దెబ్బతినే ప్రమాదం నెలకొంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా మేలుకుని వెంటనే ఉచిత పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. **సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాలి..** రైతుకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా సొమ్ము ఏటా రూ.20వేలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొన్నారు. మీరిచ్చే పెట్టుబడి సహాయం కోసం రైతులంతా ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ దాదావు పూర్తికావొస్తున్నా ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ప్రకటనా లేదని జగన్ ఆరోపించారు. మా ప్రభుత్వ హయాంలో కోవిడ్తో ప్రపంచ ఆర్థికవ్యవస్థలన్నీ కుదేలైనా క్రమం తప్పకుండా రైతులకు రైతు భరోసా అందించాం. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సీజన్లో రైతు భరోసా చెల్లించాం.

# అమెరికా వెళ్లే యువతకు మంచి అవకాశాలు

- అగ్రరాజ్యంలో స్థిరపడిన ప్రవాసాంధ్రులు తిరిగి రావాలి
- రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలి
- కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు: అమెరికాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులు తిరిగి వచ్చి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. గుంటూరులోని ఫాంగ్ టెక్ ల్యాబ్ ఐటీ ట్రైనింగ్ సెంటర్ను ఆయన ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు జాగర్లమూడి వెంకట్ ట్రైనింగ్ సెంటర్ వివరాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. అమెరికా వెళ్లాలనుకునే యువతకు ఐటీ రంగంలో మరింత నైపుణ్యంతో కూడిన కోచింగ్ అందించేందుకు ఈ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సరైన గైడెన్స్ లేక అమెరికా వెళ్లిన విద్యార్థులు పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సంస్థలో శిక్షణ తీసుకుని వెళ్తే అమెరికాలో బ్బందులు పడాల్సిన అవసరం ఉండదన్నారు.

# నైరుతి రుతుపవనాలతో వర్షాలే.. వర్షాలు

**దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి కొమోరిన్ ప్రాంతం వరకు కొనసాగుతున్న ద్రోణి ప్రభావం**



అమరావతి.. నైరుతి రుతుపవనాలతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. రుతుపవనాలకు తోడు నిన్నటి ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి కొమోరిన్ ప్రాంతం వరకు కొనసాగుతున్నది. దీని ప్రభావంతో ఆదివారం నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఏపి, తెలంగాణలో మరో మూడు నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం : సోమవారం, మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్: ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు, బలమైన గాలులు గంటకు -40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది. మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు, బలమైన గాలులు గంటకు -40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది. రాయలసీమ: ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు, బలమైన గాలులు గంటకు -40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది. మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు మరియు బలమైన గాలులు గంటకు -40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

# ఆర్టీసిలో ఖాళీలు భర్తీ చేయాలి

- బస్సులు సంఖ్యపెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి
- కారుణ్య నియామకాలు తప్పని సరి చేయాలి
- ఆర్టీసి ఇ.యు రాష్ట్ర కార్యవర్గసమావేశంలో నిర్ణయాలు
- రాష్ట్రనాయకులు పలిశెట్టి దామోదరరావు, జి.వి.నరసయ్య విజ్ఞప్తి

విజయవాడ ... ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేసిన అనంతరం గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క కారుణ్య నియామకాలు తప్ప ఏ కేటగిరిలోను ఒక్క ఉద్యోగిని కూడా నియమించు కొనేందుకు అనుమతులు ఇవ్వలేదు,అలాగే బస్సులు కొనుగోలుకు కూడా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందలేదు. కావున ఈ ప్రజారవాణాని ప్రజలకు మరింతచేరువ చేసేందుకు,పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా బస్సులసంఖ్యపెంచడమేకాకుండా ప్రస్తుతం ఏపిపిటిడి(ఆర్టీసి)లో డ్రైవర్లు,కండక్టర్లు,గ్యారేజ్ సిబ్బంది మరియు ఇతర కేటగిరీలలో సుమారు పదివేలు పోస్టులవరకు ఖాళీలు ఉన్నందున ఆఖాళీలను భర్తీచేసుకొనేందుకు,కొత్త బస్సులు కొనేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వ తరువున అందించేలా సోమవారం జరగబోవు ముఖ్యమంత్రి గారి రివ్యూలో నిర్ణయాలు తీసుకొని ఆర్టీసి ఆదుకోవాలని గౌః ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి,రవాణ మంత్రి. రాంప్రసాద్ రెడ్డిగారికి ఏపిపిటిడి (ఆర్టిసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్రప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య విజ్ఞప్తి చేసారు. ఆదివారం విజయవాడలో ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గసమావేశంలో ఆర్టీసిలో ఖాళీలు



భర్తీకి,కొత్తబస్సులు కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని తీర్మానించారు. ఇప్పటికే ఆర్టీసిలో ఉన్న సమస్యలు,పిటిడి(ఆర్టీసి) ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గౌఃరవాణామంత్రి గారిని రెండు దఫాలుగా కలసి లేఖలు ఇచ్చామని దీనిపై రవాణా మంత్రి స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామిఇచ్చారని దామోదరరావు తెలిపారు.

## రాజమహేంద్రవరంలో ఎన్టిఆర్ పేరిట
# తెలుగు విశ్వవిద్యాలయం

- ముఖ్యమంత్రికి విన్నవించిన పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ
- తెలుగు విశ్వవిద్యాలయానికి రూ.50 కోట్లు మంజూరు అభినందనీయం
- ఎన్టిఆర్ మానస పుత్రికగా ఆవిర్భవించిన తెలుగు విశ్వవిద్యాలయం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రూ.50 కోట్లు మంజూరు చేయాలని నిర్ణయించటం అభినందనీయ మని పద్మభూషణ్ అచార్య లక్ష్మి ప్రసాద్ పేర్కొన్నారు. విశ్వ హిందీ పరిషత్తు అధ్యక్షుని హోదాలో అమెరికా పర్యటనలో ఉన్న యార్లగడ్డ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో చంద్రబాబు నాయిడు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేస్తూ రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి, దానికి మూర్తిభవించిన తెలుగుదనంగా నిలిచే దివంగత నందమూరి తారక రామారావు పేరు పెట్టాలని విన్నవించారు. సమైఖ్య రాష్ట్రంలో ఎన్టిఆర్ మానసపుత్రికగా తెలుగు విశ్వవిద్యాలయం ఆవిర్భవించిందని, దానికి కులపతిగా కూడా ఆయనే వ్యవహరించారని గుర్తు చేసుకున్నారు. తెలుగు, అంబేద్కర్ యూనివర్సిటీలు రాష్ట్రంలో ఏర్పటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవటం శుభపరిణామమని అచార్య యార్లగడ్డ తెలిపారు. ఈ విశ్వవిద్యాలయాలను రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకో లేకపోవడం వల్ల ఇక్కడి విద్యార్థులు చాలా నష్టపోయారని, చంద్రబాబు నాయిడు దానిని సరిదిద్దుతూ తీసుకున్న తాజా నిర్ణయం తెలుగు భాసాభిమానులకు ఆనందదాయకమన్నారు. నాటి గోదావరి వుష్కరాల చివరి రోజున రాజమండ్రలో జరిగిన ఉత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజమండ్ర పేరును రాజమహేంద్రవరంగా మారుస్తామని, తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాజమండ్రలో ఏర్పాటు చేస్తామని చెప్పారని గుర్తు చేసారు. రాజమండ్రలో తెలుగు విశ్వవిద్యాలయానికి 35 ఎకరాలు భూమి, తగిన భవనాలు కూడా అందుబాటులో ఉన్నాయని అచార్య యార్లగడ్డ వివరించారు.

## పంద్రాగస్టు వేళ..
## నాందేడ్- శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడపనుంది. నాందేడ్ నుంచి శ్రీకాకుళం రోడ్ వరకు రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆగస్టు 14న నాందేడ్-శ్రీకాకుళం రోడ్ (07487) మధ్య ప్రత్యేక రైలు నాందేడ్లో బుధవారం మధ్యాహ్నం 2గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12గంటలకు శ్రీకాకుళం రోడ్కు చేరుకోనుంది.

అలాగే ఆగస్టు 15న శ్రీకాకుళం రోడ్-నాందేడ్ (07488)ప్రత్యేక రైలు గురువారం సాయంత్రం 5గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 3.25గంటలకు నాందేడ్కు చేరుకోనుంది. థర్డ్ ఏసీ, స్లీపర్ కోచ్లు మాత్రమే ఉండే ఈ రైలు ముద్కేడ్, ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్ర, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, సింహాచలం నార్త్, పెందుర్తి, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనుంది.

# రాజీవ్ స్వగృహ సముదాయానికి ఆరంభం ఎప్పటికి?

- 4 బ్లాకుల్లో డబుల్, సింగిల్ రూంలుగా 280 ఇళ్ల నిర్మాణం
- సామాన్యులు డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నా నేటికీ పూర్తికాని వైనం
- 90 శాతం పనులను పూర్తి చేసినా జగన్ పాలనలో పడకేసిన వైనం
- పల్నాడు జిల్లా ఏర్పాటుతో పలు కార్యాలయాలకు కేటాయింపు
- వసతులు కల్పించక పోవటంతో అద్దెభవనాలకు తరలింపు
- ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేసి ఇవ్వాలంటున్న నరసారావుపేట లబ్దిదారులు



నరసారావుపేట మేజర్ న్యూస్: పేదలకు ఇళ్లు నిర్మించేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ స్వగృహ సముదాయాన్ని తీసుకొచ్చింది. నరసరావుపేట లింగంగుంట్లలో 9 ఎకరాల విస్తీర్ణంలో 2009లో రాజీవ్ స్వగృహ సముదాయానికి శ్రీకారం చుట్టింది. 4 బ్లాకుల్లో డబుల్, సింగిల్ రూంలు కలిపి 280 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కార్పొరేషన్ నిబంధనలకు అనుగుణంగా సామాన్యులు డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గృహాలను అపార్ట్మెంట్ తరహాలో నిర్మించడం, చదరవు అడుగులు తక్కువగా ఉన్నాయనే తదితర కారణాలతో లబ్ధిదారులు తీసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో 2014లో ఆర్థిక సమస్యలతో ఈ రాజీవ్ స్వగృహ సముదాయం పనులు ఆగిపోయాయి. అప్పటికే 90 శాతం పనులను పూర్తి చేశారు. ఆ తర్వాత 2019లో గద్దెనెక్కిన జగన్ సర్కార్ వీటిని పట్టించుకోలేదు. జిల్లాల విభజన తర్వాత నరసరావుపేట కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటైంది. సొంత భవనాలు అందుబాటులో లేక పలు ప్రభుత్వ కార్యాలయాలను రాజీవ్ స్వగృహ సముదాయంలో ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. గదులను వివిధ శాఖలకు కేటాయించారు. అయితే విద్యుత్, నీటి సరఫరా లేకపోవడంతో అక్కడ కార్యాలయాలను నిర్వహించలేమని అధికారులు చేతులెత్తేశారు. 10 రోజులు తిరగకముందే అద్దె భవనాల్లోకి వెళ్లిపోయారు. నాటి నుంచి ఈ గృహ సముదాయాన్ని అలాగే వదిలేశారు. పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. పర్యవేక్షణ లేకపోవడంతో తలువులు, కిటికీల్లో ఇనుప రాడ్లు, పైవులు దొంగలు ఎత్తుకెళ్లారు. కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం ఎదురుగానే ఉన్నా ఈ గృహ సముదాయం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పగలు, రాత్ర తేడా లేకుండా యువత ఈ సముదాయంలో మద్యం, గంజాయి తాగుతూ పరిసర ప్రాంత వాసులకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా రాజీవ్ స్వగృహ సముదాయం ప్రారంభించిన సమయంలో లింగంగుంట్ల శివారు గ్రామంగా ఉండేది. జిల్లా ఏర్పాటు కావడం, కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ఇక్కడికే రావడంతో ఈ ప్రాంతంలో ఇళ్లకు, భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. మంచి డిమాండ్ ఉన్న ప్రాంతంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన ఈ గృహాలను ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన గృహాలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవాలని కోరుతున్నారు. మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించడమా, లేదా ఆసక్తి ఉన్న లబ్ధిదారులకు కేటాయించడమా అనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తెలిపారు. రాజీవ్ స్వగృహాలను 2009లో కట్టారు. అయితే అప్పట్లో మాకు అపార్టుమెంట్లు వద్దు అంటూ చాలా మంది ముందుకు రాలేదు. అప్పటి నుంచి ఇవి నిరుపయోగంగా ఉన్నాయి.

# తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసారు

- అమర్ రాజావిషయంలో సీఎం తగని మాటలు
- పెట్టుబడులకు అమరరాజాను ఒప్పించేందుకు కష్టపడ్డాం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీసేలా సీఎం మాట్లాడవద్దని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. భారాస హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులకు అమరరాజాను ఒప్పించేందుకు కష్టపడ్డామని చెప్పారు. రూ.9500 కోట్ల పెట్టుబడులకు ఆ సంస్థ ముందుకొచ్చిందన్నారు. రాజకీయ విభేదాలతో తెలంగాణకు నష్టం జరగకూడదని చెప్పారు. కార్నింగ్ ప్లాంట్, అమరరాజా కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందనడం సీఎం మానేయాలని వ్యాఖ్యానించారు. **యూట్యూబ్ మాజీ సీఈవో మృతికి సంతాపం..** యూట్యూబ్ మాజీ సీఈవో సుశాన్ వొజ్కికి మరణవార్త చాలా బాధ కలిగించిందని కేటీఆర్ అన్నారు. అత్యంత డైనమిక్గా ఉండే వొజ్కికి ఎంతో తెలివైన వారని.. ఆమెతో పలు సందర్భాల్లో మాట్లాడటం ద్వారా చాలా నేర్చుకున్నానని తెలిపారు. వొజ్కికి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# సర్వత్ర చర్చనీయాంశం

# అడల్టరీ

## వివాహేతర సంబంధానికి నిర్వచనం

## తెలుగు రాష్ట్రాల్లో అడల్ట్ వ్యవహారం వైరల్

*తాజాగా తెలుగు రాష్ట్రాల్లో అడల్టరీ సర్వత్ర చర్చ నియంశంగా మారింది. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను కుటుంబ వ్యవహారం అనేక మలుపులు తిరిగుతూ తమనుపట్టించుకోవడం లేదని భార్య కుమార్తెలు ఆరోపణలు నుంచి చివరికి శ్రీను స్నేహితురాలిగా చెప్పుకున్న మాధురిచాలా హాట్ కామెంట్స్ చేసేస్ధాయికి చేరింది. పైగా ఇద్దరికీపెళ్లి అయిందని వారికి విడాకులు ఇవ్వకుండా కలిసి ఉండటం ఎలా కుదురుతుందని మీడియాప్రశ్నిస్తే ఆమె చెప్పిన సమాధానికిఅందరి మైండ్ బ్లాంక్ అయింది. ఇద్దరం మంచి స్నేహితులమని, ఆయనతనకో గైడ్, ఫిలాసఫర్ అని చెపుతునే తమని సహజీవనం కాదంటునే పెళ్లికాని వాళ్లు చేస్తే సహజీవం అని అదే పెళ్లి అయిన వాళ్లు చేస్తే అడల్టరీ అంటూ చెప్పుకు రావటంతోఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇంతకీఈ దివ్వెలమాధురీ చెబుతున్న అడల్టరీ అంటే ఏమిటి ? అంటూ నెటిజన్లుగూగుల్ చేస్తున్నారు. అయితే దీనికి వేర్వేరు డిక్షనరీలు వేర్వేరు అర్థాలు చెబుతున్నప్పటికీ వివాహేతర సంబంధానికి రిలేటెడ్గానే ఉన్నాయి. పెళ్లైనమహిళ, పురుషుడు కలిసి ఉండటాన్నే అడల్టరీ గా చెబుతున్నాయి. భాష ప్రకారం చూస్తేఅడల్టరీని వివాహేతర బంధంగానే చెప్పవచ్చు. మరిన్నివివరాలలోకి వెళితే...*

వైసీపీఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీ వ్యవహారంతో ఏమిటీ అడల్టరీ అనే ప్రశ్న తెరపైకివచ్చింది. ఈ సందర్భంగా ఇదిచట్ట సమ్మతమేనా ఇది నైతికమేనా అనేచర్చా మొదలైంది. ఈ సమయంలో అసలుఈ అడల్టరీ అంటే ఏమిటి? గతంలోఇలాంటి వ్యవహారంపై సుప్రీంకోర్టు ఏమని స్పందించిందనేది ఆసక్తిగామారింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అడల్టరీ శిక్షార్హమైన నేరం కాదు! అవును పెళ్లైన వ్యక్తి, వివాహం అయిన మరో మహిళతోశారీరక సంబంధం పెట్టుకోవడం శిక్షార్హమైన నేరం కాదని సుప్రీంకోర్టుగతంలో తీర్పునిచ్చింది. ఇండియన్ పీనల్ కోడ్ లోని అడల్టరీకిసంబంధించిన సెక్షన్ 497 రాజ్యాంగ విరుద్ధమని తెలిపింది. చీఫ్ జస్టిస్ దీపక్మిశ్రా, జస్టిస్ నారీమన్, ఏఎం ఖాన్ విల్కర్,డీవై చంద్రచూడ్, ఇందు మల్హోత్రాలతో కూడినబెంచి 2018 సెప్టెంబర్ లో ఈ మేరకుతీర్పు వెలువరించింది!

### సుప్రీంకోర్టు ఏం చెప్పింది ?

అలడ్టరీ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులోని ముఖ్యాంశాలు!:

ßß అడల్టరీ అనేది శిక్షార్హమైన నేరం కాదు. కానీ.. ఆ కారణంతో విడాకులు తీసుకోవచ్చు.

ßß అయితే ఈ వివాహేతర సంబంధం కారణంగా భాగస్వామి ఆత్మహత్యకు పాల్పడితే, దానికి సాక్ష్యం చూపించగలిగితే.. ఆత్మహత్యకు ప్రేరేపించిన కారణంగా కేసు నమోదు చేయొచ్చు.

ßß అడల్టరీ వల్ల దాంపత్యం అసంతృప్తికి కారణం కావడం లేదు.. అసంతృప్తితో కూడిన దాంపత్యమే ఈ పరిస్థితికి దారి తీస్తుంది.

ßß భార్యను భర్త తన ఆస్తిగా భావిస్తూ, మహిళల ఆత్మగౌరవానికి విఘాతం కలిగించడానికి సెక్షన్ 497 కారణమవుతోంది.. ఇది కాలం చెల్లిన నిబంధన! ఇదే సమయంలో... వివాహ వ్యవస్థకు ముగింపు పలికే తప్పుడు చర్యగా కూడా అడల్టరీని బెంచ్ అభివర్ణించింది.

వివాహితులైన వారు ఇష్ట పూర్వకంగా వివాహేతర సంబంధం పెట్టుకుంటే.. అది నేరం కాదు అని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇష్ట పూర్వక సంబంధాలైనప్పటికీ దీన్ని విడాకులకు కారణంగా చూపించవచ్చని తెలిపింది.







### నైతికంగా దిగజారుడే!

**తాముకలిసి ఉండటం.. శారీరక సంబంధం కొనసాగించడాన్ని అడల్టరీగా చెప్పుకుని.. చట్ట పరంగా సమస్యలులేకుండా మాధురీ, దువ్వాడ శ్రీను చూసుకుంటున్నారు. కానీ నైతికంగా చూస్తేఇద్దరికీ వేర్వేరు కుటుంబాలు ఉన్నాయి. అయినా వీరిద్దరూ ఇలా చేయడం విలువలతోకూడిన మన సమాజం నైతికంగానేరం చేసినట్లే భావిస్తుంది.**

ప్రస్తుతం బాధిత భార్య కేసు పెడితే ఆమె భర్తను అయిదేళ్లపాటు జైలుకు పంపే అవకాశముంది.

ఇద్దరికీ సమాన పాత్ర ఉన్నపుడు, ఇద్దరూ సమానమైనపుడు 497 సెక్షన్ చట్టబద్ధంకాదని కోర్టు వ్యాఖ్యానించింది.

అది కాలం చెల్లిన చట్టమని అభిప్రాయపడింది. ఈ చట్టం వల్ల మహిళల సమానత్వానికి భంగం వాటిల్లుతుందని పేర్కొంది.

మగవాళ్లు ఇక మోసగాళ్లు కాదు.. మహిళలు బాధితులూ కారు

పురుషుడి అనుమతితోనే లైంగిక చర్య జరిగినంత మాత్రాన దాన్ని నేరంగా పరిగణించలేమనడం అసంబద్ధమని పేర్కొంది.

లైంగిక నిర్ణయాల్లో మహిళల ఇష్టాయిష్టాల విషయంలో రాజీకి తావులేదు. ఇష్టపూర్వక శృంగారమనేది మహిళ హక్కు. ఈ విషయంలో ఆమెకు ఎలాంటి షరతులు పెట్టేందుకు వీలు లేదు.

ఇక పవిత్రత మాటకొస్తే అది కేవలం భార్యకే కాదు, భర్తకూ వర్తిస్తుందని అన్నారు.

ఈ కేసుల్లో కేవలం పురుషులనే శిక్షించలేరని జస్టిస్ ఇందు మల్హోత్ర అన్నారు.

### ప్రభుత్వంఏం చెప్పింది?

వివాహేతరసంబంధాలు అన్న పదం మరోసారివార్తల్లోకెక్కింది. వివాహేతర సంబంధాల చట్టంలో సవరణలు చేస్తే దాని వల్ల వైవాహికవ్యవస్థ పవిత్రత దెబ్బతింటుందని ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది. ఇటలీలోఉంటున్న ప్రవాస భారతీ–యుడు జోసెఫ్ షైన్ ఈ చట్టంపైసుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలుచేశారు. దానిలో ఆయన ఐపీసీలోని సెక్షన్497 క్రింద శిక్ష విధించే విషయంలో స్త్రీపురుషుల మధ్య వివక్ష ఎందుకనిప్రశ్నించారు. ఈ పిటిషన్‌పై ప్రతిస్పందిస్తూ ప్రభుత్వం,ఈ మార్పు చేస్తే అది వివాహ వ్యవస్థపవిత్రతను దెబ్బ తీస్తుందనీ, అది సమాజంపై దుష్ప్రభావం చూపిస్తుందని సుప్రీంకోర్టుకు తెలిపింది.


**విద్య వెంకట్,**
**తెలంగాణ బ్యూరో 9391618181.**


### వివాహేతర సంబంధాల చట్టం?

ప్రస్తుతవివాహేతర సంబంధాల చట్టం 150 ఏళ్ల నాటిది. ఐపీసీసెక్షన్ 497 దీనిని నిర్వచిస్తోంది. ఎవరైనాపురుషుడు మరో వివాహిత అయినమహిళతో, ఆమె అనుమతితో శారీరకసంబంధం పెట్టుకుంటే, దీనిపై ఆమె భర్త ఫిర్యాదుచేస్తే, ఈ చట్టం కిందఆ పురుషుణ్ని దోషిగా పరిగణించి అతనికి ఐదేళ్ల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండు శిక్షలూవిధించవచ్చు. అయితే,ఈ చట్టంలో ఉన్న ఒక మెలికఏమిటంటే, ఒక వివాహితుడు అవివాహితతోకానీ, వితంతువుతో కానీ శారీరక సంబంధం ఏర్పరచుకుంటే మాత్రం దానిని నేరంగా పరిగణించరు.





### సుప్రీంకోర్టు తీర్పులోని ముఖ్యాంశాలు

అడల్టరీఅనేది శిక్షార్హమైన నేరం కాదు . కానీ..ఆ కారణంతో విడాకులు తీసుకోవచ్చు. అయితేఈ వివాహేతర సంబంధం కారణంగా భాగస్వామి ఆత్మహత్యకు పాల్పడితే, దానికి సాక్ష్యం చూపించగలిగితే ఆత్మహత్యకు ప్రేరేపించిన కారణంగా కేసు నమోదు చేయొచ్చు. అడల్టరీవల్ల దాంపత్యం అసంతృప్తికి కారణం కావడం లేదు.. అసంతృప్తితో కూడిన దాంపత్యమే ఈ పరిస్థితికి దారితీస్తుంది. భార్యను భర్త తన ఆస్తిగా భావిస్తూ, మహిళల ఆత్మగౌరవానికి విఘాతం కలిగించడానికి సెక్షన్ 497 కారణమవుతోంది. ఇది కాలం చెల్లిననిబంధన! ఇదే సమయంలో వివాహవ్యవస్థకు ముగింపు పలికే తప్పుడు చర్యగా కూడా అడల్టరీని బెంచ్అభివర్ణించింది. వివాహితులైన వారు ఇష్ట పూర్వకంగావివాహేతర సంబంధం పెట్టుకుంటే అది నేరం కాదుఅని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇష్టపూర్వక సంబంధాలైనప్పటికీ దీన్ని విడాకులకు కారణంగా చూపించవచ్చని తెలిపింది.ప్రస్తుతంబాధిత భార్య కేసు పెడితే ఆమెభర్తను అయిదేళ్లపాటు జైలుకు పంపే అవకాశముంది. ఇద్దరికీసమాన పాత్ర ఉన్నపుడు, ఇద్దరూ సమానమైనపుడు 497 సెక్షన్ చట్టబద్ధంకాదని కోర్టు వ్యాఖ్యానించింది. అదికాలం చెల్లిన చట్టమని అభిప్రాయపడింది. ఈ చట్టం వల్లమహిళల సమానత్వానికి భంగం వాటిల్లుతుందని పేర్కొంది. మగవాళ్లు ఇక మోసగాళ్లు కాదు. మహిళలు బాధితులూ కారు పురుషుడి అనుమతితోనే లైంగిక చర్య జరిగినంత మాత్రానదాన్ని నేరంగా పరిగణించలేమనడం అసంబద్ధమని పేర్కొంది. లైంగికనిర్ణయాల్లో మహిళల ఇష్టాయిష్టాల విషయంలో రాజీకి తావులేదు. ఇష్టపూర్వక శృంగారమనేది మహిళ హక్కు ఈవిషయంలో ఆమెకు ఎలాంటి షరతులు పెట్టేందుకు వీలు లేదు.ఇక పవిత్రత మాటకొస్తే అది కేవలం భార్యకేకాదు, భర్తకూ వర్తిస్తుందని అన్నారు.ఈ కేసుల్లో కేవలం పురుషులనే శిక్షించలేరని జస్టిస్ ఇందు మల్హోత్ర అన్నారు. ప్రభుత్వంఏం చెప్పింది?వివాహేతర సంబంధాలు అన్న పదం మరోసారివార్తల్లోకెక్కింది. వివాహేతర సంబంధాల చట్టంలో సవరణలు చేస్తే దాని వల్ల వైవాహికవ్యవస్థ పవిత్రత దెబ్బతింటుందని ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లో పేర్కొంది.ఇటలీలోఉంటున్న ప్రవాస భారతీయుడు జోసెఫ్ షైన్ ఈ చట్టంపైసుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలుచేశారు. దానిలో ఆయన ఐపీసీలోని సెక్షన్497 క్రింద శిక్ష విధించే విషయంలో స్త్రీపురుషుల మధ్య వివక్ష ఎందుకనిప్రశ్నించారు.ఈ పిటిషన్పై ప్రతిస్పందిస్తూ ప్రభుత్వం,ఈ మార్పు చేస్తే అది వివాహ వ్యవస్థపవిత్రతను దెబ్బ తీస్తుందనీ, అది సమాజంపై దుష్ప్రభావంచూపిస్తుందని సుప్రీంకోర్టుకు తెలిపింది.



## ఒక్క తల్లి మాత్రమే అలా చెప్పగలరు : పాకిస్థాన్ మాజీ క్రికెటర్






పారిస్ ఒలింపిక్స్‌లో భారత స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా సిల్వర్ మెడల్ సాధించాడు. అయితే, పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ ఈ పోటీలో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. తన కుమారుడు రజతం సాధించడంపై తల్లి ఆనందం వ్యక్తం చేస్తూనే బంగారు పతకం సాధించిన నదీమ్ కూడా తనకు బిడ్డలాంటి వాడే అని అన్నారు. నీరజ్ చోప్రా తల్లి వ్యాఖ్యలపై పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం షోయబ్ అక్తర్ ఎక్స్ వేదికగా స్పందించాడు.

బంగారు పతకం సాధించిన అర్షద్ కూడా నా కుమారుడిలాంటివాడే. ఒక్క తల్లి మాత్రమే అలా చెప్పగలదు. ఇది అద్భుతమైన విషయం అని షోయబ్ అక్తర్ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. తన తల్లి మాట్లాడిన మాటలపై నీరజ్ చోప్రా ఇప్పటికే స్పందించాడు. మా అమ్మ గ్రామీణ వాతావరణంలో ఉంటుంది. సోషల్ మీడియా, టెలివిజన్లలో వచ్చే భారత్ – పాక్ సంబంధాల కార్యక్రమాల ప్రభావం ఆమెపై ఉండదు. ఆమె ఒక తల్లిగా మాత్రమే అభిప్రాయాన్ని వెల్లడించారు. మనస్ఫూర్తిగా మాట్లాడారు. తల్లి హృదయంతో అలా మాట్లాడింది. కానీ, కొందరికి వింతగా అనిపించింది. ఇంకొందరికి నచ్చింది అని నీరజ్ తెలిపాడు. నీరజ్తైనా నదీమ్ తల్లి కూడా అదే విధంగానే స్పదించారు. నీరజ్ కూడా నాకు కుమారుడివంటివాడే. క్రీడల్లో గెలుపోటములు సహజం అని పేర్కొన్నారు.

**నన్ను క్షమించండి :** ఒలింపిక్స్లో బంగారు పతకం చేజారడంపై నీరజ్ చోప్రా తాజాగా ఓ కార్యక్రమంలో వినయంగా స్పందించాడు. ప్రతి ఒక్కరు నన్ను క్షమించండి. ఒలింపిక్ పోడియంపై టోక్యో మాదిరిగా పారిస్లో మన జాతీయ గీతం ఈసారి వినిపించలేదు. పారిస్లో ఆశించిన పతకం సాధించలేకపోయా అని తాజాగా వ్యాఖ్యానించాడు. అతడు క్షమాపణలు తెలిపిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. దీంతో నెటిజన్లు నీరజ్ నువ్వే ఛాంపియన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# ఆరు పతకాలతో ముగిసిన భారత్ ప్రస్థానం

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ఈసారి ఆరు పతకాలతో తన ప్రస్థానాన్ని ముగిసింది. ఈ సారి భారత్ మొత్తంగా ఒక రజతంతోపాటు ఐదు కాంస్య పతకాలు సాధించింది.


మను భాకర్ సర్వజ్యోత్ సింగ్ జోడీ మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కాంస్యం సాధించింది.


1.పారిస్ ఒలింపిక్స్‌లో ఈసారి భారత్ సాధించిన తొలి పతకం షూటింగ్ లో. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్లో రజతం గెలిచేలా కన్పించిన మను భాకర్.. చివరకు కాంస్యంతో సరిపెట్టుకుంది.



పారిస్ 2024 ఒలింపిక్స్ పురుషుల 57 కేజీల రెజ్లింగ్ లో 21 ఏళ్ల అమన్ షెరావత్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.


50 మీటర్ల రైఫిల్ ఈవెంట్లో స్వప్నిల్ కుశాలే కాంస్య పతకం పొందాడు.


గత ఒలింపిక్స్లో పసిడి గెలిచిన నీరజ్ చోప్రా.. ఈసారి రజతానికి పరిమితమయ్యాడు.


హాకీలో భారత జట్టు 52 ఏళ్ల రికార్డు బద్దలు కొడుతూ కాంస్యం దక్కించుకుంది.

# పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవనాటి నుంచి అనేక వివాదాలు

పారిస్ : గత 19 రోజులుగా పారిస్ వేదికగా ఒలింపిక్స్ వైభవంగా జరుగుతున్నాయి. ఇవాల్టితో మెగా ఈవెంట్ ముగియనుంది. మన కాలమానం ప్రకారం రాత్రి 12 గంటలకు ముగింపు వేడుకలు జరగనున్నాయి. భారత్ ఆరుపతకాలతోనే సరిపెట్టుకొంది. ఈసారి ఒలింపిక్స్ సెన్ నదిలో ఓపెనింగ్ నుంచి వినేశ్పై అనర్హత వేటు వరకు హైలైట్గా నిలిచాయి.

**వర్షంతో ఆరంభం..**

గత ఒలింపిక్స్కు భిన్నంగా ఈసారి క్రీడా గ్రామం వెలుపల ఆరంభ వేడుకలను నిర్వహించడం జరిగింది. సెన్ నదిపై బోట్లలో అథ్లెట్లు ర్యాలీగా వచ్చారు. అయితే, కాసేపు వర్షంపడటంతో వార్తల్లో నిలిచింది. సంబరాల్లో భాగంగా లెస్బియన్ డీజే బార్బరా బట్చ్ బృందంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. చివరికి యూఎస్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించడం గమనార్హం. ఈత పోటీల సందర్భంగా కాలుష్యం పెరిగిపోవడంతో పలువురు అథ్లెట్లు అస్వస్థతకు గురైన సందర్భాలూ ఉన్నాయి.

**జకోవిచ్ గోల్డెన్ స్లామ్**

టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ గోల్డెన్ స్లామ్గా నిలిచాడు. ఒలింపిక్స్ సింగిల్స్ ఫైనల్ విభాగంలో కార్లోస్ అల్కరాజ్పై జకోవిచ్ విజయం సాధించి స్వర్ణం సొంతం చేసుకున్నాడు. 37ఏళ్ల జకోవిచ్ ఫ్రెంచ్, వింబుల్డన్, ఆస్ట్రేలియన్, యూఎస్ ఓపెన్ టైటిళ్లను ఇప్పటికే గెలిచాడు. ఇప్పుడీ స్వర్ణంతో అన్నింటిని సొంతం చేసుకున్న ఐదో టెన్నిస్ ప్లేయర్గా నిలిచాడు.

**సిమోన్ బైల్స్‌పై ప్రశంసలు**

ప్రముఖ జిమ్నాస్టిక్ అథ్లెట్ సిమోన్ బైల్స్ తీరు అందర్నీ ఆకట్టుకుంది. పోడియంపై తన ప్రత్యర్థి రెబెకా ఆండ్రాడెపై ప్రశంసలు కురిపించింది. రెబెకాను క్వీన్గా అభివర్ణించింది. రెబెకా స్వర్ణం గెలుచుకోగా.. బైల్స్ రజతం దక్కించుకుంది.

**పరుగుల వీరుడిగా నోవా లైల్స్**

సెకన్లో ఐదువేలవంతు తేడాతో నోవా బైల్స్ పరుగుల వీరుడిగా అవతరించాడు. 100 మీటర్ల ఫైనల్లో 9.79 సెకన్లతో స్వర్ణం గెలుచుకున్నాడు. జమైకా అథ్లెట్ కిషానె థామ్సన్ రజతంతో సరిపెట్టుకొన్నాడు. ఈ సందర్భంగా లైల్స్ స్పందిస్తూ.. అందరిలోకెల్లా నేనే ముందుంటా. నేను తోడేళ్లకే తోడేలును అని వ్యాఖ్యానించాడు.

**లింగ వివాదం..**

బాక్సింగ్లో లింగ వివాదం హైలైట్గా నిలిచింది. అల్జీరియా బాక్సర్ ఇమానె ఖలీఫ్ ఆమె కాదంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. కేవలం 46 సెకన్లలోనే ప్రత్యర్థిని చిత్తు చేయడంతో వ్యాఖ్యలు ఎక్కువయ్యాయి. అయితే, ఆమె తనపై వస్తున్న ఆన్లైన్ వేధింపులపై ఏకంగా కేసు నమోదు చేయడం వరకు వెళ్లింది. పసిడి సాధించి తన సత్తా ఏంటో నిరూపించుకుంది. ఇలాంటి పరిస్థితే తైవాన్కు చెందిన బాక్సర్ లిన్ యూ టింగ్కు ఎదురైంది. ఆమె కూడా తన విభాగంలో గోల్డ్ సాధించింది.

**ఉత్తర–దక్షిణ కొరియా సెల్ఫీ వైరల్**

టేబుల్ టెన్నిస్ ఈవెంట్లో దక్షిణ కొరియా కాంస్యం గెలుచుకోగా.. ఉత్తర కొరియా రజతం సొంతం చేసుకుంది. దీంతో ఒకే పోడియంపై ఇరు దేశాల అథ్లెట్లు సెల్ఫీ తీసుకున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులను ఆకట్టుకుంది. ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య ఉద్రిక్త పరిస్థితుల గురించి అందరికీ తెలిసిందే. మరోసారి క్రీడాస్ఫూర్తి ప్రదర్శించడం విశేషం.

**14 ఏళ్లకే స్వర్ణం**

ఆస్ట్రేలియా స్కేట్బోర్డింగ్ సంచలన అథ్లెట్ ఆరిసా ట్రె రికార్డు సృష్టించింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఆమె దేశం తరఫున గోల్డ్ పతకం సాధించిన క్రీడాకారిణిగా నిలిచింది. క్లిష్టమైన ఫైనల్లో తనకిష్టమైన పింక్ హెల్మెట్తో అద్భుతం చేసింది. ఇందులోనే చైనాకు చెందిన 11 ఏళ్ల జెంగ్ హోవాహో కూడా పాల్గొంది. ఆమెకు ఎలాంటి పతకం రాలేదు.

**వినేశ్ ఫొగాట్ అనర్హత వేటు**

భారత్కు పతకం ఖాయమైన రెజ్లింగ్ విభాగంలో నిరాశ ఎదురైంది. ఫైనల్కు ముందు నిర్వహించిన బరువు కొలతల్లో 100 గ్రాములు అధికంగా ఉందనే కారణంతో అనర్హతకు గురైంది. దీంతో తీవ్ర వివాదం రేగింది. ఆర్బిట్రేషన్కు వినేశ్ అప్పీలు చేసింది. ఏకంగా రెజ్లింగ్కే వీడ్కోలు పలికేసింది. ఆమెకు పలువురు రెజ్లర్లు మద్దతుగా నిలిచారు.

**కూల్ యూసఫ్**

ఒలింపిక్స్ షూటింగ్ విభాగంలో తుర్కియే జోడీ సిల్వర్ మెడల్ దక్కించుకుంది. ఇందులో వింత ఏముందంటారా? జస్ట్ టీ షర్ట్, సాధారణ గ్లాసెస్ ధరించిన 51 ఏళ్ల షూటర్ అందర్నీ ఆకట్టుకున్నాడు. ఎలాంటి పరికరాలు ధరించకుండా పతకం గురిపెట్టడంపై సోషల్ మీడియాలో చర్చమొదలైంది. అతడిని పొగడ్తలతో ముంచెత్తారు.

**వరుసగా ఐదు స్వర్ణాలు**

క్యూబా రెజ్లర్ మిజైన్ లోపేజ్ చరిత్ర సృష్టించాడు. వ్యక్తిగత విభాగంలో వరుసగా ఐదు స్వర్ణ పతకాలను సాధించిన అథ్లెట్గా నిలిచాడు. 42 ఏళ్ల లోపేజ్ రెజ్లింగ్కు వీడ్కోలు చెప్పేందుకు సిద్ధమని ప్రకటించాడు. నా జీవితంలో నేనెక్కువ ఇష్టపడింది రెజ్లింగ్నే. ఆసాంతం దానితోనే ఉంటా అని వెల్లడించాడు.



# భారత ఆటగాళ్లకు భారీగా సెలవులు




## ● 40 రోజుల విశ్రాంతి
## ● సెప్టెంబర్ 19 నుంచి బంగ్లాతో టెస్ట్ సిరీస్

న్యూఢిల్లీ .. గత ఏడాది కాలంగా వరుస మ్యాచ్లు ఆడుతున్న భారత ఆటగాళ్లకు భారీగా సెలవులు దొరికాయి. దాదాపుగా 40 రోజుల విశ్రాంతి లభించనుంది. గత కొన్ని నెలలుగా భారీ షెడ్యూల్తో బిజీగా ఉన్న టీమిండియా ఆటగాళ్లకు ఈ 40 రోజుల విశ్రాంతి భారీ ఉపశమనం కలిగించనుంది. శ్రీలంక పర్యటన అనంతరం స్వస్థలాలకు వెళ్ళిపోయిన ప్లేయర్స్.. కుటుంబంతో కలిసి సరదాగా గడపనున్నారు. విదేశీ టూర్స్ వేసే అవకాశం కూడా ఉంది.

ఇటీవల ముగిసిన శ్రీలంక పర్యటనలో మూడు టీ20ల సిరీస్ను క్లీన్ స్వీప్ చేసిన భారత్.. వన్డే సిరీస్ను మాత్రం 0–2తో కోల్పోయింది. ఇక సెప్టెంబర్ 19 నుంచి బంగ్లాదేశ్తో టెస్ట్ సిరీస్ ఆరంభం కానుంది.

రెండు టెస్టు, మూడు టీ20ల సిరీస్ కోసం భారత్కు బంగ్లా రానుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2025లో భాగంగా జరిగే ఈ టెస్ట్ సిరీస్ భారత్కు చాలా ముఖ్యం.

డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్లో అగ్రస్థానంలో కొనసాగాలంటే ఈ సిరీస్ను గెలవాల్సిందే. సెప్టెంబర్ 19 నుంచి నవంబర్ 5 వరకు భారత గడ్డపైనే ఈ సిరీస్ జరగనుంది.

**బంగ్లాదేశ్తో టెస్ట్ షెడ్యూల్:**

తొలి టెస్ట్: సెప్టెంబర్ 19 నుంచి 23, చెన్నై
రెండో టెస్ట్: సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1, కాన్పూర్

**బంగ్లాదేశ్తో టీ20 షెడ్యూల్:**

తొలి టీ20: అక్టోబర్ 6, ధర్మశాల
రెండో టీ20: అక్టోబర్ 9, ఢిల్లీ
మూడో టీ20: అక్టోబర్ 12, హైదరాబాద్

## విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు
# తల్లిదండ్రులు ప్రోత్సహించాలి : సైనా

ప్రస్తుతం విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ సూచించారు.

క్రీడలకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. బ్యాడ్మింటన్ తన ఆత్మలో ఉందని, ఎప్పటికీ వదిలిపెట్టను అని చెప్పారు. రెజ్లర్ వినేష్ ఫోగట్కు పతకం వస్తుందని తాను ఆశిస్తున్నా అని సైనా నెహ్వాల్ పేర్కొన్నారు.

2012 లండన్ ఒలింపిక్స్లో మహిళల సింగిల్స్లో సైనా కాంస్య పతకం కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. మణికొండ మున్సిపల్ పరిధిలోని అల్కాపురి కాలనీలో ఏర్పాటు చేసిన ఓ స్పోర్ట్స్ షాప్ను సైనా నెహ్వాల్ ఆదివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సైనా మాట్లాడుతూ నేను బ్యాడ్మింటన్ను ఎప్పటికీ వదిలిపెట్టను. నా భర్త పారుపల్లి కశ్యప్ కూడా ఇదే రంగంలో కోచింగ్ ఇస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థులు క్రీడలో రాణించేందుకు వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. క్రీడలకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. పిల్లలకు పౌష్టికాహారం అందించి ఎప్పుడు ఫిట్గా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని అన్నారు.




## విరాట్ కోహ్లీ ఫామ్ గురించి
# ఆందోళన అక్కర్లేదు




ఇటీవల శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్ను భారత్ 0–2తో కోల్పోయింది. స్పిన్నర్లు ఆధిపత్యం కనబర్చిన ఈ సిరీస్లో భారత ఆటగాళ్లు విఫలమయ్యారు. రోహిత్ శర్మ మాత్రమే రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మూడు మ్యాచ్లో కలిపి 58 రన్స్ మాత్రమే చేశాడు. శ్రీలంకతో సిరీస్లో రాణించకపోయినంత మాత్రాన కోహ్లీ ఫామ్ గురించి ఆందోళన అక్కర్లేదని భారత మాజీ వికెట్కీపర్ దినేశ్ కార్తిక్ అభిప్రాయపడ్డాడు. స్పిన్నర్లకు సహకరించే పిచ్లపై బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదని పేర్కొన్నాడు.

ఈ సిరీస్లో కఠినమైన పిచ్పై స్పిన్నర్లను ఎదుర్కోవడం కష్టం. ముందుగా దాన్ని అంగీకరిద్దాం. అది విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేదా మరెవరైనా కావొచ్చు. కాస్త పాతబడిన బంతితో 8 నుంచి 30 ఓవర్ల మధ్య బ్యాటింగ్ చేయడం చాలా కష్టమైన పని.దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అన్ని పిచ్లు ఈ విధంగా ఉండవు. కానీ స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఇది కఠినమైన పిచ్. నేను విరాట్ కోహ్లీని సమర్థించడం లేదు. కానీ స్పిన్ ఆడటం చాలా కష్టమని చెప్పగలను అని దినేశ్ కార్తిక్ వివరించాడు.

శ్రీలంకతో తొలి వన్డేను టైగా ముగించిన టీమ్ఇండియా.. రెండో వన్డేలో చతికిలపడింది. జెఫ్రీ వాండర్సే ఆరు వికెట్లు పడగొట్టి టీమ్ఇండియాను దెబ్బకొట్టాడు. దీంతో లంక ఆధిక్యంలోకి వెళ్లింది. మూడో వన్డేలో దునిత్ వెల్లలాగే ఐదు వికెట్లు పడగొట్టి శ్రీలంకకు భారీ విజయాన్ని అందించాడు. దీంతో 27 ఏళ్ల తర్వాత లంకేయులు స్వదేశంలో భారత్పై వన్డే సిరీస్ నెగ్గారు.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
సోమవారం
12 ఆగస్ట్ 2024


# బాలకృష్ణ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ భారీ ఏర్పాట్లు

**కనీవినీ ఎరుగని రీతిలో టాలీవుడ్‌లో ఒక హీరో 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం గొప్ప విషయం. తన తండ్రి నందమూరి తారక రామారావు నట వారసుడిగా 'తాతమ్మ కల' చిత్రంతో తెరంగేట్రం చేసిన నందమూరి బాలకృష్ణ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. నందమూరి 'నటసింహం' బాలకృష్ణ బాలనటుడిగా కెరీర్ స్టార్ట్ చేసి తెలుగు సినీ పరిశ్రమకు ఎన్నో హిట్స్, బ్లాక్‌బస్టర్స్ అందించారు. ఇక కెరీర్ పరంగా ఎన్నో మైలురాళ్లు చేరుకున్న . ఆగష్టు 30వ తేదీతో ఆయన నటుడిగా పరిశ్రమలోకి అడుగుపెట్టి 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న శుభతరుణంలో ఆయన స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ భారీగా సన్నాహాలు చేస్తోంది.**



బాలకృష్ణ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి సంబం ధించిన ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మేరకు ఈ వేడుకకు సంబంధించిన ఏర్పాట్లను తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి కార్యదర్శి కె.ఎల్ దామోదర్ ప్రసాద్, తెలంగాణ చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి. ప్రసన్న కుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ దగ్గరుండి చూసుకుంటున్నారు.

ఇటీవల వారంత హైదరాబాద్ బాలయ్యను కలిసి సన్మాన వేడుక గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాదు ఈ వేడుకకు సంబంధించిన ఏర్పాట్లకు అంగీకారం తెలుపాల్సిందిగా ఆయనను కోరారు. వారి విజ్ఞప్తి మేరకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. దీంతో ఆయన సన్మాన వేడుకకు సంబంధించి ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి భారతీయ సినిమా, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ మేరకు ఆయన సన్మాక వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఇందులో ఆయన సినీరంగానికి చేసిన విశేష సేవలను ప్రస్తావిస్తూ విడుదల చేశారు.

సెప్టెంబరు 1వ తేదీ సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌లో ఈ వేడుక ప్రారంభంకానుంది. 50ఏళ్ల సినీ ప్రయాణంలో బాలకృష్ణ 109 సినిమాల్లో కథానాయకుడిగా నటించారు. ఆయన సరసన 129 మంది హీరోయిన్స్ ఆడిపాడారు. భారతీయ నటుల్లో అత్యధిక మంది హీరోయిన్స్‌తో కలిసి నటించిన వ్యక్తిగా ఆయనకు రికార్డు ఉంది. సోషల్, మైథలాజికల్, హిస్టారికల్, బయోపిక్, సైన్స్ ఫిక్షన్ ఇలా అన్ని జానర్స్‌లో నటించిన రికార్డు బాలయ్యకు ఉంది. ఒక స్టార్ హీరో కొడుకు కూడా స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకుని ఇన్నేళ్లు విజయాలు సాధిస్తూ కెరీర్ ను కొనసాగించడం బాలయ్యకే సాధ్యమైందని కామెంట్లు వినిపిస్తున్నాయి.

## మొదటిసారిగా వెండితెరపై

నందమూరి బాలకృష్ణ మొదటిసారిగా వెండితెరపై నటించిన సినిమా 'తాతమ్మకల', 50 సంవత్సరాల క్రితం అంటే ఆగస్టు 30, 1974లో విడుదలైంది. ఈ సినిమాకి తన తండ్రి లెజెండరీ నటుడు ఎన్.టి. రామారావు దర్శకుడు, అలాగే ఇందులో రెండు విభిన్న పాత్రలు కూడా చేశారు. బాలకృష్ణ లెజెండరీ నటుడు, తండ్రి ఎన్టీఆర్ తో, అప్పట్లో ప్రఖ్యాత నటీమణిగా పేరుపొందిన భానుమతితో కలిసి ఈ 'తాతమ్మ కల' సినిమాలో నటించారు. భానుమతికి మనవడిగా కనిపిస్తారు బాలయ్య. అయితే ఈ సినిమాలో మొదటి సన్నివేశంలో బాలకృష్ణని తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వం చేస్తూ నడుచుకుంటూ రమ్మని చెప్పారు. బాలకృష్ణకి అద్దాలు లేని ఒక కళ్ళద్దాల ఫ్రేమ్ పెట్టుకోమన్నారు, నడిచి రమ్మన్నారు. బాలకృష్ణ అప్పుడు 'నిం డు మన సులు'లో ఎన్టీఆర్ ఎలా నడుస్తారో అలా

### ప్రత్యేక ఆహ్వానితులుగా

టాలీవుడ్‌లో 50 ఏళ్ల ఈ జర్నీని పురస్కరించుకుని సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న ఈ భారీ ఈవెంట్‌కు టాలీవుడ్, రాజకీయ వర్గాలకు చెందిన వారు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పవన్ కళ్యాణ్, ఇతర సినీ నటులు, రాజకీయ ప్రముఖులు పాల్గొనే అవకాశాలు ఉన్నాయి.



నడుచు కుంటూ వస్తున్నారు. ఎ ం ట నే ఎన్టీఆర్ కట్ చెప్పా రట. "నేను నడిచి రమ్మన్నది ఒక స్టూడెంట్‌లా, అంతేకానీ రౌడీలా కాదు, వెళ్లి మళ్ళీ స్టూడెంట్ లా నడుచుకుంటూ రా' అని చెప్పారట. అది మొదటి సన్నివేశం, తండ్రి ఎన్టీఆర్ అలా బాల కృష్ణకి మొదటి దర్శకుడిగా తర్ఫీదు ఇచ్చారని చెపుతూ వుంటారు. ఆ సినిమాలో మొదటగా నటించిన బాలకృష్ణ 50 ఏళ్ళు నటుడిగా ఈ ఆగస్టు 30కి పూర్తి చేశారు. అయితే బాలకృష్ణ నటించిన 'తాతమ్మ కల' సినిమాకి ఇంకో ప్రత్యేకత వుంది. ఆ సినిమాలో ఎన్టీఆర్ బహుసంతానం ఉండాలని అనే విధంగా వచ్చే మాటలు పెట్టారు. అలాగే బాలకృష్ణ, భానుమతి లకి నలుగురు కొడుకులు, ఒక కుమార్తె. అలాగే నిజ జీవితంలో కూడా ఎన్టీఆర్ కి చాలామంది సంతానం అనే విషయం అందరికీ తెలిసిన విషయమే. సినిమాలో



వివాదాస్పద అంశాలు, అభ్యంతరక సన్నివేశాలు ఉంటే సెన్సార్ సమస్యలు రావడం పరిపాటే. సెన్సార్ సూచనలతో సినిమా సీన్లను మారుస్తుంటారు. ఆ సినిమా విడుదల అయ్యే సమయంలో కేంద్ర ప్రభుత్వం కుటుంబ నియంత్రణకై కృషి చేస్తున్న సమయంలో, ఈ సినిమాలో ఫ్యామిలీ ప్లానింగ్‌ను వ్యతిరేకిస్తూ భానుమతితో డైలాగ్స్ అం దుకు వ్యతిరేకంగా ఉండటం అలాగే భూ సంస్కరణలను కూడా వ్యతిరే కిస్తూ ప్రభుత్వ విధానాలను విమర్శించేలా డైలాగ్స్ ఉన్నాయి. దాంతో ఈ సినిమాపై అసెంబ్లీలో తీవ్రమైన చర్చ జరిగింది. ఫలితంగా తాతమ్మ కల సినిమాను రెండు నెలలు నిషేధించారు..

దీంతో విడుదలైన అన్ని కేంద్రాల్లో 50 రోజులు పూర్తి చేసుకున్న తర్వాత సినిమాలో అభ్యంతరకర సన్నివేశాలు ఉన్నాయని బ్యాన్ చేయడం తాతమ్మకల మూవీకే జరిగింది.అప్పుడు అందులో సన్నివేశాలకు ఎన్టీఆర్ వివరణ ఇచ్చారు. కుటుంబ నియంత్రణకు, భూ సంస్కరణలకు తాను వ్యతిరేకం కాదని, దేశంలోని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తే అవి అవసరం లేదనేది, తాను చెప్పదలుచుకున్న కథని ఆ సినిమాలో సరిగ్గా చెప్పలేకపోయాను, ప్రేక్షకులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు అని ఆ సినిమాని 50 రోజులకు తనే ఆపుచేశారు. మళ్ళీ కొన్ని మార్పులు, చేర్పులులతో మరోమారు రీ షూట్ చేసి ఆ చిత్రాన్ని జనవరి 8, 1975లో విడుదలచేశారు. మొదటిసారి విడుదలైనప్పుడు బాలకృష్ణకి పి సుశీల ప్లేబాక్ పాడారు, కానీ మళ్ళీ విడుదల చేసినప్పుడు మాధవపెద్ది రమేష్ తో పాడించారు. ఎన్టీఆర్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో బాలకృష్ణతోపాటు నందమూరి హరికృష్ణ కూడా నటించారు. అలాగే సినిమాలో కూడా ఇంకొన్ని మార్పులు చేర్పులు చేశారు. ఇలా బాలకృష్ణ మొదటి సినిమా రెండు సార్లు విడుదల కావటం అప్పట్లో విపరీతంగా చర్చించుకున్నారు. ఆ తర్వాత 'రామ్ రహీమ్' నుంచి 'సిం హం నవ్వింది' వరకూ ఎన్నో సినిమాల్లో కీలక పాత్రల్లో మెప్పించారు.

## ద్విపాత్రల్లో

ముఖ్యంగా బాలయ్య ద్విపాత్రాభినయం చేసిన సినిమాలెన్నో. తొలిసారి 'అపూర్వ సహోదరులు' సినిమాతో బాలయ్య డ్యూయల్ రోల్ ప్రస్థానం మొదలైంది. ఆ తర్వాత 'రాముడు-భీముడు', 'బ్రహ్మర్షి విశ్వామిత్ర', 'ఆదిత్య 369', 'మాతో పెట్టుకోకు', 'శ్రీకృష్ణార్జున విజయం', 'పెద్దన్నయ్య', ' సుల్తాన్', 'చెన్న కేశవరెడ్డి', 'అల్లరి పిడుగు' ఇలా చాలా చిత్రాల్లో ద్విపాత్రాభినయంతో అలరించారు.

## వారసత్వంగా రాజకీయాల్లో కూడా

మరో పక్క తండ్రి వారసత్వంగా రాజకీయాల్లో కూడా కొనసాగు తున్నారు. ఇకపోతే సినిమాల్లో, రాజకీయాల్లో తండ్రిలా ఎదిగిన బాల కృష్ణ సామాజిక సేవల్లో కూడా పాల్గొంటూ తన మంచి మనసును చాటుకుంటుంటారు. ముఖ్యంగా.. బసవతారకం పేరుతో క్యాన్సర్ హాస్పి టల్ ఛైర్మన్‌గా సేవా రంగంపైనా తనదైన ముద్ర వేశారు. కనుక ఇన్ని ఘనతల సాధించిన నేపథ్యంలో తెలుగు చిత్ర పరిశ్రమ బాలకృష్ణను సెప్టెంబరు 1న ఘనంగా సన్మానించనుంది.

## ప్రత్యేక ఆహ్వానితులుగా

టాలీవుడ్‌లో 50 ఏళ్ల ఈ జర్నీని పురస్కరించుకుని సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న ఈ భారీ ఈవెంట్‌కు టాలీవుడ్, రాజకీయ వర్గాలకు చెందిన వారు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పవన్ కళ్యాణ్, ఇతర సినీ నటులు, రాజకీయ ప్రముఖులు పాల్గొనే అవకాశాలు ఉన్నాయి.

# ఆగస్ట్ 13న 'సరిపోదా శనివారం' మోస్ట్ ఎవైటెడ్ ట్రైలర్



నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్ గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే సినిమాలోని ఇంపార్టెంట్ క్యారెక్టర్స్ ని పరిచయం చేస్తూ రిలీజ్ పోస్టర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా సరిపోదా శనివారం మేకర్స్ ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ట్రైలర్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఆగస్ట్ 13న 'సరిపోదా శనివారం' ట్రైలర్ ని విడుదల చేయనున్నారు. ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్-అడ్వెంచర్‌కు జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఆగస్ట్ 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది.

# 'మట్కా' డబుల్ ఇంపాక్ట్ ఫస్ట్ లుక్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ మూవీ 'మట్కా'తో పాన్ ఇండియాలో అడుగుపెడుతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్ లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు మేకర్స్. ఇది వరుణ్ తేజ్‌ను యంగ్ స్టర్, అండ్ మిడిల్ ఏజ్ మ్యాన్‌గా రెండు డిఫరెంట్ అవతార్స్‌లో ప్రజెంట్ చేసింది. సినిమాలో నాలుగు డిఫరెంట్ గెటప్‌లలో హీరో 24 ఏళ్ల జర్నీని అద్భుతంగా చూపించనున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అండర్‌డాగ్ నుంచి ఓవర్‌లార్డ్ వరకు రెండు షేడ్‌లు కనిపిస్తున్నాయి. అతను తన టెరిటరీకి రాజుగా ఎదుగుతాడు. సిగార్ తాగుతూ ఇంటెన్స్‌గా కనిపించిన హీరో డాన్ ఇమేజ్‌లో యూత్, డాషింగ్‌గా కనిపించారు. అతని డ్రెస్సింగ్ స్టైల్, హెయిర్ స్టైల్ వింటేజ్ వైబ్‌లో అదిరిపోయాయి. రెండు లుక్స్ రిచ్ అండ్ స్టయిలీష్‌గా వున్నాయి. తన టేబుల్ మీద తుపాకీ ఉంది. ప్లే కార్డులలో కింగ్ కార్డ్ బ్యాక్ డ్రాప్‌గా వుంది. వరుణ్ తేజ్ డిఫరెంట్ షెడ్స్‌లో కనిపించిన ఈ ఫస్ట్ లుక్ డబుల్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



# 'వీక్షణం' ఫస్ట్ లుక్

యువ కథానాయకుడు రామ్ కార్తీక్, కశ్వి జంటగా రూపొందుతోన్న చిత్రం 'వీక్షణం'. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై మనోజ్ పల్లేటి దర్శకత్వంలో పి.పద్మ నాభ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. చిమ్మచీకటిలో బైనాకులర్స్ నుంచి వస్తోన్న కాంతిలో హీరో రామ్ కార్తీక్ నిలుచుకుని ఉన్నారు. పోస్టర్‌తోనే మేకర్స్ సినిమా కంటెంట్ డిఫరెంట్‌గా ఉండబోతుందనే నమ్మకాన్ని క్రియేట్ చేశారు. ప్రస్తుతం సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఫస్ట్ కాపీ కూడా సిద్ధమైంది. సాయిరామ్ ఉదయ్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి సమర్థ్ గొల్లపూడి సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ తెలియజేశారు.





# రెండుజడల సీతకి అవకాశాలు లేవా?

స్కూల్ యూనిఫాం ధరించి రెండు జడల్ని భుజాల మీదుగా ముందుకు లాగి వదిలింది. స్కూల్ కి వెళ్లే అమ్మాయి ముంగురులు చెదిరిపోయి గాలికి ఎగురుతున్నాయి. ఆ అందమైన జూకాలు.. మత్తెక్కించే కళ్లు.. ఎక్స్ ప్రెషన్స్ ఇవన్నీ ఈ ఫోటోషూట్ లో అదనపు హంగులు.. ఇంతకీ ఎవరీ రెండు జడల సీత? అంటే.. పరిచయం అవసరం లేదు.. ది గ్రేట్ పూజా హెగ్డే. తెలుగు లోగిళ్లలో బుట్టబొమ్మగా పాపులరైన ఈ బ్యూటీ, ఇటీవల కొన్ని వరుస పరాజయాలతో రేసులో వెన్కక్కి తగ్గింది. కానీ కెరీర్ పరంగా ఎలాంటి డోఖా లేదు. అటు హిందీ ఇటు తెలుగు చిత్రాల్లో అవకాశాలు అందుకుంటూనే ఉంది. కాంపిటీషన్ ఎంత ఉన్నా తనకు పోటీ అన్నదే లేదని కూడా నిరూపించడం బుట్టబొమ్మ పూజా హెగ్డే ప్రత్యేకత. పూజా స్పెషల్ ఎక్స్ ప్రెషన్స్ యూనిక్ డ్రెస్ సెన్స్ తో లేటెస్ట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే... బాలీవుడ్ అగ్ర హీరో షాహిద్ కపూర్ సరసన %-%దేవా%-% అనే భారీ యాక్షన్ చిత్రంలో పూజా హెగ్డే నటిస్తోంది. అలాగే కంబ్యాక్ కోసం టాలీవుడ్‌లో దర్శకనిర్మాతలతో మంతనాలు సాగిస్తోందని టాక్ ఉంది. పూజా హెగ్డే కోలీవుడ్‌లో తన కెరీర్‌లో అత్యధిక పారితోషికం తీసుకుంటోందని కూడా ప్రచారం సాగుతోంది. టాలీవుడ్‌లో ప్రతి చిత్రానికి రూ. 2.5 నుండి 3 కోట్ల మధ్య వసూలు చేసి పూజా పారితోషికాన్ని పెంచిందని కోలీవుడ్ మీడియాలో గుసగుస వినిపిస్తోంది. మహేష్ బాబు, ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్ వంటి పెద్ద స్టార్‌లతో కలిసి పని చేసిన పూజా కోలీవుడ్ లో విజయ్ సరసన అవకాశాలు అందుకుం

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.